UNIVERSAL LIBRARY
OU_204602
UNIVERSAL LIBRARY

OUP—881—5-8-74—15,000

OSMANIA UNIVERSITY LIBRARY

Call No. T83 Accession No. 71590

Author 594K సుబ్బరావు, గారు.

Title [redacted] ర మహాసుందరి.

This book should be returned on or before the date last marked below.

రమాసుందరి

ద్వితీయఖండము.

(అపరాధపరిశోధకనవల.)

గ్రంథకర్త

గ్రంధి సుబ్బారావుగారు.

ప్రకాశకుఁడు:

కొండపల్లి వీరవెంకయ్య,

బుక్సెల్లరు, రాజమండ్రి.

మూడవకూర్పు 2000

కాకినాడ:

కాకినాడముద్రాక్షరశాలయందు

ముద్రింపబడియె.

1933.

[కాపీరైటు రిజిష్టర్డు] [వెల రు 1—0—0

ఓం

రమాసుందరి.

ద్వితీయ ఖండము

మొదటిప్రకరణము.

(అన్వేషణ)

బాలభానుఁడు తన ప్రచండతేజమును ప్రదర్శించెను. పశ్చిమదెసనున్న కొండచరియలనుండి యా బాలభానుండు కనఁబడి, ప్రాణమిత్రులకగిరి రెక్కలాల్చక చూచుచు [illegible] దెసు మిక్కుటముగు సమీరకతంబున [illegible] లెగిరిపోవు చుండెను. చలనహేతుకశకటములు బాటసారులను తప్పించు కొనుటకై "బుర్రు" "బుర్రు" మని ఘంటాధ్వనులు చేయుచుండెను. ద్విచక్రశకటములు బాటసారులను లెక్కచేయకయే మిక్కిలి వడివడిగాఁ బోవుచుండెను. అందువలన బాటమీఁది రజము మింటిపై కెగసి చినచిన్న మేఘరాసులవలె నేర్పడి, నీలాంబరముక్రింద మరియొక యంబరమోయనఁ జూపట్టు చుండెను. సాయంత్రి మూఁడుగంటలాయెను.

అట్టితఱి నొకయువకుడు విలువగలదుస్తులను ధరించి సవిలాసముగ చేతికఱ్ఱ నాడింపుచు, కూనిరాగములు దీయుచు, నడుగులు మెల్లగనిడుచు, నలుకెలంకుల బరికించుచు, సుందరపుర వేశ్యవాటికకు చేరబోవుచుండెను. ఆతడెందుచేతనో కాని గుమ్మమువద్ద వెరగంది నిలచిపోయెను. అతడట్లే పదినిముసము లచ్చోట నివ్వెరపడి నిలువబడిపోయెను. గతంబేమైయుండునా? యని పలుమారులు తనలో యోచించుకొనుచుండెను. ఎట్టకేలకాయువకుడు సోపానముల నధిరోహించి తలుపువద్ద నిలువబడి తలుపుతట్టుచూ "సౌదామినీ!" యని పిలచెను. కాని లోపలనుండి యెవ్విధమైన యుత్తరమును బడయజాలకపోయెను. మరల నాతడు తనయుద్యమమును మానక "సౌదామినీ!" "సౌదామినీ!" యని రెండుసారులు బిగ్గరగా పిలచెను. ఈసారి తన ప్రయత్నము ఫలించెనో యన లోపలినుండి "ఎవరుమీరు?" అని కేక వినంబడెను. తోడనే యాతడు "ఎవరైననేమి? ముందు తలుపుదీసి మీరెవరని ప్రశ్నింపగూడదా?" అని జవాబొసంగెను

తలుపు తెరువబడెను. తోడనే యాతని కొక చక్కరబొమ్మ తన వాల్గంటిచూపుల నాతనిపై ప్రసరింపజేయుచు, రెండుతలుపురెక్కలను తన రెండుకరములను సాచి పట్టుకొని నిలువంబడియుండెను. ఆహా! ఆ సుందరాంగి సుందరంబెంచ నేరికి తరంబగును? ఆమె సుందరవదనారవిం

దంబున చిరునగవు తాండవమాడుచుండెను. కలువరేకుల ధిక్కరించు నాకందోయి చెక్కుచెదరక దిద్దినట్లుండెను. గం డుతుమ్మెదల నెకసక్కెములాడు నామెకేశము లామె కొక వింతశోభను గలుగజేయుచుండెను.

ఆయువకు డామెను గాంచుటతోడనే లోలోన నవ్వు కొనుచుండెను. ఆమె మోమును తదేకదృష్టితో గాంచుచుం డెను. ఒకరినొకరు చూచుకొనుచుండిరి. ముసిముసినవ్వులు నవ్వుకొనుచుండిరి. ఒకరినోటివెంబడినుండియు మాటమా త్రము బయటవడుటలేదు. పాప మా యువతికి లజ్జ మెండ గుచుండెను. కొంతసేపటి కాయువకు డామెతో నిట్లు ప్రసం గింప సమకట్టెను.

యువ—సౌదామినీ! ఎందులకు నీకింతసిగ్గు?

సౌదా—మకరందా! జాగుసేయక లోనికిరమ్ము. సా వకాశముగ మాటలాడుకొనవచ్చును. వారిద్దరును చూచు రుల కానందమును గలుగజేయు నొక వివిధవస్తుసమన్వితంబై యున్న గవాక్షములోనికి జనిరి. వారిద్దరును చేరియొక సోఫా నధిష్ఠించిరి. ఆ చావడిమధ్యభాగమున నొక దారునిర్మితమైన బల్లగలదు. దానిపై నొకదీపము యరుణకాంతుల ప్రకాశిం చుచుండెను. ఆగదికి రెండే ద్వారములును, మూడుగవాక్ష ములు నుండెను. అందొకగవాక్షము వీధివైపునకు తెరువబడి యుండెను.

సౌదా—ఏమండీ! చాలరోజులనుండి మీదర్శనభా
గ్యము నాకు కలుగలేమిచే మిక్కిలి కృశించియుంటిని. మిమ్ము
లనే దైవముగా నమ్మియున్నందులకా నాకీప్రాయశ్చిత్తము?
చాలులెండు. ఇక మీమోము చూడరాదు.

మక—అంతమాటలననేలా? నేనెంతతలపుతోనను తీ
యకుంటిని! నేనిచ్చుటకు రానంతమాత్రమున నన్నుమరచితి
వనియే తలంచితివా?

సౌ—మరెట్లు తలంపవలయును?

మక—నిన్ను మరచితినని మీరు తలంచితిరా! సరి! సరి!
ఎంతమాట! ఒక్కక్షణమైనను నీసుందరవదనారవిందము
గాంచకుండనుండగలనా!

సౌ—అంతప్రేమగలవనేగా బోలు రోజులు ముప్పదిపాటులు
దర్శనమిచ్చుచున్నారు ఏటిమాటలివి? మీగవారు నాబట్టి
యెటులయినను చెప్పితినేను.

మక—ఏమా! కోపము వచ్చెనా? శాంతింపుము.
శాంతింపుము.

సౌ—మీపైకోపము లేక చాలించి మీకథను దె
లుపుడు.

ఇంతలో నకస్మాత్తుగా తలుపు చప్పుడాయెను. ఇరు
వురు నాశ్చర్యచకితులైరి. వారి హృద్వేగము వాయువేగము
ను నిర్గమించెను. మకరందుడు కూర్చున్నసోఫాపైనుండి గభా

లున లేచి ద్వారము తెరచి బయటకు బోయి యరుగుపై నిలువబడిచప్పుడైనకిటికీ వైపునకు దనదృష్టులు పారించెనుగాని సఫలీకృతమనోరథుడు కాజాలకపోయెను. తోడనే యాత డొక దీర్ఘనిట్టూర్పు పుచ్చి యథావిధిగ లోనికింజని కూర్చుం డెను.

సౌదా—ఏమండీ! ఆ చప్పుడగుటకు కారణమేమి ?

మక—ఏమియూ లేదు. సమీరకలితంబున నట్లు చప్పు డుగలిగి యుండనోపు. అయిననూ చప్పుడు దానితో మన కేమి ?

సౌదా—సరే! అట్లయిన మీకథ కానిండు

మక—నాకథ యేమున్నది ? ఏమియు లేదే!

సౌదా—ఏమియు లేదా?

మక—ఏమున్నది?

సౌదా—ఉన్నది. మీరు రాకపోవుటకు కారణము.

మక—దానిమాట కేమి కాని, నీ—

సౌదా—అట్లయిన నేను బోయెదను.

అంత నాయువతి చటాలున సోఫాపైనుండి లేచిపోవు చుండెను. మకరందు డాపోవుచున్నయామెను పట్టుకొని సో ఫాపై గూర్చుండజేసెను.

మక—మరేమియు లేదు కాని, మొన్న పోయిన నెలలో నీతో చెప్పినసంగతినిబట్టి యిచ్చటకు వచ్చుటకు [illegible] చిక్కినదిగాదు.

సౌదా—అవును! మరచితిని. ఆసంగతేమైనది? కొన సాగినదా?

మక—పూర్తిగా కొనసాగినది. అంతలో—

సౌదా—అదేమి?

మక—ఇంకేమున్నది? అంతయు పోయినది.

సౌదా—ఏమీ! అంతయు నీటగలసినదా? ఎట్లు?

మక—నా పన్నాగముల పాడుచేయుట కొకశని దాపురించినాడు. ఆపిశాచిమూలముననే యింతవచ్చినది.

సౌదా—ఆ శనిగ్రహ మెవ్వడైయుండును?

మక—మోహనరావు.

సౌదా—ఎవరు? నే నాతని నెప్పుడైన చూచితినా?

మక—లేదు. అతడు చూపులకు చిన్నవాడుగాని మిక్కిలి కుశాగ్రబుద్ధిగలవాడు.

సౌదా—మీరుమాత్రము పెద్దవారుగాబోలు!

మక—దానిమాటకేమిగాని, సౌదామినీ! వాడు దయ్యమో! మానవుడో గాని మెచ్చుటగాంచిన వాతడే ప్రత్యక్షమగుచున్నాడు.

సౌదా—ఆహా! ఇంతమందిని జయించితిరిగదా? ఆతని నొక్కని హతమార్పజాలకుంటిరా? ఎట్టివింత!

మక—నీ కంతయు వింతగానేయుండును. మోహనుని మనుష్యమాత్రుడని తలంచుట పొరపాటు. వాడ డజేయుడు.

అబ్బబ్బా! భూగృహమున వాడు చేసినయల్లరేమని వర్ణింతు ను? నా జట్టులోనివారిని కొందరిని హతమార్చినాడు. కమ లసింహుని విచిత్రగృహములో దాచిన మోహినిని విడిపించు కొనిపోయినాడు. కమలసింహునిగూడ మట్టుబెట్టినాడు.

సౌదా—అవును. అట్టివానిని మట్టుబెట్టుట కష్టమగు కార్యమే!

మక—కాదా మరి. నీవు మొదట నాలోచించి మాటలాడవు.

సౌదా—ఇప్పుడు మనకు కర్తవ్యమేమి?

మక—విచిత్రపన్నాగము బన్ని మోహనుని తుదము ట్టింపవలయును.

సౌ—అది యట్లుండనిండు. ద్రవ్య మేమయిన లభిం చెనా?

మక—లభింపకేమి? రాజుగారి ధనాగారమంతయు దోచుకొంటిని.

సౌ—అదెచ్చట పొందుపరచిరి?

మకరందుడు నలుదెసల గలయజూచెను. ఎవ్వరును గాన్పించలేదు. దీపముమాత్రము రక్తకాంతుల ప్రకాశించు చుండెను. వీధివైపున కిటికీ తెరచియున్నదని ముందే చెప్పి తిమి. అతడు కిటికీ తెరచియుండుటచే తాను చెప్పుచున్నమా టల నెవ్వరైన నాలింతురన్న భయముండి, దానిని బంధించి

వేసెను. మరల ద్వారమునొద్దకు బోయి తలుపుదెరచి, బయటకు దన దృష్టుల రెండు మూడుసారులు ప్రసరింపజేసెను. అచ్చట నేమున్నది? మానవాకారము కంటికగోచరమగునంత కటికచీకటి యెల్లెడల విస్తరించియుండెను. అతడు సంశయనివృత్తుడై మరల నెప్పటియట్ల తలుపు బంధించి లోన గూర్చుండి సౌదామినిమోమును పరికించెను. ఆమె యట్లే నిశ్చలహృదయయై కూర్చున్నస్థలమునందే చెక్కుచెదరకయుండి ద్రవ్యమును పొందుపరచినస్థలము నెప్పుడు కందునా యని యువ్విళ్లూరుచుండెను.

మక—ఇచ్చట నెవరైన పొంచియుండి మనరహస్యాలోచన నాలింతురని భయము గలుగుచున్నది.

సౌ—ఇంతరాత్రమున మనరహస్య మెవ్వ రాలింతురు?

మక—ఓసీ! వెర్రిదానా! నీవట్లు దలంపకుము.

సౌ—ఏమి?

మక—గోడలకు చెవులుండును. మోహనుడు మహాచతురుడు. అసమానభుజబలపరాక్రమము గలవాడు. అతడు దూరని మేరయే యుండదని తలంపుము.

సౌ—అయిన నాతడిప్పుడు మన ప్రసంగమంతయు నాలించెననియేనా?

మక—వినెననియే తలంపగూడదా?

సౌ.—అసంభవము! మీరిప్పుడేకదా బయటకుపోయి చూచిరి ?

మక—అయినను సందేహనివృత్తికొఱకు మరల నొక సారి చూచివచ్చెదను.

సౌ—సరే! పోయి చూచిరండు.

మకరందుని మనసమున నరుమాన పెనుభూతము పీల్చి పిప్పిచేయుచుండెను. మరల నాతడు తలుపుదెరచి సంశయము దీరునట్లు పదిమారులు పరికించి చూచెను. కాని యాతనికెవ్వరును గానుపించనందున చింతించి యాతడు లోనికిబోయి తలుపులు బంధించి సోఫాపై గూర్చుండెను.

మక—సౌదామినీ! నేను చెప్పిన దాలింపుము!

సౌ—నేను సంసిద్ధనైయుంటిని.

మక—ఆధనము నంతయును భూగృహమునందే దాచియుంచితిని.

సౌ—ఎప్పుడు తీసికొనివత్తురు ?

మక—రేపుదయమున నే దీసికొనివత్తును. ఇప్పుడు నేను జగదీశునితో మాట్లాడవలయును. నే బోయెదను.

సౌ—ఇప్పుడే వెళ్ళెదరా ?

మక—జరుగురుగా మాట్లాడవలసిన పనియున్నది.

సౌ—అదనియేమి ? దయయుంచి తెలుపుము.

మక—నీతో నన్నియు పుట్టుక మొదలుకొని యంత మగువరకు చెప్పవలయునుగాబోలు. తరువాత చెప్పెదను లెమ్ము.

సౌ—నాతో జెప్పిన దప్పా ? మీరహస్యము లేవైన బయటపెట్టితినా ? మీ రహస్యము లన్నియు పెట్టెలో బెట్టి తాళము వేసినట్లు నా పొట్టలో బెట్టుకొని వెలిబుచ్చక యుంచినందులకు కాబోలు ?

మక—అబ్బా ! నీవుమహాగట్టిదానవే ? చెప్పకతప్పదా యేమి ?

సౌ—చెప్పినంతమాత్రమున దప్పేమి ? నాతో జెప్పిన కొంపలు కూలిపోవునా ? తల లెగిరిపోవునా ? మీ పరిచ్ఛన్న వేమరహస్యము కంటెను గూఢమైనదా ?

మక—సరియే ! చెప్పెద నాలకింపుము.

ఇంతలో నకస్మాత్తుగ "చర" "చర" మను చప్పుడు వినవచ్చెను. వెంటనే వారు భయకంపితులై ధ్వనివచ్చిన దెసకు తమదృష్టుల సారించిరి. పాఠకము ! వారి భయకారణ మేమి ? ఏమియును లేదు. ఒక మూషికము తనకలుగులోనికి పరుగెత్తినది. అందువలన చరచర మను ధ్వనికి కారణభూతమయ్యెను. ఆహా ! భూతలమున నపరాధములకు చీమ చిటుక్కుమన్నంతశబ్దము వినుపించిన యంబరమే విరిగి మీద పడునంతటిభీతి జెందుదురుగదా ! అంత నా స్త్రీపురుషులు

భయరహితులై యొకరిమో మొకరు చూచుకొని నవ్వు కొనిరి. తరువాత మకరందుడు విసుగుకొనుచు తలుపునొద్దకు బోయి, తలుపు దెరచి యెవ్వరైన నున్నారేమోయని చూచెను గాని యెవరును లేరు. తోడనే యాతడు లోనికి వచ్చి తలుపులు బంధించెను. కాని యది "టిక్కు" మని శబ్దమిచ్చి బంధింపబడకయుండెను. ఆయువకుడు తలుపును పరిశీలింపకయే సౌదామినియొద్దకుబోయి యేమేమో రహస్యముగా చెప్పదొడంగెను. ఆమాటలు సరిగా వినుపించ లేదు.

అకస్మాత్తుగా తలుపుదెరచిన శబ్దమాయెను. తోడనే వారా ద్వారముదెసకు చూచుచుండిరి. ఆహా! అద్భుతము—ఆశ్చర్యము—చిత్తవ్యాకలనము—ద్వారమువద్ద నెవరు? డిటెక్టివ్రమోహనరావు చేత రివాల్వరు ధరించి, ప్రళయకాలరుద్రునివగిది నుండిపలుచు సింహగర్జనముచేయుచు వారలకు మృత్యుదేవతవోలె ప్రత్యక్షమాయెను. పాప మాయాయువతీ యువకులకు నోర్మూసి భయాశ్చర్యము లుద్భవించెను. నిలువున స్తంభీభూతులైరి. వారి సర్వాంగములు కంపించి పోవుచుండెను. మోహనుడు వారలకు రివాల్వరు గురిపెట్టి యుంచి "పాపాత్ములారా! జాగ్రత్త. ఇంచుక కదలినచో నసువుల బాసెదరు. మీరహస్యప్రసంగ మంతయు నేనీ గోడమాటుననే గూఢముగ డాగియుండి నామూలాగ్రముగ

వినియుంటిని. ఇంక మీరు తప్పించుకొనిపోవుదురనిన కలలోనివార్త" అని యాతడు నెమ్మదిగా నాగద్వారమున ప్రవేశించుచుండెను. పాప మాయువతీయువకులు యొకరి మొకరు జూచుకొనుచుండిరి ఆ చూపులయందున్న భావమును మోహనరావు కనిపెట్టకపోలేదు.

రెండవ ప్రకరణము.

అకస్మాత్తుగా దీప మారిపోయెను. వెంటనే దట్టమగు కటికచీకటి యాగదియంతయు పిశాచమువలె చుట్టుకొనెను. మోహను డాశ్చర్యచకితుడాయెను. అతని కేమియు దృగ్గోచరమగుట లేదు ఆ గాఢాంధకారమున నాతని కాయువతీయువకులుంగూడ కాన్పించుటలేదు. మోహనుడు తనవద్ద నున్న విద్యుద్దీపమును వెలిగించి చూచెను—ఇంద్రజాలము-- స్త్రీపురుషు లిద్దరును మాయమయ్యిరి. ఆత డాగదియంతయు వెదకి చూచెను గాని సఫలీకృతమనోరథుడు కాజాలక పోయెను. అతనికొకగంభీరవాక్కిట్లు వినంబడెను. "మోహనా! ఎంత తెలివిహీనుడవు? నీవా నన్ను బట్టనెంచినవాడవు? ఏమివింత? ఎవరైనను గాంచిన నవ్వగలరు. త్వరగ యిల్లుచేరుకొనుము. పాపము! మిక్కిలి శ్రమపడితివి! ఈ మాటలు మోహనుని హృదయఫలకమున గాఢముగ నాటు

కొనిపోయెను. అతనికి కోప మగ్గలమయ్యెను. హంతకుడు తన్ను మాయజేసి ప్రక్కగదియం దున్నాడేమోయని తలుపును త్రోసిచూచెను. తలుపు బంధింపబడియున్నది. ఆ తలుపున కెచ్చటనైన మీట యుండునేమో యని తలంచి, తన వద్దనున్న విద్యుద్దీపికాసహాయమువలన దానిని పరీక్షించెను. అతనికొక యినుపగొలుసు గానుపింప దానిని పట్టి గట్టిగ లాగెను.

విచిత్రముగా తలుపు తెరువబడ నాతడు లోనికేగెను. దానియం దాగంతుకుడు లేడు ఆగదియు సంస్కరణహీనమై దుమ్ముగురజముచే నిండియుండెను. "దీనియందును లేరే! ఈ గదిలోనుండి [illegible]"? అని మోహనుడు నేలం బరిశీలించి "దీని తలుపు రజముచే నిండియున్నది కనుక నాగదిని ప్రవేశించిన మొదల నాని పదచిహ్నములు రజముపై తప్పక పడియుండును. పదచిహ్నములు లేవే! అట్లయిన నాగదియందు ప్రవేశింపలేదు" అని తన మనంబున పరిపరివిధంబుల చింతించుకొనుచు నాతడు ప్రక్కనున్న మరియొక గొలుసు లాగెను. మరల నింకొక తలుపు తెరువబడెను. దానిలోకూడ వారున్నారేమో యని చూచెను కాని లేరు. ఆగదియుగూడ నిర్జనమైయుండెను. "ఏమి నా వెర్రి! ఇంకను వారిచ్చట నున్నారనియే దలచుచుంటిని! వా రప్పుడే నన్ను మాయజేసి రహస్యమార్గముగుండా దాటి

బయటకుపోయిరి. (ఆలోచించి) ఆ స్త్రీమూర్తి యెవ్వరు ? ఆమెగూడ దొంగలగుంపులో చేరిన యువతియేయని వీరి సంభాషణవలన తెలియుచున్నది. ఔను ! ఆనాడు శేకుండగ నిక్కలంబున నేకార్యము జరుగుచున్నది ? ఆమె పేరు సౌదామినియా ? ఈమె కళావంతు లనుటకు సందియము లేదు. సరియే ! ఈయువతిని గురించి పక్కయింటివారి నడిగినయెడల సంతయు తెలియును" అని యాతడు బయటకువచ్చి, తలుపులన్నియు బంధించి, పక్కయింటివారిగుమ్మమునొద్దకు బోయి తలుపుతట్టుచు "మాణిక్యం" "మాణిక్యం" అని రెండుసారులు బిగ్గరగా పిలచెను. లోనుండి "నాయనా! మీ రెవరు ?" అని స్త్రీకంఠస్వరము వినుపించెను మోహనుడు "ఎవరైన నేమి ? ముందు తలుపుదెరువుము" ? అని జవాబొసంగెను

తలుపు తెరువబడెను. మోహనునియెదుట మూర్తీభవించిన గృహలక్ష్మియో యన నొక స్త్రీమూర్తి ప్రత్యక్షమాయెను ఆమెయే వేశ్యకులభూషణ మని పేరుగాంచిన మాణిక్యము. ఆమె "మహాశయా ! లోనికి దయచేయుడు" అని మోహనునితో ననెను. అంత నాయువతీయువకులు లోనికిబోయిరి.

మోహ—మాణిక్యమా ! నే నెవరినో యెఱుగుదువా ?

మాణి—మహాశయా! ఎఱుగను.

మోహ—ఎఱుగవా? ఎంతపంత! మోహనరావు నెఱుగని వారీ సుందరపురమున నొక్కరైనను గలరా? నీ వెఱుగ ననిన నేను నమ్మను.

మాణి—ఔరా మోహనరావుగారా! ఎంతయు సంతసంబాయె.

మోహ—సరే! నేను గూర్చుందును. నిన్ను కొన్ని ప్రశ్నల డుగదలచితిను.

మాణి—ఏమండీ! —నన్నా?—ప్రశ్నల నడిగెదరా?

మోహ—అవును. నీ కెంత జీతము నిచ్చుచున్నారు?

మాణి—అయ్యో! అడుగుడు. నాకు తెలిసినంతవరకు నిజము చెప్పెదను.

మోహ—మీ యింటిప్రక్కనున్న గోపురము చేయుచున్న యువతి నామధేయము నీకు తెలియునా?

మాణి—తెలియును. ఆమె పేరు సౌదామిని.

మోహ—శ్రీమంతురాలేనా?

మాణి—అవును.

మోహ—ఆమెనుగూర్చి నీ కేమియైనను తెలియునా?

మాణి—ఎందులకు?

మోహ—తెలిసియుండిన చెప్పుము. చెప్పినంతమాత్రమున తప్పేమి ?

మాణి—అబ్బే! తప్పేమున్నది ? చెప్పెదవినుము. ఆమె నెవరో యొకయువకుడు దెచ్చి యిచ్చుటనుంచినాడు. ఆ యువకునిపేరు మకరందుడట. నా రీయింటిలో ప్రవేశించిన కొద్దిరోజులవరకు మాత్రమే యామకరందు డెప్పుడు చూచిన నీమెయొద్దనే యుండువాడు. అదేమోగాని నెలరోజులనుండి యింటికి రావడము మానివేసినాడ. ఒక్కొక్కప్పుడు వీ రిద్దరును మిక్కిలి రహస్యముగా మాటలాడుకొనుచుండెడివారు. కాని యవి నా కెంతమాత్రమును వినుపించినవి కావు. నా కింతవరకే తెలియును.

మోహ—మకరందుని దేయూరు ? ఈయూరేనా ?

మాణి—కాదు. కాదు. ఈయూరు కాదు. ఆమె నాతో నదేదో యూరుపేరు జెప్పినది. నాకు సరిగా జ్ఞప్తికి వచ్చుట లేదు.

ఇక నామెను ప్రశ్నించుటవలన లాభము లేదని తలచి మోహనుడు బయటకు వచ్చెను. నెమ్మదిగా బోవుచుండెను.

మూడవ ప్రకరణము.

అప్పటికి రాత్రి పదిన్నరగంటలాయెను. తిమిరరాజము భయంకరముగ నిరంకుశాధికారము నెరపుచుండెను. అంత

యు నిశ్శబ్దమయము. ఆ నిశ్శబ్దసమయమున కొండవాగుల మర్మరధ్వనులు మోహనునికి కర్ణరంజకముగా నుండెను. పురజనులందరకును తొలిజాము నిద్దుర దిట్టముగ పట్టెను.

ఆ నిశీథసమయమున మోహనుడు భయరహితుడై నడచిపోవుచుండెను. ఆచీకటాతనికి పిశాచమువలె గాన్పించుచుండెను. అంతమాత్రమున నాతడు భయమొందలేదు. ఒంటరిగా బోవుచుండెను. చేత రివాల్వరు లేకపోలేదు.

అట్టిసమయమున నాతని కొకవ్యక్తి కట్టెదుట ప్రత్యక్షమయ్యెను. మోహనుడు జడియలేదు. చేతనున్న రివాల్వరు నావ్యక్తి వక్షస్థలమునకు గురిపెట్టి "నీ వెవరవు?" అని నిర్భయముగా ప్రశ్నించెను ఆవ్యక్తి నవ్వుచు "మోహనా! ఏల యీలీల తత్తరపడెదవు? నీ విద్యుద్దీప మేమయ్యెను? దాని నొకమారు వెలిగించిచూడుము?" అనెను. పాపము! మోహనుడు తన విద్యుద్దీపమునుమాటయే మరచెను. అంత నాతడు తన దీపిక వెలిగించి యావ్యక్తిని పరికించెను. ఆ వ్యక్తి యెవ్వరు?—భీముడు.

మోహ—భీమా! ఎచ్చటికి బోవుచుంటివి?

భీము—మోహనా! నాతో పరిహాసములాడెదవా?

మోహ—ఏమీ! పరిహాసమాడుచుంటినా? ఎచ్చటకుబోవుచున్నావనిన పరిహాసమా? ఇంతరాత్రమున నెచ్చటికి బోవుచుంటివి?

భీము—పరిహాసముగాక మరియేమి ? నన్ను రమ్మని కబురంపితిరిగదా ? అందువలననే వచ్చితిని.

మోహనుని సనుమానము దృఢమయ్యెను. హంతకులే వానినట్లు జేసిరని తలంచెను నాగతి త్వరితముగ తెలిసికొనుటకై తహతహలాడుచుండెను.

మోహ—ఎవరిద్వారా కబురంపితిని ?

భీము—ఏమది ! వింతగానున్నదే ! ఈ పత్రముద్వారా కబురంపలేదా ?

మోహ—ఏ వాయుత్తరము ? నీవద్దనున్నదా ?

భీము—లేకేమి ? యున్నది.

అని భీముడొక యుత్తరము నదీసి మోహనుని చేతి యందిడెను మోహనుడు దానిని విప్పి యిట్లు చదువుకొనెను.

"భీమా !

ఈ యుత్తరమును గాంచినవెంటనే బాగుచేయక త్వరితముగ రావలయును—కళావంతులవీధి—ద్వితీయ గృహము—చోరచిహ్నములు దొరకనున్నవి.

ఇట్లు,

నీ ప్రియమిత్రుడు,

మోహనరావు"

వెంటనే మోహనుడు నిర్ఘాంతపడిపోయెను. ఇదంతయు నాతని కింద్రజాలమువలె నుండెను. హంతకుని మాయల కచ్చెరువందుచుండెను. ఉత్తరమును గాంచినంతనే హంతకుని మాయవలె గ్రహించెను.

మోహ—భీమా! మొదటినుండియు నీవు మాయలలో మెలఁగినవాఁడవు గదా?

భీము—అవును. ఇప్పుడేమి?

మోహ—ఏమనియెదవేమి సంపూర్తిగా మోసపోతిని.

భీము—మోసపోయితినా? ఈయుత్తరము నీవు వ్రాయలేదా?

మోహ—ఇది నేను వ్రాసినట్టున్నది గాని, నా స్వహస్తలిఖితము కాదు. అబ్బా! హంతకునకు సమస్తవిద్యలయందు ససమానపాండిత్యము గలదే! సరే అయినదేమో యయినది. ఇక ముందు మాత్రము జాగరూకత వహించి మెలఁగవలయును భీమా!

భీము—మోహనా! వారిజట్టులోనివాఁడను నన్నే బుట్టలో బెట్టిరి.

మోహ—ఈ యుత్తరము నీ కెవరిచ్చిరి?

భీము—పారావాఁడు.

మోహ—పారావాని కెవరిచ్చిరి?

భీము—అపరిచితుఁడు.

మోహ—అపరిచితుఁ డిచ్చెనని తెలిసియుండియు, నిట్లమాయకునివలె పరుగిడివచ్చితివా?

భీము—ఉత్తరము నీ స్వహస్తలిఖితమై యుండుటం బట్టి—

మోహ—సరే! మనమిక నింటికి పోవుదమురమ్ము.

భీము—ఔనుగాని, ఈ కళావంతులయింటికి ని వేఁడుకకువచ్చితివి? నీకిచ్చటనున్నసంగతి యింతకును కెట్లు తెలియును?

మోహ—ఇచ్చట నొక విచిత్రము జరిగినది. దొంగ దాటిపోయినాఁడు. ఇక నెందులకు? గానసుంతయు తరువాత తెలిసికొందువు రమ్ము.

భీము—ఎట్లు దాటిపోయినాఁడో యిఁక దెలుపుము.

మోహ—స్థానబలిమిని బట్టి—తెలిసినదా?

భీము—తెలిసినది.

వారిరువురును నింటిదెసకు సాగిపోవుచుండిరి. అప్పటికి పదునొకండు గంటలాయెను. ఆ తమోమయంబున వారు నిర్భీతులై పోవుచుండిరి హఠాత్తుగా నాపురుషద్వయము మాగి పోయెను. ఏమీ? ఏమాట భూతము కాదుగదా? కాదు. వారలకు దవ్వుననుండి మాటలు వినవచ్చుచున్నవి. అందువలన వారట్లు నిలువబడి చెవియొగ్గి వినుచుండిరి.

"మోహనా! భీకరసాగరమున చిన్నదోనెపై గూర్చుండి ప్రయాణమొనరించుచుంటివా? ప్రమాదమునుమా? చూడుము? అపాయకరంబులగు పెద్దపెద్దయలలు చేయెత్తి నిన్నెట్లురమ్మని పిల్చుచున్నవో! మునిగిపోయెదవు. జాగ్రత్త! జాగ్రత్త! మోహనా! నీయుద్యమమును మానుము. మానని యెడల యసువులబాసెదవు" అని వినఁబడెను.

దధ్వనినుండి మాటలు వినవచ్చుటచే వారాదెసకు బోవలేదు. భీముడు మిక్కిలి కంగారుతో "మోహనా! వింటివా? ఆ కంఠస్వర మాహంతకునిదే. చూడుము! వాడెట్టుల మనప్రయత్నములు మానుమని పలుకుచున్నాడో?" యని మోహనునితో ననెను. "భీమా! వానియాటలింకెన్నినాళ్ళు రమ్ము రమ్ము." అని మోహనుడు బదులుపలికెను. మరల వారు యథావిధిగ నడచుచుండిరి. వారు చీకటని జడియుటలేదు. ఒకరితోనొకరు మాటలాడుటలేదు. మోహనుడు తన చేతనున్న విద్యుద్దీపిక వెలిగించి, దానికాంతిని బాటపై ప్రసరింపజేయుచుండెను. ఆ కాంతిసహాయమున వారిరువురును మరింత వడివడిగా నడచుచు బోవుచుండిరి. జగమంతయు ప్రశాంతమై యుండెను. నీలాంబరముపై తారక లక్కడక్కడ మినుకు మినుకని మెఱయుచుండెను. వాటికి జేదోడు వాదోడుగా నగరవీధులయందలిదీపములు గూడ కాంతివిహీనములై యుండెను.

కొంతసేపటికి వారు కోటను సమీపించిరి. కోట మొదటిద్వారమువద్ద కావలా కాయుచున్నవారు గాఢనిద్రాపరవశులై యుండిరి. పాపము! నిద్రాదేవి నెత్తిపై గూర్చుండి తాండవమాడుచుండిన వారు నిద్రపోవక నేమిచే యగలరు? ఆ నిద్రపోవువారిలో నొకయువకుని భీముడు "నారాయణా!" యని తట్టి లేపెను. వెంటనే యాతడదరిపడి లేచి "ఎవరదిరా" యని ప్రశ్నించెను.

మోహ—నేను మోహనుడను. నీ నిద్రమత్తు వదలినదా? నారా?

నారా—మోహనరావుగారూ! బాబూ! ఏమి సెలవు.

మోహ—(భీమునితో) భీమా! వీడేనా? నీకుత్తరమిచ్చినది?

భీము—ఇతడే.

మోహ—నారాయణా! ఎవరు నీచేతికుత్తరమిచ్చిరి?

నారా—బాబూ! ఆతడెవరో నాకు తెలియదు గానండీ, మీయంతపొడుగున్నాడండి. అతనిపేరు రామారావట. మిమ్ముల బాగుగా నెఱుగునట.

మోహ—ఉత్తర మెవ్వరికిమ్మనెను?

నారా—భీమయ్యగారికి.

మోహ—నారాయణా! వాడు రామారావు కాడు. మాయదొంగ. మమ్ములను మోసముచేసినాడు. ఇకమీఁద మెలకువ గలిగియుండుము.

నారా—దొంగేనండీ ! తెలిసింది కాదుగానీ, అప్పుడే నరికి వేయవలసినది. ఈ కార్యాయము రాసి వానిని బట్టెదను.

మోహ—ఇచ్చట నెవరైన జగదీశుడను వాడున్నాడా?

భీము—లేకేమి ? ఉన్నాడు. వానితో మనకేమి పని?

మోహ—నాకు వలసినంత పని యున్నది. అతడెవరు ?

భీము—మహరాజు మంత్రికి కుమారుడు.

మోహ—అతని నీకెట్లు పరిచయమయ్యెను ?

భీము—ఒకసారి [illegible]తో మాటలాడినాను.

భీము—ఎక్కడ కలిసికొంటివి ?

భీము—పుష్పవనమున —

మోహ—ఏమని ?

భీము—పుష్పాన్వేషణకై యొకరు ప్రయత్నము సల్పుచున్నారని [illegible] ప్రకటించెను [illegible] వని నేను బదులు పలికితిని.

మోహ—[illegible] పనియున్నదియును [illegible] ?

భీము—రమారమి ఇరువదిమూడు వత్సరములుండు నని యే నా యూహ.

మోహనున కనుమానము దృఢమయ్యెను. రహస్యమంతయు వానికి ప్రతిబింబమై పోవుచుండెను. "ఈపనియందు గొప్పగొప్పవారు గూడ పాల్గొనుచున్నారా? " అని తలంచి యింకను యేమేమో యనుకొనుచుండెను.

భీము—మోహనా! ఏమి టాలోచించుచున్నావు? జగదీశునియందు నీ కనుమాన ముదయించినదా?

మోహ—అవును.

భీము—ఒక్కసారి నాతో మాటలాడినంతమాత్రమున వానిని దొంగయని తలంచితివా? ఎట్టివింత?

మోహ—అంతమాత్రముననే వానిని దొంగయని తలంచుటకు నేనంత మందమతినా? ఇప్పుడు కళావంతుల వీధియందు జరిగిన మాయనాటకములో హంతకు డొకయువతితో సంభాషించుచుండగా నేనదికనిపెట్టి వారిగూఢసంభాషణమంతయు గోడమాటున డాగియుండి వినుచుంటిని. అంత వానినోటనుండి "జగదీశునితో మాటలాడవలయు" నను వాక్కు నాకు బాగుగ వినంబడెను. అందువలన నాకు వానిపై ననుమాన ముదయించినది.

భీము అట్లయిన నిప్పు డేమిచేయుదుము?

మోహ—వానియిల్లుగూడ నేదోవిధముగ పరీక్షింపవలయును.

భీము—సరే! మోహనా! అర్ధరాత్రము మీరినది.

మోహ—అటులయిన పోవుదమురమ్ము.

వారు కావలాకాయువారిని జాగరూకతతో నుండవలయునని జెప్పి రయమున కోటలోనికిబోయి శయనించిరి.

నాల్గవ ప్రకరణము.

అర్ధరాత్రమయ్యెను. అయినను మోహిని మనోహరముగ నుద్యానవనమున విహరించుచుండెను. ఆరామము ప్రశాంతమైయుండెను. ఆమె పద్యఖండమును పాడుచుండెను. మంచులో దడసి పూలను కోయుచుండెను. ఒక్కొక్కమారు నీలాంబరము వైపునకు జూచుచుండెను. ఆయుంగనామణి చిగురుటాకుల మెత్తదనమును దిరస్కరించుపదములసొగసుతనమా చంద్రకాంతియందు మిలమిలలాడుచుండెను. ఆమె యుద్యానవనం బంతయు గలయదిరుగుచు నొక్కొక్కప్పుడామె యెవరికొరకో వెనుదిరిగి పలుమారు చూచుచుండెను.

ఇంతలో మోహిని చెలికత్తెయగు తరళ మిక్కిలి యాతురతతో గాళ్ళు తడబడ మోహినిచెంతకు పరుగెత్తుకొనివచ్చి "అమ్మా! మీనాన్నగారెందులకో కాని రయమున రమ్మని కబురంపినారు. అరుగో! ఆవీధియందున్న మేడలో గూర్చొనియున్నారు. దూరప్రయాణము చేయుదురట" అని చెప్పెను. చదువరా! ఒక్కమారాయువతుల వెనుకనున్న పూపొదరింటిని గాంచుడు. అచ్చట నొకవ్యక్తి పొంచియుండి వీరిమాట లాలించుచున్నాడు.

మోహి—ఇంతరాత్రమున ప్రయాణమేమి ?

తర—హంతకుల బట్టుకొనుటకు కాబోలును.

మోహి—సరే! అటులయిన దర్శింతము రమ్ము.

అని నుడివి మోహిని ముందునకు సాగెను. ఆమె వెనుక తరళ నెమ్మదిగా ముందు వెనుక లరయుచు బోవుచుండెను. ఆ రాత్రి యామినీ దయం దాన సమానసుత్రై మురల వడివడిగా నడచుచుండిరి. తరళ వచ్చుచున్నదో లేదో యని మోహిని వెనుదిరిగి చూడనైన చూడలేదు. ఆమె శిరస్సుపై పూర్ణచంద్రుని వలెను, సముద్రపుకెరటముల వలెను, శివుని శిరస్సునుండి దనకెడు యాకాశగంగా ప్రవాహము వలెను, తెల్లని సుందరంబగు కాంతితో ప్రకాశించుచుండెడి వజ్రకాంతి యచ్చట మిలమిలగ నల్లుకొనియున్న పూపొదరిండ్లలో దాగుకొనుచున్న తిమిరరాజమును తరిమివేయుచుండెను. అంతయు నిశ్శబ్దమయమై యుండెను.

ఈసమయంబున పొదరింటిచాటున దాగియున్న వ్యక్తి యానిశ్శబ్దతకు భంగము వాటిల్లకుండునట్లు నెమ్మదిగ లోనుండి బయటకువచ్చి యాపోవుచున్న యువతుల వెంటనంటెను. అట్లాతడు పోయి వెనుక నెమ్మదిగా నడుగులిడుచు బోవుచున్న తరళను సమీపించి యామెకంఠము నొకచేతితో నదిమిపట్టి తనజేబునందున్న త్రాటిని బయటకు దీసి దానిచే నామెను బంధించివేసెను. ఆతడామెకంఠముపట్టు వదలివేయగా నామె "మోహనా! చచ్చితినని కేకవైచి నేలం బడిపోయెను.

"చచ్చితి" యను కేక వినంబడుటతోడనే సంతోషతరం గడోలికామాలికలచే నొయ్యారముగ నూగులాడుచూ జొప్పు చున్న మోహనసింధువు [illegible] [illegible] [illegible] తల్లియు [illegible] [illegible] [illegible]. ఆమె [illegible] ముఖమున [illegible] [illegible]. [illegible] [illegible]. మోహనుడు [illegible] చెమ్మటలు [illegible]. వెంటనే మోహనుడు [illegible] "హా సఖా!" "హా సఖా!" యని నేల బడిపోయెను

పాఠకమహాశయులారా! ఆపాళము బంధించినవాడు మన మోహనుడే! తాను యెందుకు నాపాళము బంధించెనో తెలియదు. మోహనుని సేవకులు [illegible] మోహనుడు బంధితుడై యుండినందున నచ్చటనే [illegible] మోహనుని చెంతకు జేరిరి. [illegible] [illegible] కృత మనోవృత్తి [illegible] పోయెను అతడామెనాడి పరీక్షించి సజీవయై యుండుటను మిగుల సంతోషించి శైత్యోపచారము లు చేయ మొదలిడెను. కొంతసేపటికి ఆయువతి మోహను డు గావించిన శైత్యోపచారంబులకు తెప్పరిల్లి మోహనుని మోము తిలకించెను. ఆమెచిత్తము వ్యాకులనమొందెను. ఆమెమోమున భయచిహ్నములు సూచించుచుండెను. ఎట్ట కేలకామెమాటలాడ శక్తివంతురాలయ్యెను.

మోహి—మోహనా! నీవు నిజముగ మోహనుడ వేనా? లేక నాకట్లు దోచుచున్నావా? కాకున్నచో నిద్రావస్థనుంటినా? కలగాంచుచుంటినా? ఆమె నాచెలికత్తెయగు తరళగాదా?

మోహ—తన్వీ! నీవు జాగ్రదవస్థయందే యుంటివి. కాని యామెమాత్రము నీచెలికత్తెయగు తరళ కాదని తెలుసుకొనుము.

మోహి—మోహనా! నామనంబంతయు కలత జెందుచున్నది. ఇదంతయు వింతగా కన్పట్టుచున్నది.

మోహ—తరుణీ! ఈకలికాలమున వింతల కేమి కొదువ? సంగతంతయు నొక్కతుటికాలములో తెలిసికొందువు లెమ్ము.

మోహనుడు చెంతనుండుటచేత మోహిని ధైర్యసహితయయ్యెను. అంత వారలిద్దరును కలసి బంధితయై పడియున్న తరళయొద్దకు బోయిరి. తరళకు మతిపోయినది. ఆమె మాటలాడుటలేదు. నయనములు ముకుళితములై యుండెను. ఆమె నిజముగా తరళయేనా?

మోహ—మోహినీ! ఆగంతుకుని బరీక్షింపుము?

మోహి—(ఆశ్చర్యముతో) అదేమట్లంటిరి? స్త్రీని పురుషునిగా సంబోధించితి రేమి? మీకుగూడ నొకొక్కప్పుడు తప్పులు వచ్చుచుండునా?

మోహ—నేను తప్పుబలుకుట లేదు. నీవు మాతి మావ్యక్తిని రూపవేషములనుబట్టి తరళయనియే భ్రమించు చుంటివి.

మోహి—తరళవేషధారియగు హంతకుడా వీడు? ఆహా! ఏమి విచిత్రపన్నాగము! మోహనా! తరళయే యిట్లు నన్ను మాయజేయనుద్దేశించినదని తలంచితిని. అట్లయిన తత్క్షణమే యీస్త్రీవేషధారిని చెఱసాల నాజ్ఞాపింపుడు.

మోహ—నీమాట వమాజనముగా నేయున్నది.

మోహనుడప్పుడు రాజభటులు వచ్చిన శ్లోకయీల వైచెను వెంటనే నలుగురు రాజభటులచ్చటికి సాయుధపా ణులై సుసికింకరులవలె ప్రత్యక్ష్యమైరి. వారు మోహనుని యాజ్ఞననుసరించి యాపడియున్న తగళను నిలువబెట్టిరి. తరు వాత మోహనుడు వారికాయువతివలువలను విదలింప నా జ్ఞాపించెను. ఈమాట వినినతోడనే యా రాజభటులు సంశ యచిత్తులై యొకరిమొ మొకరు చూచుకొనుచుండిరి. వారి చూపులను మోహనరావు కనిపెట్టి వారలతో "భటులారా! మీరు సంశయింపనక్కర లేదు. నిజముగా మీరీవ్యక్తి స్త్రీ యనియే భావించితిరా? వద్దు అట్లు తలపవద్దు ఈవ్యక్తి స్త్రీరూపమునుధరించిన పురుషుడు" అని తెలియజెప్పగా నారాజభటులాశ్చర్యచకితులై యావ్యక్తి వలువను విప్పు చుండిరి. విప్పుచున్నసమయమున వారికి స్త్రీచిహ్నములేవి

యు గానుపింపమి సంతోషమునివృత్తులై యావ్యక్తి ధరించిన చీరసంతయును సంపూర్తిగా విదలించిరి. ఎవరువారు. ఏమో! మనకపరిచితులు. మోహనుడు వానినిట్లు ప్రశ్నింప మొదలిడెను

మోహ — ఓయీ! నీవృత్తాంతంబంతయును జెప్పెదవా? లేదా?

వ్యక్తి — చెప్పెద నాలింపుడు. నేను సుదర్శనబలగ హంతకుడను. నాప్రభువు మాధవ సింహమోహనుని హరించి నది అందువలన నాపై కోపించి యాలకాపుగిరి గోరమ్ముని నా కనుజ్ఞనీయుగా నిట్లు ప్రపన్నవేషముతో నీ పాదమునందే తిరుగులాడుచుంటిని ఎట్లైన మోహనుని గొంపోయి మా యేలిక నాగంబునకడ నిడుదునా యని పలువిధముల యోచించి యిప్పటి కీపన్నాగము బన్ని సఫలీకృతమనోరథుడను గాజాలక మీచే పట్టుబడితిని ఇదియే నావృత్తాంతము.

మోహ — మీ యేలిక నామధేయమేమి?

వ్యక్తి — శ్యామలరావు.

మోహ — హంతకుని నిజనివాస మెచ్చట?

వ్యక్తి — పాతాళగృహమున.

ఇంత వారి కెచ్చటనుండియో యార్తనాదము వినం బడెను. మోహను డాతని ప్రశ్నించుటమాని యాయార్త

నాదము బయలు వెడలి వచ్చుచున్న దెసకు తన చెవియొగ్గి వినుచుండెను. అది యొక స్త్రీ కంఠస్వరము — సహాయాపేక్షగల నారీకంఠస్వరము — ఆ కంఠస్వరము రుద్ధమైయుండెను. మోహనుడు దాని దెసకు బర్విడిపోయెను. ఆ కంఠస్వరము వినంబడుట లేదు. అంతయు నిశ్శబ్దము. మోహనుడు నిలువబడిపోయెను. కాని యాతని స్వాంతము ముందునకుబోవ త్వరపెట్టుచుండెను. మనుష్యయమునసనే మరల మాటలు వినిపింపజొచ్చెను. తోడనే యాతడు ముందునకు నడువసాగెను. చేరాగనె నాతడు వెరగంది నిలువబడిపోయెను అచ్చటనేమున్నది? స్త్రీమూర్తి బంధితయై పడియుండి మూలుగుచుండెను. కండ్లవెంబడి యశ్రుధారలు ప్రవహించుచుండెను. ఆమె నిద్దంపు చెక్కుటద్దము లెఱ్ఱనై కందియుండెను. ఆమె నోటనుండి మాట రాకుండుటకై గుడ్డ కూరబడియుండెను. ఆమె యింగనములామె స్వాధీనమునందు లేవనియే చెప్పవచ్చును.

మోహనుడు నిర్ఘాంతపడిపోయెను తనవద్దనున్న కత్తిచే నామె బంధనముల విదలించెను. నోటనున్న గుడ్డతునకను బయట కూడదీసెను. ఇంకను నామె మూర్ఛపడియుండుటచేత మోహనుడు శీతోపచారములు చేయవలసివచ్చెను. కొంతవడికామె కన్నులు తెరచిచూచెను ఎదుట మోహనుడు. ఆతడామెను "తరళా!" యనిపిలచెను కాని యామె మారుపలుకకయే వెఱ్ఱిచూపుల మోహనునిముఖమండలమును గాంచుచుండెను.

మోహ—తరళా! నీకిట్టి దురవస్థ ప్రాప్తించుటకు కారణమేమి?

తర—ప్రభూ! ఏమనివిన్నవింతును. నా ప్రాతఫలమిట్లున్నది.

మోహి—భయములేదు. చెప్పుము.

తర—మోహిని నన్ను కొండొకవిషయమై మాటలాడవలయునని బిలచినది. అందువలన నే నీత్రోవనుబట్టి యామె చెంతకేగుచుండ నకస్మాత్తుగా నెవరో యొక స్త్రీమూర్తి వెనుకనుండి రహస్యముగవచ్చి నా కంఠము నదిమిపట్టినది. కేకవేయుటకైన నవకాశము గలుగనీయకుండ నానోట గుడ్డముక్క నొండు కూరినది. తరువాత నాదేహమంతయు త్రాళ్ళచే బంధించి వైచి, యిచ్చట పరుండబెట్టి మరల నచ్చటకో తన యిచ్చారీతినిబోయినది.

ఇంతలో హఠాత్తుగా దిక్కులు పిక్కటిల్లునట్లు 'ఢాం' అను శబ్దము విననయ్యెను. ఆ నిర్మలనిశ్శబ్దసమయమున నాధ్వనికి వృక్షములపై నుల్లాసముగ నిదురించుచున్న శకుంతసంతానంబు లొక్కమారుగా కిలకిలారావంబులతో మింటి కెగసిపోయెను. ఆధ్వని యింకను మోహానునికర్ణపుటంబుల ప్రతిధ్వను లీనుచుండెను. ఆధ్వని కాతడు నిలువెల్లం స్తంభితుడాయెను. మనంబంతయు కలతనొందుచుండెను. నివ్వెరపడి నల్దిక్కుల గాంచుచుండెను. ఆ తరళగూడ మోహాను నను

ఘరించియే యుండెను. అంత వా రిద్దరును ముందు మోహ నును పడిసివచ్చిన స్థలమునకు బోయిరి. ముందు మోహనుడు తన మనంబున “ఆగంతుకుడు తన ప్రాణరక్షణార్థమై రివాల్వరు పేల్చియుండవచ్చు” నని తలంచెను. కాని యట్లు జరుగలేదు. అచ్చటకు బోయి చూచిరి వెంటనే నా యువతీయువకులు నిర్ఘాంతపడిపోయిరి. మోహనుని సర్వాంగములు కంపించిపోవుచుండెను కారణమేమైయుండునో ?

మోహినికి గుండు దెబ్బ తగులుటచే తూలిపోవుచుండెను. రాజభటులు హంతకుని దమకృపాణములచే నొడలంతయు తూట్లుపడి రుధిరము స్రవించునట్లు పొడుచుచుండిరి. మోహిని తూలుచు “మోహనా ! నేను దివికేగుచున్నాను” అని గభాలున నేలం గూలిపోవుచుండెను. ఆ సమయమున మోహనుడామెను నేలను బడనీయక తనకంపితహస్తములతో నామెను తన సందిటబట్టి యుంచెను. అతడు రాజభటులవంక దిరిగి ప్రళయకాలరుద్రునివలె మండిపడుచు “రాజభటులారా ! కృతఘ్నులారా ! ఆగంతుకుడీమెను రివాల్వరుతో గాల్చుచున్నప్పుడు మీర లేమిచేయుచుండిరి ? చేతులకు గాజులు దొడిగించుకొనుచుండిరా ? మూర్ఖులారా ! మీరు నల్వురుండిరే ? ఒక్క యువతి ప్రాణములను గాపాడజాలకపోయిరా ? మీరు మగవారని నే నెట్లుపిలతును ? మీ ముఖములు చూడరాదు” అని వారిని చీవాట్లుపెట్టి

మరల వారితో "ఈ స్త్రీహంతకుని దీసికొనిపోయి చెఱయం దుంపుడు" అని యాజ్ఞాపించెను. వెంటనే యా రాజభటులు లా హంతకుని చేతియందున్న రివాల్వరును లాగికొని, వానిని త్రాళ్ళచే బంధించి నేలంబడవైచి మరల వాని కాలి కొక త్రాటినికట్టి చచ్చిన పరమేయాంబువగిది చరచర నీడ్చుకొని పోయిరి పాపము తరళ కేమిచేయుటకును దోచుటలేదు. ఆమె యట్లే వెరగంది నిలుచుండిపోయెను. మోహనుడామె నుచూచి "తరళా! ఈ ఘోరవార్తను విక్రమసేనున కెఱింగించి వెంటనే యాతని నిచటకు దోడ్కొనిరమ్ము" అని యాజ్ఞాపించెను. తరళ వెడలిపోయెను. మోహనుడు నేలపై గూర్చుండి, మోహినిని తనతొడలపై పరుండబెట్టుకొనెను. తన జేబురుమాలుచే గాయమునకు కట్టుకట్టెను. రుధిరము స్రవించుటలేదు. మరల నామె పైటచెరగుచే నామెకు విసరుచు గూరుచుండెను. ఆహా! ఎంతఘోరము!

ఐదవ ప్రకరణము.

"హా! ఎంతపని జరిగినది! దైవమా! నీమాయ లెన్న నెవరికి తరంబగును. ఓమాయాప్రపంచనాటకసూత్రధారా! ఇంతలో నెంతమాయ బన్నితివి? (మోహిని మోముతిలకించి) మోహినీ! త్రిజగన్మోహినీ! నీకమలనయనము లిక వికసింప

వా? నీముద్దులొలికెడు మోము ముకుళించియున్న దేమి? హా! హృదయేశ్వరీ! ఇక నీజన్మమునకు నిన్ను జూచుభాగ్య మీహీని ర్భాగ్యునకు లభించునా? నాదర్శనార్థమై వేళపాళల కన్నపా నీయములు లేక తహతహ లాడుచుండు పరమసాధ్వివి. కాం తామణీ! నీ శృంగారచేష్ట లెన్నివిధంబుల మరతుమన్నను మరపునకు రాకున్నవి. కటకటా! మనము కూడియుండుట చూచి యోర్వలేక పాపపుదైవము మనల నెడబాటుగావిం చెను. హా! రమణీ! పద్మపత్త్రాలనేత్రి! సంపూర్ణపూర్ణిమాచం ద్రుని ధిక్కరించు నీదివ్యతేజోమంగళసుందరవదనారవిం దము గాంచక నేనెట్లు సజీవుడనై యుండగలను! తరుణీ! ఏదీ! యొక్కమారు నీపసిండిఛాయతో నిగనిగలాడుచున్న పెదవు ల గదల్చి, యీపాపుని నొక్కమారు నీ యమృతము లొలి కెడు చిలుకపలుకులతో నన్ను ధన్యునిజేయుము. ఆహా! నే నెంత మతిమాలినవాడను! నే నుండియుగూడ నిట్లు గావిం చితినే!" అని మోహనుడు పరిపరివిధముల పొంగిపొరలి వచ్చుచున్నదుఃఖము నాపుకొనజాలక, మోహిని మోమును దిలకించుచు నేడువసాగెను. పాపమాతని యేడ్పు నెవ్వ గాలిం తురు! ఆహా! కమలనయనా! నీకు కొంచెమైనను కనికర ము లేదా! నీ వెంతదయారహితుడవు!

కొంతసేపటికి మోహిని నెమ్మదిగ కదలెను. కనులు తెరచి మోహనునివైపునకు దీనముగ జూచెను. అతనికి దుఃఖ

సాగరము మరింత విజృంభించెను. మోహిని యస్ఫుటవచనంబులతో మోహను నిట్లు ప్రశ్నించెను.

మోహి—మోహనా! విలపించుచుంటివా ?

మోహ—(కండ్లనీరు రాచుకొని) లేదు.

మోహి—అదేమి ? నీ నయనములయందు—?

మోహ—దుఃఖసాగరవీచికాపరంపరలు.

మోహి—ఎందులకు వచ్చుచున్నవి ?

మోహ—నీ దండ వసించుభాగ్యము నా కిక గలుగదని.

మోహి—నాయనా! వద్దు వద్దు విలపింపవద్దు. నా కంటె నెక్కుడు చక్కదనాల కుప్పలదండ వసించుభాగ్యము నీకు పట్టును.

మోహ—ఎందరున్న నేమి ? నీవుమాత్రముందువా ?

మోహి—అది యే, నీకున్న వెఱ్ఱి.

మోహ—వెఱ్ఱియేటు? నీవుమాత్రముందువా? మోహినీ!

మోహి—నాసోదరిసమానురాలగు రమాసుందరి లభించునుగదా ! ఇంక నేమికొరత? ఆమెను గూడియుండి సకలసౌభాగ్యము లనుభవింపుము.

మోహ—సరే! మరి నీమాట?

మోహి—నామాటకేమున్నది? నేబోయెదను.

మోహనుని మనస్సు మనసులో లేదు. ఈప్రపంచ మంతయు దలక్రిందై పోవుచున్నట్లుండెను. అతడు పూర్తిగా నున్మాదుడై పోవుచుండెను. ఆడినమాటయే పదిసారు లాడుచుండెను.

మోహ—మోహినీ! ఎచ్చటకు బోయెదవు?

మోహి—దివికి.

మోహ—(నిండుదుఃఖముతో) పోయెదవా?

మోహి—ఏల యీలీల బాలునివగిది యేడ్చెదరు? ఇక జీవింపజాల. ఏదీ! ఒక్కసారి నీ నిద్దంపు చెక్కుటద్దముల ముద్దుగొననిమ్ము.

అని మోహిని తన ప్రేమప్రవాహము నాటంకపరుప జాలక మోహనుని చేయి పట్టుకొని తన మృదుళాంగుళీయముల బెన వేసి యాతని మోముపై మోము చేర్చి తనివిదీర పదిసారులు ముద్దుగొనెను. ఆముద్దులయందేమున్నది? ప్రేమ తప్ప తదితర బాహ్యప్రపంచరాజభోగము లేవియు లేవనియే చెప్పవచ్చును.

మోహనున కేమియు దోచుట లేదు. ఆమె మోమును పరకించుచూ గూర్చుచుండెను. మాటిమాటి కామె వానిని పరీక్షించుచుండెను. నిరుత్సాహు డగుచుండెను. పాప మాతని నేత్రములు కన్నీళ్లచే నొరసిపోయెను. మోహిని మరి మాటలాడజాలక పోయెను. ఎందువలనన, ఆమె యొసలం

తయు నొప్పులెత్తుచుండెను. ఏమేమో తనలోదాను గొణుగుకొనుచుండెను. ఆత డామెహస్తమును బట్టుకొనియేయుండెను. మరల నాతడు తనవద్దనున్న జేబురుమాలును దీసి యామెకు విసరుచుండెను ఆ జేబురుమాలే మోహిని పైటచెరగు. అతడు పైటచెరగు చించి దానిని జేబురుమాలుగా నుపయోగించి దానితో నామెకు విసరుచుండెను. ఇంతలో మోహిని మరల కనులువిప్పి మోహనునివైపునకు తనదృష్టి సారించి "మోహనా! నాకొరకు నీసుకుమారగాత్రములకు నొప్పిగలిగించుకొనకుము" అని హీనస్వరమున బలికెను.

మోహను డామాట లాలించి విసరుచు "ఆహా! ఈ సాధ్వి పలికిన పలుకొక్కటియు వినిన నాకు దివ్యజ్ఞానము గలుగుచున్నది. హా! పరమేశ్వరా! ఇట్టి పరమసాధ్వి నీ కంటికింత బరువయ్యెనా?" అని మరల మోహిని మోమును దిలకించి "మోహినీ! మాటలాడక కొంచెముతడ వుండుము. నీమాతాపితరులకు గబురంపితిని. వా రీనాటికి వచ్చుచునేయుందురు" అని యూరడించి మరల నెప్పటియట్లు విసరుచుండెను.

ఆమెకు నిద్దురపట్టునా? ఎట్టిదింత! బాధచే నామె యొడలంతయు విరచుకొనుచుండెను. "మోహనా! బ్రదుకజాల. బాధ—బాధ—ప్రాణము లెగిరిపోవుచున్నవి. అమ్మా సువర్ణమాల! తండ్రీ! విక్రమసేన! మీ వదనారవిందములు

నా కొకసారి జూపుము?" అని పలవరించి మరల మారు మాటాడక మోహనుని తొడలపైపరుండియుండెను. మోహనుడు మొదట భయమొంది మరల ధైర్యకంచుకమును దొడిగికొని యట్లే కూర్చుండియుండెను? ఆహా! ఎంతవిచారకరము!

ఆ ర వ ప్ర క ర ణ ము.

ఇంతలో నాకస్మికముగా పదుగురు గుమిగూడి చేయు రోదనధ్వని వినంబడెను. దానితోపాటు పదధ్వనియుగూడ వినబడెను. పాపము. మోహనునకంతయు నయోమయము గానుండెను ఇట్టి వీరపురుషుని హృదయమునంగూడ నిట్టితరి నాకస్మికముగ నొకవిధమగు భయము సహానభిమూర్తుల దాల్చి విజృంభింపదొడంగెను.

కొంతసేపటికి మోహినికూతాపికలకు విక్రమసేన సువర్ణమాలలు తడబడుచున్నయడుగులతో, కొట్టుకొనుచున్న గొండెలతో బోరుమనేడ్చుచు మూర్ఛితమైయున్న మోహినిచెంతకు వచ్చి "హా. మోహినీ!" యని నిలుచున్న పాటున ధరణిపైకొరగిరి. వారివెనుకనే లలనాజనము. ముందు మాలతి. ఆమెదుఃఖము వర్ణనాతీతము. ఈ దృశ్యమును గాంచుచున్న మోహనునిగుండెలు పటాపంచలైపో

యెను. మాటాడుటకైన శక్తిలేకపోయెను. చూపులయందు భయచిహ్నములు.

హా! పరమేశ్వరా! నీవెచ్చటనుంటివి! ఈభయంకర రోదనాగ్నిజ్వాలలు నామనంబును దహించుచున్నవి. ఏదీ! నీదయారసామృతము నొక్కసారిగురిపించి యీయగ్నిజ్వాలలను చల్లార్పజాలవా? ఏది నీకు కనులపండువుగానున్నదా? హా! ఆపద్బాంధవా! మేము దరమును నీకడుపునపుట్టిన బిడ్డలముగామా! ఇంత కాఠిన్యమును బూన నీకు శ్రేయస్కరమా? ఓ దీనజనసంరక్షణబిరుదాంకితా! ఈదీనులయందు దయదలచవేమి! నియెడ మే మే మపరాధమును గావించితిమి. ఓ! భక్తవత్సలా! జనార్దనా! పరమపావనా! ఏలపలుకకుంటివి? నాయందు నీకు కోపమా! (అపి కొంచెము సేపూరకొని మోహినిని తిలకించి) హా! మోహినీ! ఈనిర్భాగ్యుని కోరి వరించినందులకు నీ వేమిఫల మనుభవించితివి? నీకోరిక వ్యర్థమయ్యెనుగదా! త్రిపురసుందరీ! నే నెంతయో ఘనుడనని నీమనంబున దలంచి వరించినందుకు యీమందభాగ్యుడు నిన్ను చేపట్టి యాదరింపలేకపోయెనుగదా? సఖి! నీవేల పిలిచినను గొరితివి? కోరకున్న నీమేన ప్రాణములైన నిలచియుండునేమో! తరుణీ! ఒక్కసారి నీనయనములు విప్పి నన్ను చూడుము. అమృతములొలికెడు చిలుకపలుకులచే నాపీనుల విందొనర్పుము. నాతో నిక మనసిచ్చిమాటలా

డవా! మోహినీ! అయ్యో! అటుగాంచుము. నీమాతాపితలను గాంచుము. మోహినీ! నిన్ను జూచిన సాగరతరంగములచాటున్న దుఃఖము పొంగి పొరలిపొరలి వచ్చుచున్నది. ఆహా! ఏమి! నీసౌందర్యము- నీరూపలావణ్యములు జూచి యీహాతకుని కన్నులు పొడుచుకొనిపోయినవా? సుందరీ! నీ సుందరముఖారవిందమును చూడంజూడ నాహృదయము హిమమువలె కరగిపోవుచున్నది. (అని శిరముపైకెత్తి) ఓ! హతవిధీ! దయావిహీనా! ఈపాపనయనముల కెన్ని విపరీతములఁ గన్పరచుచున్నావు? ఓ! అష్టదిక్పాలులారా! ఓ! సూర్యచంద్రాదులారా! ఓ! తపోధనులారా! ఓ! భూమ్యాకాశములారా! ఈచతుర్దశభువనంబులయందును నావంటి మందభాగ్యుఁడుగలఁడా? (ఆలోచించి) ఆహా! ఏమిది? బేలనై వాపోవుచుంటిని విలపించుటకిది సమయమా? నేనే యధైర్యము నొందిన యీ దంపతులప్రాణములు నిల్చునా? వీరికి ధైర్యము చెప్పువారెవరు?" అని మరల మోహనుఁడు ధైర్యమవలంబించి మోహినినాడిని పరీక్షించెను. ఆహా! మోహనుని రోదనధ్వనిని వినిన నెట్టి పాషాణహృదయునకైనను జాలి పుట్టకమానదు.

ఇంతలో మూర్ఛమునింగియున్న సువర్ణమాలావిక్రమసేనులు మరల నేడ్చుచు లేచిరి. వారిదుఃఖము వర్ణనాతీతము. కుమార్తెయగు మోహినిని వర్ణించి వర్ణించి దుఃఖం

చుచుండిరి. మోహనుడు వారి నూరడింప ప్రయత్నించెను. కాని ప్రయత్నము ఫలింపలేదు. పాపము ? వారి దుఃఖసాగరవీచికాపరంపరల నడ్డగించు పుణ్యాత్ము లెవరైనను గలరా ? అటుగాంచుడు. మోహిని కదలుచున్నది ఏమేమో చెప్పుచున్నది. వినుడు. "అమ్మా ! సువర్ణమాలా ! తండ్రీ ! విక్రమసేనా ! కడసారి—మీ మోము నన్ను గాంచనిండు ?—కడసారి మీ కౌగిలి నాకిండు ? అయ్యో ! నాతల తిరుగుచున్నది. నాతలయే కాదు. భూగోలమంతయు గిరగిర తిరుగుచున్నది. ఇది పగలా ! రాత్రియా ! ఆ ! తెలిసినది. అవుగో ! పింగిళ నిశాచరుడు ఇది రాత్రియే. ఇప్పుడు నే నెచ్చటనుంటిని ? నా పర్యంకముపై నుంటినా? లేక యుద్యానవనంబందుంటినా ? (మోహనుని మోము వీక్షించి) ఇదిగో ! నేను నా ప్రభుని సన్నిధానమందే యుంటిని" అని హీనస్వరమున యేమియో బలికి, దీనముగ తలిదండ్రులవైపు జూచుచుండెను. ఆ చూపులు కఠినహృదయమును గూడ కరగించును.

దంపతులు కన్నీరు కాల్వలుగట్టున శ్లేకరీతిగ నేడ్చుచుండిరి. వారు తమ పుత్రికచెంతకుబోయి యామెకు దమ కౌగిలి నిచ్చిరి. అంత మోహిని తలిదండ్రులచుబుకంబుల బట్టుకొని, ప్రేమాలాపంబుల వారలతో నిట్లనియెను—

"అమ్మా ! ఊరడిల్లు మూరడిల్లుము. తండ్రీ ! నీవై
నను కొంచెము ధైర్యము లేదా ? ఇక మీ రెంతదుఃఖించి
నను యిదంతయు నడచినగాని నవిన్నెలవలె పరిణమించుటయే
కాక మీ దేహములకనారోగ్యము గూడ సంభవించును.
అమ్మా ! ఎప్పటికైనను నేను మీ యింట నుండవలసినదా
నను గాని మీకు దెలియదా ? తెలిసియుండియు యేల
యీలీల దుఃఖముల పాలయ్యెదరు ? జననమరణంబులు
మానవులకు సహజమేగదా ? ఇక మీరు విచారించుట పాడి
గాదు. ఒకటి రెండు రోజులు వెనుకముందుగాని సర్వజ
నులకును మరణము తథ్యమే !! నాయనా ! ప్రతిమానవు
నకును నూరేండ్లాయువు. కాని జీవుడు ముందుజేసిన పాప
పుణ్యముల బట్టి వాని జీవితము క్షీణాభివృద్ధిని బొందునను
మహాపురుషుల వాక్యము లాలింపలేదా ? ముందు నే నే
దోషకార్య మాచరించితినో దానిఫల మిప్పు డనుభవించుచు
న్నాను. ఓ తలిదండ్రులారా ! సర్వము నెఱింగియుండియు
ని ట్లజ్ఞానాబ్ధిలో మునుంగుట మీకు ధర్మమా ? మీకు నేను
హితముగ జెప్పునంతటిదాననుగాను. కాని యిట్టితరి మీకు
మీ యవివేకమును బట్టి చెప్పవలసియుండి చెప్పుచున్నాను
సౌదామినీవలె యీతుచ్ఛజీవమును శాశ్వతమని తలంచి
చరింపరాదు. అమ్మా ! తల్లి యెవరు? బిడ్డలెవరు ? ఇదంత
యు మాయగాక మరి యేమి ? వీరిని నమ్మ బని యేమున్నది?

కాన నో మాతాపితలారా! ఇక నన్ను మరచిపొండు. మోహినియను వ్యక్తి మీగర్భమున పుట్టలేదని తలంపుడు. “మాలతి యున్నదిగదా! ఆమెనే మీపుత్రికగా నెంచుకొని, నాకు మీరు గావించు సత్కారములనే యామెకొనర్చుచుండిన మీరు నా వియోగదుఃఖమునుండి గట్టెక్కగలరు” అని తలిదండ్రులకు మోహిని హితోపదేశముచేసి, మరల మాలతిని తిలకించి “సోదరీ! మాలతీ! ఇక నే నేగుచున్నాను. నీవు మాత్రము నాకు మహోపకారము చేయవలసి యున్నది” అనినంతనే మాలతి “అమ్మా! మోహినీ! నీవు విధించు కార్య మెంతకష్టమైనను శ్రమకోర్చి సాధించితీరెద” నని కండ్లనుండి యశ్రుజలంబులు ఫాలభాగముపై బడ మిక్కిలి దీనవదనయై హీనస్వరమున వాక్రుచ్చెను. “సోదరీ! మరేమియు నంత ఘనకార్యము కాదు లెమ్ము. రేపటినుండి నీవీ యంతఃపురమున రెండవమోహినివలె సంచరించుచు నాతలిదండ్రులకు గల నావియోగదుఃఖమును దీర్పవలయునని కోరుచున్నాను” అని మోహిని వేడ మాలతి వల్లెయనెను.

అంతయు నిశ్శబ్దము. ఏవిధమైనధ్వనియు వినంబడుటలేదనియే చెప్పవచ్చును. మోహినిహితోపదేశముల కాళిక్రమసేన, సువర్ణమాలలకు జ్ఞాన ముద్భవించుటచే నేడ్పులు చాలించిరి. మోహనుడట్లే మోహినిని తన తొడలపై బరుండబెట్టుకొని విసరుచు గూరుచుండెను. మోహిని

హితోపదేశమున కచ్చెరువందుచుండెను. అంత మోహిని మోహనునిమోముపై చూపుల నిగిడ్చి "మోహనా! నాకు సెలవు దయచేసెదవా? జీవింపజాల—దుర్భరము—దుర్భరము—ఘోరము—ప్రభువరా! బాధ—భరింపజాల (తల్లి దండ్రులగాంచి) నా తాపితలారా! మీ కుమార్తెను దుఃఖింపకుడు. మీరు దుఃఖించిన నా జీవము—ఘనాయాసముగ బోవునని కాదు. ధైర్యము చిక్కబట్టుడు—ఆపత్కాలమునందు ధైర్యమవలంబించువారికి నిత్యసుఖములు చేకూరును. మీరు కంట తడిబెట్టక యుండిన నేను నా ప్రభువు సన్నిధిని—నామోహనుని సన్నిధిని—నా పరమేశ్వరుని సన్నిధిని—మహాపరిమిత సంతోషముతో నాజీవముల విడచెదను" అని వారికి ధైర్యము చెప్పెను. మరల నామె తన దృష్టిని మోహనునిపై పునరు మరల్చెను.

అతడు పై కేమనవకుండ దుఃఖమును లోలోన మ్రింగుచుండెను. వానికండ్లనుండి స్రవించుచున్న దుఃఖసాగర వీచికాపరంపరలు మోహినిమోముపై వర్షించుచుండెను. అంత మోహిని తన నిజబాహువులచే నాతని కంఠసీమను కౌగిలించుకొని, యాతనివదనముపై తనవదనపద్మమ్మును జేర్చి "మోహనా! నాకడసారిముద్దిమ్ము" అని యాతని చెక్కుల ముద్దుగొని, యా కౌగిలిలోనే యామె సకలకష్ట నివారకమగు దీర్ఘసుఖనిద్రం జెందెను.

ఇంకేమున్నది ? అంతయు నైపోయినది. మోహిని కడసారి పలికిన పలుకింకను మోహనునికర్ణపుటంబుల ప్రతిధ్వని నీనుచుండెను. ఒక్కమారుగా నచ్చటనున్న యంతఃపుర కాంతలయొక్క రోదనధ్వని విజృంభించెను నింగిపై నిశాచరులు వారు జేయుచున్నరోదనధ్వని విని చేయునది లేక వెలవెలబోవుచున్నట్లుండెను మోహనుడు వారి నెంత యూరడించినను నిష్ఫలమగుచుండెను. ఊరడించినకొలది వారియేడ్పు పెచ్చుపెరుగుచుండెను ఇంతలో తెల్లవారుచున్నదని తెలుపుటకై కుక్కుటంబులు "కొక్కొరో కో" యని కూయదొడగెను. శుకపికంబులు కలకలనాదముచే నంబరవీధి నిగురుచుండెను. ఇంకను బాగుగా ప్రభాతము కాలేదు. పాప మా మోహినినిండుప్రాణ మాకాశమువెన్నెలలో కలసి లీనమైపోయెను.

ఏడవ ప్రకరణము.

తెల్లవారి రెండుజాములయ్యెను మోహిని గతించె నన్న దుఃఖవార్త యూరంతయు నలుముకొనెను. ప్రజలందరు దుఃఖసాగరమున మునిగిపోయిరి. మోహనరావొకగది యందుగల మృదుశయ్యపై బరుండెను. కాని నిద్రపోవలేదు. దీర్ఘాలోచనానిమగ్నుడై యుండెను. తనలో తానే ప్రశ్న

వైచుకొని జవాబులు చెప్పుకొనుచుండెను. " నే నెవరను ? జెప్పుడను. అటులయిన నాకు తలిదండ్రులుండవలయును గదా? వా రేమైరి? నే నొంటిగాడనై యుంటినేమి? పిన్నతనము నుండియు నే నడవిలో దిరుగాడుచుంటినా? అట్టి సమయమున నీ పుడమిఱేడు వేటకతంబున నచ్చోటికివచ్చి, నన్ను జూచి నా విలువిద్యకు సంతసించి, నన్ను తన సౌధమునకు దోడ్తెచ్చి రక్షించుచునాడా? నే నరణ్యములో బుట్టితినా? కోయవాడనా యేమి! నేను వీరియొక్క క్షత్రియుడ నని వంకబెట్టి సంచరించుచున్నాను. నేను క్షత్రియుడనే కాకూడదా? నిజముగ నేను క్షత్రియుడనే. ఒకవేళ నన్ను చిన్నప్పుడు యెవరైన హంతకులు దొంగిలించి యుండకూడదా? ఎటులైనను యిప్పటినుండియే నాతలిదండ్రు లెవరో తెలిసికొన ప్రయత్నము చేయవలయును. (కొంచెముసేపూరకొని) ఆహా! మోహినిచా ఈ సుందరపుర వాసు లందరకు నపరిమితపరితాపము గలిగించినదే! ఆమె మాతాపిత లన్నపానీయములు విసర్జించిరి. పాపము! ఉన్న యొక్క కూతురు నూడిపోయెగదా! (ఆలోచించి) మోహిని రూపలావణ్యముల చూడ రమాసుందరిని బోలియున్నది. ఒకవేళ వీ రిద్దరు నక్కచెల్లెండ్రా యేమి? ఈరాజు తన కుమార్తెను రాములాలునకు పెంచుకొనుటకై యిచ్చియుండ నేమో! అట్లు యిచ్చియుండినయెడల తన రెండవప్రాణమగు నాకు జెప్పక

దాచియుంచునా ? ఇందేదో రహస్యమున్నట్లున్నది. కాని మొదల రమామోహనులరూప మొక్కతీరుగా నేలయుండు ను ? కనుక యీ సంశయమును గూడ సాధించి తీర్చుకొన వలయును. ముందుగా విక్రమసేననే యడిగిచూచెదను” అని స్థిరపరచుకొని శయ్యపైనుండి క్రిందకుదిగి, యీ గహ్వ రమునుండి నిర్గమించి, రాజు శయ్యాగారమునకు బోవు చుండెను. ఇంతలో వాకిట్లు “ఓ ! సూర్యభగవానుడా ? నీ యూహ సరియైనదే!” అని వినంబడెను. మోహనుడు వెనుదిరిగిచూచెను. వా రెవరు ? ఉన్మాదిని. అతడామెచెం తకేగి యిట్లు ప్రశ్నింపమొదలిడెను.

మోహ—నీ వెవరవు ?

ఉన్మా— నేనా ! యాదువారమనుసంగతి నీకు తెలి యదా ?

మోహ— తెలియును ! నీపేరేమి ?

ఉన్మా—నా పేరు నాకే తెలియదు.

మోహ— నీ తలిదండ్రు లెవరు ?

ఉన్మా— నాకు తలిదండ్రులు లేరు.

మోహ—మరి నీ కెవరున్నారు ?

ఉన్మా—సూర్యభగవానుడు.

మోహ—నీవిచ్చట కెందునిమిత్తము వచ్చితివి ?

ఉన్మా—వివాహము చూచుటకు.

మోహ—ఎవరివి వాహము ?

ఉన్మా—పుష్పవరియణము.

మోహను డాశ్చర్యచకితుడాయెను. ఆత డామెమాటల యర్థమును గ్రహించెను. ఏమో యాలోచించుచుండెను. తరువాత నాతడా యున్మాదినిని మరల ప్రశ్నింపబోయెను. కాని యామె యచ్చటనుండి మాయమయ్యెను. ఆమె యెట్లు వచ్చినదియు యెట్లు పోయినదియు మోహానునకు కాపింతెనను దెలియ లేదు ఇటునటు పరికించి చూచెను. కాని యాయున్మాదిని గానుపింపలేదు. ఆయున్మాదిని యెవ్వరు ?

మోహానుడు నిద్రమసేచుని శయ్యాగారమున ప్రవేశించెను. రాజు మృదుశయ్యపై బరుండియుండెను. కండ్లవెంబడి నీరు కారుచుండెను. అతడు పుత్రికావియోగదుఃఖసంతాపమున మునింగియుండుటచే వచ్చిన మోహానుని జూడనేలేదు. మోహానుడు నిలువబడియే యుండెను "హా ! పుత్రికా ! మోహినీ ! మమ్ములవిడనాడి యెందుబోయితివి ?" అని రాజు పలవరించెను. మోహాను డామాట లాలించినతోడనే యాతనిమనస్సంతయు గలతజెందెను. వెంటనే యాతడు రాజుచెంతకుబోయి "రాజా !" యని చేతితోతట్టి లేపెను. రాజాపిలుపుతో తెలివొంది లేచికూర్చుండెను.

రాజు—మోహానా ! ఏలవచ్చితివి ?

మోహ—మీ తీరు జూడగా నేమియు బాగుగ లేదు. మీరిట్లెన్నినాళ్లు దుఃఖించియైనను మీ పుత్రికను రప్పించుకొనగలరా? లేరు. మరెందులకీ యవివేకము? సరే! మీ శోకమూరు నాతో రండు పనియున్నది.

రాజు—ఏమిపని?

మోహ—మీరు నాతో వచ్చిన జెప్పెదను.

వారిద్దరును గలసి విక్రమసేనుని యర్ధాంగియగు సువర్ణమాల శయ్యాగారమునకు బోయిరి. ఆమె యెట్లున్నది? ఎట్లుండవలయునో యట్లున్నది. మంచముపై పరుండియున్నది. ఏమేమో నిద్రలో పలవరించుచున్నది. మోహను డామె చెంతకుబోయి యామెను "అమ్మా!" యని చేతితో తట్టి లేపెను. "అమ్మా!" యని మోహనుడు సంబోధించుటచే నామె త్రుళ్ళిపడి లేచి "అమ్మా! మోహినీ! మగల నెట్లు బ్రతికివ స్తివమ్మా?" యని మోహను నాలింగనము జేసికొనెను. మోహను డామెను బుజ్జగించుచు "అమ్మా! సువర్ణమాలా! నేను నీ తనూజనగు మోహినిని కాను. మోహనరావును" అని తెలియపరచెను. ఆమె కౌగిలి వదలివైచి "మోహనా! నా ప్రభువుతో గలసి యీదినమున నా చెంతకు వచ్చితివేమి?" అని మోహనుని ప్రశ్నించెను. "అమ్మా! అటుగూరుచుండుము. (విక్రమసేనునితో) మీరుగూడ నచ్చట గూర్చుండుడు. మీతో కొలదిగ మాటలాడవలసినపని యున్నది" అని మోహను డాజ్ఞాపింప వారట్లనే గూర్చుండిరి.

మోహ—దంపతులారా! మీ రెన్నినాళ్ళు యిట్లు పవాసముతో నుందురు?

విక్ర & సువ—మా ముద్దులపట్టిని మరచిపోవునంత వరకును.

మోహ—నామాట లాలించరా?

విక్రమసేన సువర్ణమాలలు మారుమాటాడక నూరకుండిరి.

మోహ—సరే! మీరు భుజింపనియెడల నేనేనా సంపూర్తిగా భుజించి తిరుగువాడను? మీకష్టములు నేను చూడలేను. నే నెచ్చటికైన బోయెదను.

అని మోహనుడు కోపభావమున వెనుదిరిగి గుమ్మముదాటి పోబోవుచుండెను. వెంటనే యా సతీపతు లాపోవుచున్న మోహనుని రెండుకరంబులు నిద్దరు బోయి చటాలున గట్టిగ పట్టుకొనిరి.

మోహ—నన్నెందుల కాపుజేయుచున్నారు? వదలుడు.

సువ—నాయనా! మామీద నీకు కోపమా?

విక్ర—మోహనా! ఎన్నడును లేని కోపము మామీద నేడేల కలిగెను?

మోహ—నాకేమియు గోపము లేదు. నన్ను బోవనిండు.

సువ—నాయనా! నీవుకూడ మమ్మువిడచి పోయె దవా?

మోహ—మరెందులకు? మీరు భోజనము చేయరు. మీరు చేయనంతకాలము నేనుగూడ భోజనము చేయను. ఇందువలన మనకు లభించునా లెక్కులు లభించునా? కావున మీరు భుజించినరోజున నాకు కబురంపుడు నేనప్పుడు వచ్చెదను.

సువ—తండ్రీ! నీవుకూడ విడచిపోయినచో మే మొక్కత్రుటికాలమైనను జీవింపగలమా? బాబూ! సన్నే మేము నమ్మికొనియుండ నుమ్మిగులజేయు ధర్మమా?

మోహ—అమ్మా! మీరు భుజింపకుండ నుండుట ధర్మవిరుద్ధము కాదా?

సువ—బాబూ! నీవుపోవలదు మేము భుజించెద మురమ్ము.

మోహ—అట్లైన నాకును సమ్మతమే.

అంత నాముగ్గురు నొక వింతమందిరమును జేరి అచ్చట కొలదిగ భుజించిరి. మోహనుడు రాణితో "మాలతిగూడ నుపవాసముండెనా?" అని యడిగెను.

సువ—ఆమెయుగూడ నుపవాసమున్నది.

మోహ—సరియే! బాగుగ నేయున్నది.

మోహనుడు, మోహిని చెలికత్తెయగు తరళను బిలచి "నీవుపోయి మాలతి నిటకు తీసికొనిరమ్ము" అని యాజ్ఞాపింప నామె వెడలిపోయి మరల కొంతసేపటిలోనే మాలతి నచ్చటకు దోడ్కొనివచ్చెను. సువర్ణమాలా మెనుగాంచి "అమ్మా! మాలతీ! కొంచెము ఫలహారము జేయవా?" యని యడిగెను. "మీ యందరిఫలహారము లైనయెడల నే జేయుట కభ్యంతర మేమియున్న" దని సవినయముగా బలికెను. అందరిఫలహారము లయినవని తెలియుగానె మాలతి గూడ కొంచెము భుజించి సువర్ణమాలపజ్జను గూరుచుండెను.

మోహా—ఇప్పటికి నా మనసు చల్లబడినది. మీ రందరు నుపవాసముండి యెవరినుద్ధరింప దలంచితిరో కాని—

విక్ర—మోహనా! ఏమో నాకు చెప్పెదనంటివి?

మోహా—చెప్పెదరండు.

అచ్చటనుండి విక్రమసేన మోహనరాజ్ఞులు వెడలిపోయిరి.

ఎనిమిదవ ప్రకరణము.

రాజుగారి శయ్యాగారములో రాజును మోహనుడు గూర్చుండి యీ క్రిందివిధముగ సంభాషించుచుండిరి.

మోహా—రాజా! హంతకుడు దొరకినాడు.

రాజు—ఎవడు వాడు ?

మోహ—మీ మోహానిని జంపిన హంతకుడే.

రాజు—నిజముగ దొరకినాడా ? నా డెచ్చటనున్నాడు ?

మోహ—చెఱసాలయందు.

రాజు—అటులయిన నీ విచ్చటనే యుండుము. ఆ పాపిని ఖండఖండములుగ జీల్చివైచి కాకులకు, గ్రద్దలకు నెగురవైచి నా పరితాపము దీర్చుకొనెదను.

మోహ—రాజా ! శాంతింపుము. వానికి దగిన ప్రాయశ్చిత్తమైనది. పగవాడసహాయుడై యున్నప్పుడు వానిని జంపుట రాజధర్మముగాదు.

రాజు—వానిని గొన్ని చీవాట్లను పెట్టివచ్చెదను.

మోహ—ఇప్పుడెందులకు. రేపుదయమున మన మిద్దరము గలసి పోవుదము.

రాజు—సరే ! అటులయిన నీ యిష్టము.

మోహ—రాజా ! మిమ్మునొక టడిగెదను. దానికి మీరు చీకాకుపడక సదుత్తర మీయవలయు నని నాకోరిక.

రాజు—మోహనా ! నీవు నావద్ద యేప్రశ్ననైన నిరాటంకముగ నడుగవచ్చును.

మోహ—మోహినికిముందు నీకు బిడ్డలుగలిగిరా?

రాజు—నీకాసంశయ మేలజనించెను ?

మోహ—కొండొక కారణమున.

రాజు—ఆ కారణమేమియో యిప్పుడు చెప్పకూడదా ?

మోహ—ఇప్పుడు మీతో జెప్పుట నా కిష్టము లేదు.

రాజు—మరెప్పుడు జెప్పెదవు ?

మోహ—కార్యానుకూలమైనతరువాత. ముందు నా ప్రశ్నకు జవాబీయుడు ?

రాజు—మోహినికిముందు సంతానము గలిగినది.

మోహ—ఎందఱు ?

రాజు—ఒక బాలికమాత్రమే—

మోహ—(తనలో) మోహనా ! నీయూహ సరియైనదే. ఇందంతయు మాయవలె గాన్పించుచున్నది. (ప్రకాశముగా) రాజా ! ఆ బాలిక యేమైనది ?

రాజు—(విచారముతో) నాయనా ! ఏమని చెప్పుదును ? మొదటినుండియు నా యదృష్టమంతయు నిట్లే యున్నది.

మోహ—చెప్పుడు. ఆ బాలిక యేమైనది ?

రాజు—జన్మించిన సంవత్సరమున నాబాలికను తూగుటుయ్యలలో బరుండబెట్టి దాదులను గాపుంచితిమి. ఆ రాత్రి కొంతమందిహంతకులీ సౌధమునందు ప్రవేశించి, కాపున్నదాదులను హతమొనర్చి, నిదురించుచున్న యాబాలికను... ... ...

రాజిక మాటలాడజాలకపోయెను. వానికండ్లశ్రుజలపూరితములాయెను. కంఠము రుద్ధమాయెను.

మోహ—రాజా! ఆ బాలిక రూపరేఖావిలాసంబుల సూచించు ఛాయాపటముండిన దాని నొకసారి నాకు చూపింపుడు?

రాజు—నాయనా! అంతయదృష్టమా! అదియును గూడ లేదు.

మోహ—మీ యమ్మాయి నానవాలు పట్టుట కేమైన గురుతులుగలవా?

రాజు—ఉన్నవి. కుడియర చేతియందు చిన్న మచ్చ గలదు. అది ముఖ్యమైనది. ఇంకను కొన్ని గలవు. అవన్నియు కాగితముపై వ్రాసి పెట్టెలో నుంచితిని.

మోహ—ఒక్కమారు నాకవి జూపింతురా?

రాజు—అదిగో! ఆ కనబడుచున్న పెట్టెయందేయున్నది. తాళములిగో. కాని యవన్నియు నిప్పు డెందులకు?

మోహ—అత్యవసరమైనపని యున్నది.

మోహనుడు తాళములను పుచ్చుకొని పేటికను దెరచెను. అందేమున్నవి? కొన్ని ఛాయాపటము లున్నవి. మరి కొన్ని కాగితములున్నవి. మోహనుడు బాలికయానవాళ్ళు గల కాగితమును బయటకుదీసి చదువుకొనెను. కాని యందుగల గుర్తులేమియు వానికి రుచించినవి కావు. అరచేతిమీద

మచ్ఛయను గుర్తునే యాత డాధారముగా గొని యా కాగి తమును తన జేబునం దిడుకొ నెను తరువాత నాత డాపెట్టె లోనున్న ఛాయాపటముల జూడసాగెను. మొదటిది—విక్ర మసేనుడు; రెండవది—సువర్ణమాల ; మూడవది--మోహిని నాల్గవది—అపరిచితుడు. కాని రాజు. మోహనుడాపట మును బాగుగ పరిశీలింప నారంభించెను. ఆశ్చర్యనిమగ్నుడగు చుండెను. అతడు "రహస్యమంతయు నగాధమై పోవుచున్నది. మా యనుమితి మీరుచున్నది. ఈపటమునందున్న పురుషుడు నిక్కముగా రామలాలునే పోలియున్నాడు. నిజముగ నీతడు రామలాలేనా ? ఎట్లగును. రామలాలు వర్తకుడు. ఈపట మున నున్న పురుషుడు రాజు. మనుజుని పోలిక మనుజు లుం దురు వీనిని రామలాలని నమ్మబని యేమున్నది? కాని రూపుమాత్రము రామలాలుదే. సరే! యీత డెవరైనదియు రాజు నడిగిన తెలియును" అని మోహను డాచిత్రఫలకమును రాజునకు జూపించెను.

మోహ—రాజా! ఈ చిత్రఫలకమందుండిన యీ రాజెవ్వరు ?

రాజు—నాయనా! పూర్వగాథ లన్నియు బయట పెట్టుచున్నావా ?

మోహ—మరేమియును భయములేదు. ఈ రాజె వ్వరు ?

రాజు—యువరాజు.

మోహ—అనగా ? నా కర్థముకాలేదు.

రాజు—నా సహోదరుని ఛాయాపటము.

మోహ—(తత్తరముతో)మీకు సహోదరుడుండెనా? అత డెచ్చటనున్నాడు ?

రాజు—ఎచ్చటికో బోయినాడు.

మోహ—ఎట్లు ? నవి స్తరముగ దెలుపుడు ?

రాజు—తెలుపుట కేమున్నది ? నాతో జగడమాడి వెడలిపోయినాడు.

మోహ—అతని నామధేయమేమి ?

రాజు—జయసేనుడు.

మోహ—అతని యర్ధాంగి నామధేయ మేమి ?

రాజు—చంద్రవదన.

మోహ—ఆమె ఛాయాపట మిచ్చటనున్నదా ?

రాజు—ఆపేటికలో రెండవయరయం దున్నది.

మోహనుడు రెండవయరనుగూడ దెరచి దానియందున్న ఛాయాపటమును బయటకుదీసి చూచెను. ఏమైనది ? రహస్యమంతయు బయటబడినది. ఆఛాయాపటమునందున్న స్త్రీమూర్తి రాములాలుగారి గృహిణియగు సరళను బోలియున్నది.

మోహ—రాజా! ఈ రెండు ఛాయాపటములను నా వద్దనుండనిండు. వీనితో కొంచెగ పనియున్నది. మీరు మాత్రము నన్నాపనేమని యిప్పుడు ప్రశ్నింపవలదు.

రా జంగీకారసూచకముగా తలనూచెను. మోహనుడు మరల పెట్టెలోనున్న కాగితముల నన్నియు పరిశీలించుచుండెను. అందొక కాగితమును విప్పిచూచెను. వెంటనే స్తంభితుడాయెను. ఆశ్చర్యనిమగ్నుడయ్యెను. "ఆహా! ఈవిక్రమసేనుని యొద్ద చాల రహస్యములున్నవే!" అని యాతడా కాగితమును తనలో చదువుకొనెను. దానియం దిట్లున్నది.

"విక్రమసేనమహారాజా! మీ పాదపద్మములసన్నిధికి :—

ఈదినమున మాతండ్రిగారు నన్నితరదేశములకు దీసికొనిపోవుచున్నారు. కాన నాయందు కృపామతి నూహించి వారమురోజులు సెలవుదయచేయగోరుచున్నాను.

ఇట్లు,

మీ వినయవిధేయుడు,

శ్యామలరావు."

"హంతకుడే రాజుయొద్ద కొలువుండెనా? ఆహా! ఏమి వాని ధైర్యసాహసములు!" అని యనుకొని మోహనుడు రాజువైపునకు దిరిగి "రాజా! ఈయుత్తరమును పరీక్షింపుడు" అని యాయుత్తరమును రాజున కిచ్చెను. రాజు దానిని చదువుకొనెను.

రాజు—ఇప్పుడు దీనితో మనకేమిపని ?

మోహ—శ్యామలరా విప్పుడు మీయొద్ద పనిచేయుచున్నాడా ?

రాజు—లేదు

మోహ—ఏమి ?

రాజు—పదువాలుగేండ్లక్రిందటనే మానివేసి పోయినాడు.

మోహ—మీవద్దనున్నప్పుడాతనినడవడిక యెట్లుండెను ?

రాజు—అప్పటికి వాడు చాల పిన్నవయస్కుడు.

మోహ—వయస్సెంతయుండును ?

రాజు—ఆరేండ్లో యేడేండ్లో యుండును.

మోహ—రాజా ! ఆ పిన్నవయస్కుడే యిప్పుడు మనకు భయంకరకృత్యముల జూపుచున్న మాయదొంగ.

రాజు—(కంగారుతో) వాడేనా ? మోహనా ! వాడేనా ?

మోహ—అందుకు సందేహమా ?

రాజు—ఆహా! పామునకే పాలుపోసితిని.

మోహ—రాజా ! అయినదేదో యయినది కానున్నది కాకమానదు. ఇప్పుడు విచారించిన లాభము లేదు. ఇక వానిని బట్టవలయును.

రాజు—వానిని బట్టుటెందులకు ?

మోహ—రమాసుందరికొరకు అందువలన మీకును లాభమే.

రాజు—మోహనా ! నాకేమిలాభము ?

మోహ—తత్తరపడకుము. లాభమంతయునుమీదే.

రాజు—అదేదో నాకుజెప్పవా ?

మోహ—క్షమింపుము. ఇప్పుడు నేను చెప్పదలచుకొనలేదు.

రాజు—ఏమో ! నీమాటలన్నియు నాకు వింతగొల్పుచున్నవి.

మోహ—నామాట లేగాదు. సర్వమును వింతయే !

రాజు—మోహనా ! ఎప్పుడడిగినను "యిప్పుడు చెప్ప" నందు వేమి ?

మోహ—అంతయు నొక్కమారే తెలిసికొనుటకు.

రాజు—సరే ! నీయిష్టము—

మోహ—నాకు సెలవుదయసేయుము. పనియున్నది.

రాజందులకు సమ్మతింప మోహనుడు తన యిచ్ఛారీతి నెచ్చటకో బోయెను.

—

తొమ్మిదవ ప్రకరణము.

మధ్యాహ్నము రెండుగంటలాయెను. ప్రభాకరుని ప్రచండకిరణములు ధరణిపై బడి జగజ్జేగీయమానముగ ప్రకాశించుచుండెను. మోహనుడు విక్రమసేనుని ప్రధానమంత్రియగు జయవర్మగారి గృహాభిముఖుడై పోవుచుండెను. పోవునప్పుడాతడు మాటిమాటికిని తలపంకించుచుండెను. చేతఛాయాపటమును పలుమారు చూచుకొనుచుండెను. మరలనాతడాలోచనానిమగ్నుడగుచుండెను నడకమాత్రము మానలేదు. కొంతసేపటికాతడు జయవర్మగారిగృహమునొద్దకు బోయెను. ఏలకోకాని యాగృహము తలుపులన్నియు బంధింపబడియుండెను. గుమ్మమువద్ద నిద్దరు యువకులు కూర్చుండి గుసగుసలాడుకొనుచుండిరి. మోహనుని గాంచగనే వారు లేచి నిలువబడి "అయ్యా! మీరెవరు?" అని ప్రశ్నించిరి.

మోహ—నా పేరు మోహనరావు. జయవర్మగారింటియందున్నారా?

ఒక—ఉన్నారు ఇంటివారందరును విచారకరముగానున్నారు.

మోహ—కారణము?

రెం—రాత్రి యెవరో దొంగలుప్రవేశించి వారి యొ మూల్యవస్తువొకదానిని తస్కరించిరట. అందువలన విచారముగా నున్నారు.

మోహను డాశ్చర్యము నొందలేదు. దొంగ లెవరాయని తనలో ప్రశ్నించుకొనలేదు. కాని తనలో తాను నవ్వుకొనెను. ఆతడు వారిని తలుపుతెరువ నాజ్ఞాపింప తలుపు దెరచిరి. మోహనుడు తనయొద్దనున్న పటమును కోటునందు గుప్తపరచి లోనికిబోయెను. అచ్చట నంతయు నిశ్శబ్దమై యుండెను. తలుపు లన్నియు తెరచియే యుండెను. ఎవ్విధమైనసవ్వడియును లేదు. ఆతడు నిర్ఘాంతపడిపోయెను. ఏమియును దోచుటలేదు. నిలుచున్నచోటనే శిలాప్రతిమవలె నిలువబడియుండెను. నలుకెలంకుల గలయజూచెను. అతనికేమియు దృగ్గోచరము కాలేదు. తలుపులన్నియు తెరచియుండుటచేత విస్మయమనస్కుడై చరచరలోనికిబోయెను. వెంటనే భయవిహ్వలుడాయెను. అతడు రెండడుగులు వెనుకకువైచి నిలువబడిపోయెను.

ఆ గదియందు నలుగురు నాలుగు మంచములపై బంధింపబడియుండిరి. వారిలో యిద్దరు మగవారును, యిద్దరు యాడువారు నుండిరి. వారికి నిజముగా మతి లేదనియే చెప్పవచ్చును. పాపము మోహను డాభయంకరదృశ్యమును గాంచి నిర్విణ్ణుడాయెను. అతడు నలుగురియొద్దకు బోయి

వారి ముక్కులపై జేయివైచి, శ్వాసయాడుచున్నదో లేదో యనిచూచెను. శ్వాస యాడుచునేయుండెను. ఇంకను వారు సజీవులై యుండిరని యాతడు గ్రహించెను. తోడనే యాతడు తన జేబునుండి యదొకవిధమగు పసరుసీసాను బయటకు దీసి వారలకు వాసనచూపెను. వారి కట్లను విదల్చెను. కాని యింకను వారికి తెలివి గలుగలేదు.

మోహనుడు ప్రక్కనున్న సోఫాయందు గూర్చుండెను. ఈదారుణకృత్యమున కెవరొడిగట్టిరా యని చింతించుచు గూరుచుండెను. స్త్రీలిద్దరిలో పిన్నవయసుగలది జగదీశునిభార్యయని యాతడు తెలుసుకొనెను. ఆమె మిక్కిలి సుకుమారగాత్రి—పద్మవిశాలనేత్రి—పసిండిచాయచే వెలుగొందు యామె మృదుశరీరము త్రాళ్లచే బంధించుటచే మెత్రనై కందియుండెను. ఆమెను ఆయింటి ధనలక్ష్మియే వచ్చి యాశయ్యపై నిదురించుచున్నట్లాతనికి దోచెను.

మోహను డట్లేగూర్చుండియుండెను. అతని యాలోచనలకంతము గానరాకుండెను. అతడేమియు జూచుటలేదు. శిరముమాత్రము పైకెత్తి యుండెను. ఇంతలో జగదీశుని యర్ధాంగి శయ్యపైనుండి నెమ్మదిగ క్రిందికిదిగి వెర్రిచూపుల జూచుచుండెను. ఆమెకింకను మత్తు బాగుగా వదలలేదనియే చెప్పవచ్చును.

మనస్సు మనసులోలేదు. ఆమె యడుగులలో సడుగు లిడుచువచ్చి మోహానుని వెనుక నిలుచుండెను. ఆత డామెను చూడలేదు. ఆమె మోహానునిభుజములపై తనరెండుచేతులను వెచి "నాథా! హంతకుడు వెళ్ళిపోయినాడా?" అని హీనస్వరమున ప్రశ్నించెను ఆ స్వరమునందు భయముకూడ పొడకట్టుచుండెను.

ఆ పిలుపునకు మోహాను డదరిపడెను అతని చింతా సూత్రము విచ్ఛిన్నమాయెను. వెనుదిరిగి చూచెను. "ఎవరు వార"ని తనలో ప్రశ్నించుకొని "జగదీశునిభార్యయే" యని జవాబుచెప్పుకొనెను. సోఫాపైనుండి లేచి నిలువబడెను.

మోహా—అమ్మా! నేను నీప్రాణప్రియుడగు జగదీశమహాశయునిగాను. విక్రమసేనమహారాజుయొక్క మొదటిసైన్యాధిపతిని.

యువ—ఏమీ! మీరు నాతో పరిహాసములాడుట కిదిసమయమా?

మోహా—అమ్మా! నేను నిజముగా జగదీశునికాను. అదుగో! ఆత డామంచముపై మత్తుచే పరుండి యున్నాడు. పిచ్చిభ్రమలు చెందకుము. (తనలో) ఈమె కింకను మత్తు వదలనట్లున్నది.

ఆయువతి మత్తుమందుచే మైమరచి మంచముపై పరుండియున్న జగదీశునిమోము పరికించెను. మరల మోహానుని

చెంతకువచ్చి యాతని మోమునుగూడ బాగుగా పరికించెను. వెంటనే యామె యాశ్చర్యమానసురాలయ్యెను. మోహనునికి పదియడుగులదూరములో నిలువబడి యామె "ఆహా! ఈ యిద్దరిలో నానాథుడెవరు? సోఫాపై గూర్చున్న యువకుడా? లేక శయ్యపై పరుండియున్న యువకుడా? వీ రిద్దరిరూపరేఖావిలాసంబు లొక్కమాదిరిగా నున్నవి. మరియును సమానవయస్కులు. ఈయువకుని మాటలవలన మంచముపై నున్న సుందరుడే నా భర్తయని తెలియుచున్నది. ఇతడు విక్రమసేనసైన్యాధిపతియగు మోహనరావా? హర! హర! నా నాథుడనుకొని యీమోహనుని "నాథా" యని పిలిచితినే; నే నెంత మూర్ఖురాలను—ఎంత మందమతిని— ఆహా! ఎంత యకార్యం బాచరించితిని. (ఆలోచించి) జరిగినదేమో జరిగిపోయినది. అందునిమిత్త మాతని నే క్షమార్పణ కోరెదను" అని యా యువతి మోహనుని చెంతకు బోయి. యాతని కెదురుగా మోకాళ్ళపై గూర్చొని, పాదంబులను బట్టుకొని, భూమిపై తనమోకాళ్ల బరపి మృదుమధురస్వరంబున "సోదరా? నేను నీయెడ గావించిన యపరాధమునకు క్షమార్పణ గోరుచున్నాను" అని మోహనుని వేడుకొనెను. మోహను డామెను లేవనెత్తి "సోదరీ! నీవు నా యెడల నేమియపరాధమును గావించితివమ్మా!" యని నవినయముగ బలికెను.

యువ—సోదరా! నా తప్పు క్షమించితిననుము.

మోహ—క్షమించితిని.

పదియవ ప్రకరణము.

కొంతవడి నా ముప్పురును గూడ లేచి గూర్చుండిరి. భయముచే వారు మోహానునిదెస నదేవిధమున జూచుచుండిరి. జయవర్మగారి గృహిణియగు ప్రభావతి తన కోడలిని జూచి "అమ్మా! వసంతసేనా? ఆయువకు డెవరమ్మా?" యని ప్రశ్నించెను.

వసం—అత్తా! ఇంకెవరు? మాన కష్టములను గట్టెక్కించవచ్చిన మనపాలిటి కల్పతరువు. డితెక్కివు మోహాన రావు.

వసంతసేన తన యత్తగారిని వెంటబెట్టుకొని లోనికి బోయెను. తరువాత నా ముప్పురుపురుషులకు నీ క్రిందివిధముగ సంభాషణ జరిగెను.

మోహ—జయవర్మగారూ! నే నిచ్చటకు రానియెడల మీ రందరు బలవన్మరణ మొందవలసినవారే. మీర లిటుల బంధితులై పడియుండిరి?

పాపము జయవర్మగారికి భయముచే కాలుచేతులు కంపించిపోవుచుండెను. మోము కళావిహీనమై నల్లబడిపోయెను. మోహానునిపై ప్రసరింపజేసిన యాతనిదృష్టులు

చలించుటలేదు. ఆ చూపులయందు భయచిహ్నములు చూపట్టుచుండెను.

మోహనుడాచర్యనంతయు బాగుగ గమనించుచునే యుండెను. కొంతసేపటికి జయవర్మ మిక్కిలి ప్రయాసతో కొంచెము ధైర్యము దెచ్చుకొనెను.

జయ—మహాశయా! క్షమింపుము. నన్నిపుడేమియు ప్రశ్నింపవలదు. ఏలకో కాని నాతల తిరుగుచున్నది. ఏమియు నావగింజంతయైనను చెప్పజాలను. వలయునెడ నాకుమారుని ప్రశ్నింపుము. సర్వమును విశదముకాగలదు. (జగదీశుని జూచి) అబ్బాయీ! ఇప్పటికైనను నామాట లాలించి మన గుట్టంతయు నీ మహాత్మునకెఱింగింపుము. శుభముచేకూరును. కొంచెమైనను దాచవలదుసుమా?

ఆ యమాత్యుడట్లె చెంపను చేయిజేర్చుకొని దీర్ఘాలోచనానిమగ్నుడాయెను. జగదీశుడు తండ్రిమాటకు మొదట భయమొందసాగెను. జయవర్మగారి మాటలయర్థమును మోహనుడు గ్రహింపజాలక శిరముపైకెత్తియాలోచన సభిన యించెను. లెక్కలేనియూహలాతని చుట్టుముట్టెను. కాని యందొక్కటియైనను నిలచి యాతని మనస్సునకు శాంతి నిచ్చినదికాదు.

మోహ—జగదీశమహాశయా! మిమ్ముల మీతండ్రిగారేదియో యాజ్ఞాపించినారు. నాయందు దయయుంచి యించుక సెలవీయ గోరుచున్నాను.

జగ—బాబూ! హంతకుల భయంకరకృత్యములకు తాళజాలకున్నారము. ఘడియఘడియ గండమే! అంతయు నెందులకు ముఖ్యమైనసంగతి వినుడు. రాత్రి మాయింట దొంగలుపడి మాయమూల్యవస్తు వొకదానిని తస్కరించుకొని పోయినారని మేమందరమును విచారముతోనుండగా "గోరుచుట్టుపై రోకటిపోటు" న్నట్లు మరల హంతకులుప్రవేశించి మాకీబహుమతి నొసంగి వెడలిపోయినారు. మోహనా! ఇంకేమున్నది? మాయవస్థ యిట్లున్నది

మోహ—సరే! జగదీశ్! నిన్నిపుడు కొలదిగ ప్రశ్నింపవలసియున్నది. సరియైనజవాబిచ్చెదవా?

జగ—నాకు దెలియునంతవరకును—

మోహ—ఇప్పుడు నీవు నాతో రాత్రి మీయింట దొంగలు పడిరని చెప్పితివిగాదా?

జగ—చెప్పితిని, నిజమే.

మోహ—అమూల్యవస్తు వొకటి పోయినదనికూడ చెప్పితివి.

జగ—ఔను. నేనుమాత్రము లేదంటినా?

మోహ—అమూల్యవస్తు వంటిరిగదా? అనగా నేమియో నాకు దెలియ లేదు.

జగ—దానినామముతో మీకేమిపని?

మోహ—కాలలసినంత పని యున్నది. దానిని యత్నించి పట్టుకొనుటకు.

జగ—ఛాయాపటము.

మోహనుని యానంద మపరిమితమయ్యెను. అతని కష్టములు గట్టెక్కు—కాల మాసన్న మగుచుండెను. అతని ప్రయత్నము లన్నియు ఫలించుచుండెను. "వీరి యమూల్యవస్తువు ఛాయాపటమట! వీరి కదియమూల్యవస్తు వెట్లయినది? పటములోనున్న ప్రతిమ రమాసుందరియే యైన వీరికది యమూల్యవస్తువే యగును. ఎందువలనన, వీరు చిన్నతనము ననున్న రమాసుందరిని దొంగిలించి రామలాలునకు పెంపకమున కిచ్చియుండిరి. ఆయువతిఛాయాపటము వీరియొద్ద నుంచుకొనిరి కాబోలును. ఆపటము యితరుల కంటబడిన వీరికి ప్రమాదము వచ్చును. అందువలన వీరికి రమాసుందరి ఛాయాపటము యమూల్యవస్తువైనది. పాపము! దానినెవరో దొంగిలించిరి. ఎవరోయననేమి? నేనే. (ఆలోచించి) నాయొద్దనున్న ఛాయాపట మెవరిది? రమాసుందరిదా? లేక మోహినిదా? ఇది మోహిని ఛాయాపటమేయైనచో వీరి కమూల్యవస్తు వెట్లగును? పటముపోయినను వీరు భయరహితులై యుండవలసినదే! ఇది మోహినిఛాయాపటము గాదు. మఱియొకటికిని గాదు. ఇది రమాసుందరి ఛాయాపటమే! రహస్యమంతయు నీజగదీశుడు కప్పిపుచ్చుచున్నాడు.

అని పరిపరివిధముల చింతించి మరల మోహనుడు సంభాషణ కుపక్రమించెను.

మోహ—ఛాయాపటమా ? ఎవరిది ?

జగ—ఏమో ! నాకు దెలియదు.

మోహ—పటమును చూచిన చెప్పగలవా ?

జగ—ఉన్న యెడలగదా ! చెప్పుటకు.

మోహ—సరే ! అటులయిన పటమును చూపెద నుందుము.

మోహనుడు జేబునందున్న ఛాయాపటమును బయటకుదీసిదానిని జగదీశుని చేతియందిడెను. దానిని చూచుటతోడనే జగదీశుడు భయభ్రాంతుడాయెను. మోము వెలవెలబోయెను. జగమెల్ల నాతనికి కారుచీకటులు గ్రమ్మినట్లుండెను. తదేకదృష్టితో నాతడాపటమును దిలకించుచుండెను. మాట లేదు.

మోహ—ఆఛాయాపట మెవరిది ?

ఇంతవరకును పరధ్యానముగా గూర్చున్న జయవర్మగారు "ఛాయాపట" మని వినంబడుటతోడనే త్రుళ్ళిపడిలేచి "బాబూ! ఏదీ! ఏదీ ! ఛాయాపటమేదీ ?" అని తత్తరపడసాగెను. వెంటనే మోహనుడాపటమును జగదీశునివద్దనుంచి తీసికొని దానిని జయవర్మగారికిచూపించెను. బాబూ! ఇదే, ఇదే. ఈపటమే. "మోహనా ! ఇదెట్లువచ్చినది ?" అని ప్రశ్నించెను.

జగ—మహాశయా ! ఇది మీకెట్లులభించినది ?

మోహ—తరువాత చెప్పెదను. కాని యీ ఛాయా పటమెవ్వరిది ?

జగదీశుడు కొంతతడ వాలోచించెను. ఎట్లయినను చెప్పక తప్పదు. ఇది మోహాని ఛాయాపటము.

మోహ—నమ్మబని లేదు.

జగ—ఏమి ?

మోహ—ఏమా ? కాదుగనుక. తెలిసినదా ?

జగ—మీరు నమ్ముడు. నమ్మకపోండు. దానివలన మా కేమినష్టము ? ఇది నిక్కముగా మోహిని ఛాయాపట ము. మరియును నా యమూల్యఛాయాటపము.

మో—ఎవరిదో నిజముదెలుపుడు. ఏలవ్యర్థాగా కష్ట ముల పాలయ్యెదరు ? ఇది మోహినిఛాయాపటముగాదు. ముమ్మాటికిని గాదు.

జగ—బాబూ! ఇది నిక్కముగా మోహినిఛాయా పటమే.

మోహ—దానిమాటకేమిగాని నేను మిమ్ము కొన్ని ప్రశ్నలవైచెదను. వానికి త్వరితముగా జవా బిచ్చుచుండవల యును.

జగ—సాధ్యమైనంతవరకు—

మోహ—నీవువిక్రమసేనునితో యిచ్ఛాలీలముచ్చటింతువా ?

జగ—ఆ ! ముచ్చటింపకేమి ?

మోహ—మోహినితో నీ వెప్పుడైనను మాటలాడితివా ?

జగ—పెక్కుసారులు మాటలాడితిని.

మోహ—అట్టిసమయమున విక్రమసేనుడుండిన ?

జగ—ఉన్నప్పుడుకూడాను—

మోహ—రాజనిన నీకు భయముండెడిదా ?

జగ—లేదు.

మోహ—అట్లయిన నిజముచెప్పుము. నీకు రాజనిన భయములేనిచో, మోహినిఛాయాపటమును చోరుతెత్తుకొనిపోయిరిగదా ? మీ కిప్పుడు భయమేలగలిగెను ? అది మీ కమూల్యవస్తు వెట్లయినది ?

జగదీశుడు మరి మాటలాడజాలకపోయెను. ఏమిచెప్పుటకును తోచుటలేదు. తన రహస్యమంతయు మోహానునకు తెలిసిపోయెనని తలంచెను. ఇంక దాచుటవలన లాభము లేదని స్థిరపరచుకొనెను. ఇంతలో సేవకు డొక లేఖను పట్టుకొని ద్వారమువద్ద వేచియుండుటను మోహానుడు గాంచి యా లేఖనందుకొని దానిని తనలో చదువుకొనెను. దానియం దిట్లున్నది.

"శ్రీరాజా విక్రమసేన ప్రధానమంత్రియగు
జయవర్మగారి సన్నిధికి—

మీ యాజ్ఞాప్రకారము చెట్టులనక, పుట్టలనక, రాళ్ళు రప్పలనక, రాత్రింబవళ్ళనక, అడవులు, కొండలు, మడువులు సమస్తమును తిరిగి తిరిగి వెదకి వేసారితిమి గాని మీరు చెప్పినయానవాళ్ళు మొదటిది-దక్షిణహస్తము చిటికెనవ్రేలి గోరు సింధూరవర్ణముదాల్చియుండుట. రెండవది—వీపుపై కుడిపార్శ్వమున నొక్కచోటుననే మూడు పుట్టుమచ్చలున్న మీ కుమారు డెచ్చటను గానరాలేదు.

ఇట్లు
నీ ప్రియమిత్రుడు
నారాయణదేవ్"

ఆ యుత్తరము మోహనరావున కర్థముగాలేదు. కాని దానియందు లిఖించియున్న యానవాళ్ళుమాత్ర మాతనికి సరిపోయెను.

మోహ—జయవర్మగారూ! ఇవి మీ కుమారుని యానవాళ్ళా?

జయ—ఔను! నాయనా! నా రెండవకుమారుని యర్ధరాత్రమున దొంగ లెత్తుకపోయినారు. అప్పటికి వాడు రెండేండ్లపిల్లవాడు. ఇప్పుడాబాలుని వెదకించుచుంటిని. కాని లాభము గానుపించుట లేదు.

మోహను డాలోచనానిమగ్ను డయ్యెను. "నా తలిదండ్రులు జయవర్మ ప్రభావతులే యనుటకు సందియము లేదు. ఈ లేఖయందు చెప్పిబడిన రెండుయానవాళ్ళును నాకు సరిపోయినవి" అని యాతడు తలంచెను.

మోహ—జయవర్మగారూ! మీ కుమారుని చోరులు తస్కరించి యిప్పటి కెన్నిసంవత్సరము లైనవి?

జయ—రమారమి—పదునెనిమిదిసంవత్సరములు.

మోహానునికి కండ్లజల మూగినదికాదు. అతడు జయవర్మను మతిచలించినవానివలె చూచుచుండెను. జయవర్మ కూడ మోహనుని తదేకదృష్టితో జూచుచుండి మరల నాతని దక్షిణహస్తము చిటికెనవ్రేలి గోరును పరీక్షించెను. అదెట్లున్నది? సింధూరవర్ణము దాల్చియున్నది. ఇద్దరు నా చూపులతో నెమ్మదిగ లేచి నిలువబడిరి. కాని వారికాళ్ళు కంపించి పోవుచుండెను. ఈదృశ్యమును గాంచుచున్న జగదీశుడు నివ్వెరపడెను. అతడుగూడ లేచి నిలువబడెను.

జయ—(మితిలేని దుఃఖముతో) కుమారా! మోహనా!

మోహ—(నిండుదుఃఖముతో) తండ్రీ! జయవర్మా!

ఇరువురును నొక్కమారుగా కౌగిలించుకొనిరి. వారెంతకాల మట్లుండిరో వారికే దెలియలేదు. తండ్రీకొమరుల చిరకాల సందర్శనానందమును వర్ణింప తరముగాదు. వారిద్ద

రును కన్నుల నీరు పెట్టికొనిరి. మరల సోదరు లిరువురును మహానందముతో నొండొరుల కౌఁగిలించుకొనిరి. అదియే వారికి బ్రహ్మానందము—స్వర్గతుల్యము—పరమానందము. ఇంతలో లోనుండి ప్రభావతీ వసంతసేన లచ్చటికివచ్చిరి. మోహనుడు తన రెండవకుమారుడని తెలియగనే ప్రభావతి “పెన్నిధిగన్న పేద” చందమున నాతని గాఢాలింగనముజేసి “కుమారా! మోహనా! ఇన్నినాళ్ళకు నీకు మాపై దయగలిగెనా?” యని పలుకుచు బోరుమ నేడువసాగెను. కొంతసేపటికి మోహను డామె నూరడించెను.

వసంతసేన యేమిచేయుచున్నది ? ఆమె సోఫాపైఁ గూరుచుండి మోహనునివైపు దీనముఖియై చూచుచుండెను. నయనములనుండి యశ్రుబిందువులు ధరణిపై బొటబొట రాలుచుండెను. అందువలన నామెఫాలభాగమంతయు దడిసిపోయెను. మోహను డామె దుఃఖించుటగాంచి చెంతకేగి రుమాలుతో నామె యశ్రుబిందువులను దుడుచుచు “అమ్మా ! వసంతసేనా ! విలపించుచుంటివా? వలదు. వలదు. విలపింపవలదు. ఇక మన కష్టములన్నియు గట్టెక్కెనని తలంపుము” అని కండ్లవెంబడి సంతోషబాష్పములను క్రిందకు వదలుచు నామె నోదార్చెను. వారందరు కొంతసేపటి కూరకుండి తమతమ కష్టసుఖముల జెప్పుకొనుచుండిరి.

పదునొకండవ ప్రకరణము.

ఈ దినమే సుదినము. మోహనుడు జయవర్మగారి కుమారుడైనాడు. తలిదండ్రులు లేనికొరత మోహనునికి వదలిపోయెను. మాతాపితలు దొరకిరి. ఇక నాతని కేమికొరత? ఉన్నది. అది తన ప్రాణసమానమగు యమూల్యవస్తువు రమాసుందరి?

వారు కష్టసుఖములు చెప్పుకొనడమైనది. మోహనుడు తనయన్నయగు జగదీశునిజూచి "అన్నా! ఇప్పుడైన నీ ఛాయాపటమెవ్వరిదో తెలియజెప్పుము? చెప్పిన యెడల మన కష్టములన్నియు గట్టెక్కును. ఇక నీ వాలోచింపబని లేదు. త్వరగ జెప్పుము?" అని వినయముగా బలికెను. అప్పుడాగదియందు ప్రభావతీ వసంతసేనలు లేరు. జగదీశుడు తమ్మునితో "తమ్ముడా! చెప్పెదకాని యీసంగతి రాజునకు దెలిసినయెడల మనకేమి కీడుమూడునో యని శంకించుచుంటిని" అనెను.

మోహ—అన్నా! నేనున్నంతకాలము నీవు రాజునకెంతమాత్రమును భయపడనక్కఱలేదు.

జగ—ఇక దాచనేల? ఇది రమాసుందరి ఛాయాపటమే. అవునుగాని ఇది నీ కెట్లు లభించినది?

మోహ—అగ్రజా! ఇది నేను రాత్రి మనయింటనే దొంగిలించితిని. అట్లు దొంగిలించుటకు కొన్నికారణములు గలవు. అవి తరువాత జెప్పెదను లెమ్ము.

జగదీశుడు మోహానుని ధైర్యసాహసలీలల కచ్చెరు వొందెను.

జయ—నాయనా! నీవేనా పటమును దొంగిలించితివి?

మోహ—తండ్రీ! నేనే. అగ్రజా! ముందుకథ కానిమ్ము.

జగ—తమ్ముడా! రమాసుందరి రెండేండ్ల బాలికగా నున్నప్పుడు నే నామె రూపురేఖావిలాసంబుల జూచి యోర్వలేక యొకనాటిరేయి యాపసిపాపను దొంగిలింప తలంపుతో కోటయందు ప్రవేశించితిని. బాలికయొద్ద గావున్న దాదులకు మత్తుమందు వాసనచూపి యెవరును చూచుటలేదని యాబిడ్డనెత్తుకొని వచ్చుచుంటిని. అకస్మాత్తుగా నొకయువకుడు భూతమువలె నాకెదుట ప్రత్యక్షమైనాడు. వెంటనే నాకు నిలువున ప్రాణము లెగిరిపోయినట్లయ్యెను. తరువాత వానికిని నాకును కొంతవరకు సంభాషణ జరిగినది. ఆ సంభషణయం దొడంబడికలైనవి.

మోహ—ఆయువకు డెవ్వరు?

జగ—శ్యామలరావు—మాయదొంగ-పిశాచి—రాక్షసుడు.

మోహ—అన్నా! వాడు శ్యామలరావు కాడు. అది వాని మారుపేరు. తరువాత?

జగ—తరువాత నా పసిపాపను నాయొద్ద నుంచు కొనిన ముప్పు వాటిల్లునని తలంచి, పైయూరనున్న రామ లాలను నొక వర్తకున కిచ్చితిని. కొంతకాలమున కారామ లాలు గూడ సుందరపురమునకువచ్చి కాపురముచేయ మొద లిడెను. ఇట్లుండ శ్యామలరావు మాటమాటికి మా యింటికి వచ్చి "రమాసుందరిని నాకు వివాహము చేసెదవా? లేక నీసంగతంతయు విక్రమసేనున కెఱుంగజేయమందువా?" యని నన్ను భయపెట్టుచుండెను. ఆ హంతకు డొచ్చినపుడెల్ల వా నికికొంత ధనమిచ్చి పంపివేయుచుంటిని. ముఖ్యముగా నేను రమాసుందరిని పెండ్లియాడుతలంపుతో నామెను తస్కరిం చితిని.

మోహ—పటముసంగతి జెప్పుము?

జగ—ఆ ఛాయాపటమును మిక్కిలి రహస్యముగా తీయించితిమి. రాత్రి దాని నెవరో దొంగిలించిరని మేము మితిలేని పరితాపమును నొందుచుండగా హంతకుడు వచ్చేసి మాతో "మన మందరమును గుమిగూడి మోహనరావును తుదముట్టింత" మని చెప్పెను. అందులకు మే మం గీకరించనందుల కాతడు మాపై కోపమునొంది, మా నల్వు రకు మత్తుమందు వాసనచూపి, మంచములపై పరుండబెట్టి

బంధించిపోయెను—మోహనా! చివరకు రమాసుందరియా దక్కలేదు. ఇకమీద నిందలపాలు గావలసియుండునేమో?

మోహ—అట్లయిన సంగతంతయు బోధపడినది. ఇప్పటికి రమాసుందరి విక్రమసేనునియొక్క ప్రథమపుత్రిక యని తెలుసుకొంటిని.

ఇంతలో వసంతసేన యచ్చటకు వచ్చి మోహనరావు చేయిపట్టుకొని "మోహనా! కొంచెము ఫలహారము చేయుము. తరువాత మాటలాడుకొనవచ్చును" అని మరల భర్తను, మామనుచూచి "మీరుకూడ రండు" అని వారి ముగ్గురిని గూడ లోనికి దీసికొనిపోయెను. అందరును తృప్తిగా ఫలహారము గావించిరి. తరువాత మోహనుడు తాను జయవర్మగారి ద్వితీయపుత్రుడ నని విక్రమసేనునకు తెలియచేసెను. అందువలన రాజు మిగుల సంతసించెను—

పండ్రెండవ ప్రకరణము.

రాత్రి రెండుజాములు దాటెను. మింట చుక్కలు మిల మిల మెరయుచుండెను. రేయెండ మిక్కిలి మనోరంజకముగా నుండెను. అట్టితరుణమున నొక వ్యక్తి విక్రమసేనుని యుద్యానవనములో నడచుచుండెను. అతనికి నిలువెల్ల నల్లని ముసుగు. చెరసాలవైపునకు చర చర నడచిపోవుచుండెను.

కొంతసేపటి కాతడు గోవిందలాలును బంధించియుంచిన గది యొద్దకు బోయెను. అచ్చట కాపలాకాయురాజభటులు లేరు. గోవిందలాలు లోపల పరుపుపై పరుండి నిద్రపోవు చుండెను. ఆవ్యక్తి తాళపుచెవితో తలుపుదెరచి లోనికి బోయి యా నిదురించుచున్న గోవిందలాలును తట్టి లేపెను. ఆత డదరిపడి లేచి, "ఎవరుమీరా"రని యాగంతకుని ప్రశ్నించెను.

వ్యక్తి—లాలూ! అల్లరిచేయకు. నెమ్మదిగా నాతో రా?

గోవిం—ఓయీ! నీవెవరవు ?

వ్యక్తి—తరువాత జెప్పెదను. ఇప్పుడు మాటలాడకుండ నాతో రమ్ము.

గోవిం—ముందు నీ వెవడవో చెప్పెదవా? లేదా ?

వ్యక్తి—నేను సుదర్శనబలగములోనివాడను. తెలిసినదా? ఇంకను లేదా? నిన్ను విడిపింప వచ్చితిని.

గోవిం—నిన్నెవరుపంపిరి? మోహనరావా ?

వ్యక్తి—కాదు. మోహనుడెట్లు పంపును? శ్యామలరావు.

గోవిం—ఓరీ! మాయదారీ! అట్లయిన నేను రాను పొమ్ము.

వ్యక్తి—ఏమి?

గోవిం—పిరికివానివలె చెరనుండి పలాయనమగుట శ్రేయస్కరముగాదు.

వ్యక్తి—మరెట్లు బయటబడెదవు ?

గోవిం—నిజము తెలిసినతరువాత.

వ్యక్తి—ఎప్పటికి ?

గోవిం—నిలకడమీాద.

వ్యక్తి—అసంభవము. ఇదిగో! నా మాటవినుము. నీహితముగోరి చెప్పుచున్నాను. ఎందులకు కష్టములపాల య్యెదవు ? నాకూడరమ్ము.

గోవిం—నీవు నాహితముగోరి చెప్పుచున్నవాడవే మైన మీాశ్యామలరావును పట్టి బంధించి, మోహనున కప్ప గించి కర్మ్మలు నన్ను విడిపించి తీసికొనిపొమ్ము. లేదేని మారుమాటాడక బయటకుబొమ్ము.

వ్యక్తి—నేను తిరిగిపోవుటకు రాలేదు. నిన్ను చెర నుండి విముక్తునిజేసి నా కూడ తీసికొనిపోవ వచ్చితిని. తెలి సినదా ?

గోవిం—ఓరీ ! చెరసాలనుండి పలాయనముగుట; దారులుకాచి బాటసారుల శిరములు విచ్ఛిన్నముచేయుట; దానిపాపము పండి యేయింతిమైనను మీాకండ్లబడిన దానిని కట్టుకొన ప్రయత్నములుసల్పుట; హత్యలు గావించుట; నమ్మించి మోసపుచ్చుట యిదియంతయు మీావృత్తి. నన్ను ను మీాతో గలపుచున్నారా ?

వ్యక్తి—అన్నిమాటలకేమి ? నాతో వచ్చెదవా ? రావా ?

గోవిం—(కండ్లెర్రజేసి) ఓరీ ! మాయావీ! బయటకు పోయెదవా ? లేక నిన్ను పట్టి మోహానున కప్పజెప్ప మందువా ?

ఆవ్యక్తి తన ముసుగును దీసివైచెను. ఆహా ! ఆశ్చర్యము ! ఎవరువారు ? డిటెక్టివు మోహానరావు. గోవిందలాలు మోహానునిజూచి తత్తరపడసాగెను. అతడది కలయని భ్రమించెను. అతడట్లే మోహానుని చూచుచుండెను.

మోహా—లాలుగారూ ! ఏమట్లు వెర్రివానివలె చూచుచున్నారు ?

గోవి—(అనుమానముతో) మోహానరావ్రూ ?

మోహా—మీ యూహకు భిన్నముండునా ?

గోవిం—ఇంతరాత్రమున మీరు వచ్చుటకు కారణమేమి ?

మోహా—మిమ్ము చెరనుండి విముక్తుని జేయుటకు.

గోవిం—నేను హంతకుడనుకానా ?

మోహా—హంతకునివేమైనయెడల చెరసాలయందే యుందువు.

గోవిం—సరే ! మీదయ.

మోహ—లాలుగారూ! మీ మనస్థైర్యమునకు మిగుల సంతసించితిని. ఇక మీరు మీయిచ్ఛాలీల విహరింపవచ్చును. మీరు హంతకులు కారు. కాని హంతకులకును మీకును కొలదిగ సంబంధముండనోపు.

గోవిం—మోహనా! ఇంకను నీయనుమానము తీరలేదా?"

మోహ—పోనీ! దానిమాటకేమిగాని, ఆ దినమున మీరు సురాటనగర మేపనిమీద వెళ్ళియుండిరి?

గోవిం—క్షమింపుడు. ఆ ప్రశ్న నన్నడుగవలదు.

మోహ—సరే! తగు ప్రయత్నములుచేసి దానిని నేనే తెలిసికొందును.

వారిద్దరును చెరసాలనుండి బయటకువచ్చిరి. గోవిందలాలు సంతసముతో నింటికిబోయెను. మోహనరావు హంతకు డెవరాయని ప్రశ్నించుకొనుచు తన శయ్యాగారములోనికి బోయెను.

పదమూడవ ప్రకరణము.

రాత్రి మోహనుడు శయ్యపై పరుండెను. గాని యూతనికి నిద్దుర పట్టలేదు. తనలో తాను ప్రశ్నలు వైచుకొని జవాబులు చెప్పుకొనుచుండెను. మంచముపై యిటునటు దొర్లుచుండెను. ఎంతదొరలిన నేమిలాభము?

ఇంతలో నకస్మాత్తుగా తలుపుగుద్దినశబ్ద మాతనికి వినంబడెను. ఆతడు చటాలున లేచి "ఎవరువారు?" అని ప్రశ్నింపకయే తలుపుతెరచెను. ఎవరువారు?—వ్యక్తి—స్త్రీమూర్తి—మాలతి. ఆమెవదనము కళావిహీన మాయెను. చూపులయందు భయచిహ్నములు చూపట్టుచుండెను. పాప మా యువతి తడబడుచున్న యడుగులతో, కొట్టుకొనుచున్న గుండెలతో మోహనుడు తలుపు దెరచుటతోడనే యాతనికంఠమును గబాలున కౌఁగిలించుకొనెను. కొంతసేపటి కామె మోహనునివైపు జూచుచు "మోహనా! హంతకులు—ఇరువురు—నాకు మిక్కిలి భయమగుచున్నది" అని మిక్కిలి హీనస్వరమున త్వరితముగ వాక్రుచ్చెను.

మోహ—మాలతీ! నీవు జడియనక్కరలేదు, హంతకులెందరు? వారి చేతులయందేమున్నవి?

మాల—మహాశయా! హంతకు లిద్దరే. వారి చేతులయందు తళ తళ మెరయు కరవాలము లున్నవి.

మోహనుడామెను తన పర్యంకముపై గూర్చుండ నియమించి "మాలతీ! నీవిచ్చటనే గూర్చుండుము. నేను తలుపులు తెరచియే యుంచెదను. వారు వచ్చునపుడు నీవు భయపడుదానివలెనటింపుము. నే నీ తలుపుచాటున దాగికొని యుండెదను. హంతకులీ గుమ్మములోపల కాలిడినంతనే నా చేతనున్న రివాల్వరుచే వారిని యమసదనంబున కనిపె

దను. జాగ్రత్తసుమా? నేను చెప్పినట్లు చేయుము. లేని యెడల కార్యభంగ మగును. ” అని మోహనుడు రివాల్వరు ధరించి తలుపుచాటున కేగెను. ఇంతలో బయటనుండి యిరువురిసంభాషణ మోహనున కిట్లు వినబడెను. మోహను డంతయు జాగరూకతతో వినుచుండెను.

మొద—ఎటువైపు వెళ్ళినదిరా?

రెండ—ఇదిగో! యీగదిలో దూరిందిరా! చూడు?

మొద—సరే! నీవిక్కడనేయుండి, యెవ్వరైన వచ్చుచున్న యెడల నాతో జెప్పుము. నేను లోనకుబోయి, మాలతినికట్టి తీసికొనివచ్చెదను.

రెండ—నీవు లోపల జాగ్రత్తగా యుండాలిమరి.

మొద—నాకు తెలుసునురా.

ఇక మాటలు వినుపించలేదు. అడుగులచప్పుడు మాత్రము వినుపించెను. మోహను డాహంతకుడు వచ్చుచున్నాడని గ్రహించి యొడలెల్ల కండ్లుగలవానివలె చూచుచుండెను. అతడు వృషభమునకై పొంచియుండిన వనరాజువగిది పొంచియుండెను. హంతకుడు లోన ప్రవేశించెను. మాలతి భయము నభినయించెను. ఇంతలో దిక్కులు పిక్కటిల్లునట్లు “ధాం” అను శబ్దమాయెను. వెంటనే హంతకుడాదెబ్బతో భూశయ్యాగతుడాయెను. “ధాం” అను శబ్దము వినఁబడుటతోడనే బయటవేచియున్న రెండవహంతకుడు

పలాయనమంత్రము పఠించెను. వాడట్లు పరుగెత్తుకొనిపోయి చెట్లచాటునుండి నెమ్మదిగా నక్కినక్కి పోవుచుండెను. ఆ తొందరలో యాతనిఖడ్గ మెచ్చటనో జారి పడిపోయెను. అందువలన నాతడు మరింత భయమొంది, యడుగులలో నడుగులిడుచు, ముందునకుజూచుకొనుచు, వెనుకకు నడచుచుండెను. ఇంతలో నకస్మాత్తుగా నెవరో వచ్చి, యాతని చేతులు రెండును వెనుకకు విరచిపట్టుకొని ముందునకు త్రోసికొనుచు బోవుచుండిరి. "గాయముపై కారము జల్లినట్లు" హంతకునిప్రాణము లెగిరిపోయెను. ఆ నూతనపురుషుడు మన భీముడు.

భీము డాహంతకుని, మోహనరావు శయనమందిరమునకు లాగికొనిపోయెను. మోహనుడు భీముని జూచి "భీమా! హంతకు నెట్లు పట్టుకొంటివి?" అని ప్రశ్నించెను.

భీము — నేను మొదట రివాల్వరుధ్వని విని యేదియో మోసము వచ్చెననితలంచి, పరుగుపరుగున తోటనుండి వచ్చుచుంటిని. త్రోవలో వీడు ముందునకు చూచుకొనుచు వెనుకకు నడుచుచుండుటగని, చప్పుడు కాకుండబోయి, వీని రెక్కలు వెనుకకు విరచి పట్టుకొంటిని. ఎంతసేపో గింజుకొనినాడు. లాభము లేకపోయెను.

మోహ—భీమా! మంచిపని గావించితివి. ఇప్పుడు వీనిని తీసికొనిపోయి రాజభటుల మేల్కొలిపి యూరిదీయ

నాజ్ఞాపింపుము. ఇదిగో! ఈతుచ్ఛునికళేబరమును కందకములో పారవేయ నాజ్ఞాపింపుము. ముం దీవని గానిమ్ము.

భీముడు మోహానునియాజ్ఞ శిరసావహించి, తాను పట్టుకొనినహంతకుని త్రాళ్ళచే బంధించి, యాకళేబరమును త్రాటిచే లాగించుకొనిపోయి కందకమునందు పారవేయించెను. కర్మిష్మరనాతడుతిరిగివచ్చి సజీవుండై యున్నహంతకుని దీసికొనిపోయి యురిదీయింప భటుల కాజ్ఞనొసంగి యెప్పటి యట్లు మోహానునియొద్దకు వచ్చి సంభాషింప మొదలిడెను.

మోహా—భీమా! నీ విప్పు డొకఘనకార్యము చేయ వలసియున్నది.

భీము—నేను సంసిద్ధుడనై యుంటిని.

మోహా—ఇప్పుడు నీ వీ హంతకులలో నొకనిగా నుండునట్లు వేషమును తీర్చికట్టి సుదర్శనబలగములో చేరి యచ్చట సంగతులన్నియు మాకెప్పటికప్పుడు తెలియజేయు చుండుము. మిక్కిలి మెలకువగలిగి యుండవలయునుసుమా!

భీము—ఇప్పుడేపోయెదను సెలవిండు ?

భీముడు మోహానుని యాజ్ఞానువర్తుడై యచ్చట నుండి వెడలిపోయెను. ముందుజరిగిన భయంకరకృత్యమును గాంచినమాలతి కింకను భయముపోలేదు. ఆమె శయ్యపై పరుండియుండెను. కాని నిద్దురపట్టలేదు. హంతకుల సాహసము, మోహానుని విచిత్రపన్నాగము యామె కింకను కన్నుల యెదుట కట్టబడినట్లు గానుపించుచుండెను.

మోహ—మాలతీ! ఇక భయపడవలసినపని లేదు. హంతకులిద్దరును మడసిరి. నీవింక చింతదక్కి నిదురింప వచ్చును.

మాల—మహాశయా! ఇంకను నా భయపిశాచము వదలినది కాదు. నేనుమాత్రి మిప్పుడు నా శయ్యాగారము నకు బోవను.

మోహ—ఇచ్చటనే పరుందువా?

మాల—ఇచ్చటనే పరుండెదను.

మోహ—ఇచ్చట నీకు నిద్రపట్టునా?

మాల—ఇప్పుడు నాకెచ్చటను నిద్రపట్టదు.

మోహ—సరే! ఇచ్చటనేయుందుము.

వారిరువురును శేషించినరాత్రి యంతయు ముచ్చట లతో గడపిరి.

పదునాల్గవ ప్రకరణము.

రమారమి సాయంత్రము నాలుగుగంటలకాల మాయెను. అట్టిసమయమున రామలాలు తన యర్ధాంగితో నేమేమో సంభాషించుకొనుచుండగా వీధితలుపుచప్పుడయ్యెను. రామ లాలు తలుపుతెరువ, నందు మోహనరావు ప్రవేశించెను. పురుషులిద్దరును సోఫాల నలంకరించిరి. సరళ రామలాలు ప్రక్కనే నిలువబడెను.

రామ—మోహనా! సమాచారమేమి?

మోహ—ఏమైన నున్నవేమో యని మీవద్ద కొచ్చితిని.

రామ—నీకు దెలియనిసంగతులు మాకు తెలియునా?

మోహ—లాలూగారూ! నేను మీతో చాలవరకు సంభాషింప వచ్చితిని.

రామ—సరే! నేనును సిద్ధముగానే యున్నాను.

మోహ—లాలుగారూ! రమాసుందరి మీస్వపుత్రికయేనా?

ఈమాటలు వినినతోడనే సరళా రామలాలు లొకరి మొగమొకరు చూచుకొనుచుండిరి. ఆ చూపులయం దున్న భావమును మోహనరావు గ్రహించెను. వారిట్లే యొకరి మో మొకరు చూచుకొని మరల తమదృష్టుల మోహానుని వైపునకు ద్రిప్పిరి. వారేమిజవా బీయుదురో యని మోహనునిమనస్సు తత్తరపడసాగెను. కాని వారు జవాబీయక రెండునిమిషముల కాల మట్లే యుండిరి.

మోహ—ఏమట్లు తత్తరపడెదరు?

సర—నాయనా! నీ కానంశయ మేలకలిగెను ?

మోహ—ఏమియునులేదు. నిజముచెప్పుడు.

రామ—మా స్వపుత్రికయే.

మోహ—మీరబద్ధమాడుచున్నారు. సత్యము పలుకుడు.

రామ—సత్యమునే పలుకుచున్నాను.

మోహ—మీరు సత్యము పలుకుటలేదు. అట్లయిన రమాసుందరి యెవరిపుత్త్రికయో నన్ను చెప్పుమనియెదరా? లేక మీరే చెప్పెదరా?

రామ—నీవే చెప్పుము చూతము?

మోహ—రమాసుందరి విక్రమసేనుని ప్రథమపుత్త్రిక కాదా?

దంపతులవదనారవిందములు వెలవెలబోయెను. మాటలాడుటకైన శక్తి లేకపోయెను. వారు భయముచే గజగజ వడకుచుండిరి.

మోహ—లాలుగారూ! నాయూహ సరియైనదేనా?

ఇక రామలాలు బొంకి మోహనుని నమ్మింప నసాధ్యమని తలంచెను.

రామ—మోహనా! నీయూహ సరియైనదే. కాని యీసంగతి నీ కెట్లు తెలిసినది? ఇది మిక్కిలి గూఢముగా నుంచబడినదే!

మోహ—రహస్య మెన్నినాళ్ళకైన బయటబడక యుండునా? సర్వమును తెలసినది.

రామ—మోహనా! నీవు జయవర్మగారి ద్వితీయ పుత్రుడవుగావా?

మోహ—నీవు విక్రమసేనుని సోదరుండవే యైనచో నేను నిక్కముగ జయవర్మగారి ద్వితీయపుత్రుడ ననుటకు సంశయమేమి ?

"ఓహో! ఈతడు దేశాంతరునివలె గాన్పించుచున్నా డే! ఈసంగతి వీని కెట్లు తెలిసినది? సరే కనుగొనెదను" అని మరల మోహానునితో "అదే మట్టంటివి ? నీ మాటలు నాకేమియు నర్థము కాలేదు" అనెను. అంత మోహానుడు "అర్థము కాలేదా" అని తన జేబునందున్న ఛాయాపటమును దీసి రామలాలున కిచ్చెను. మరియొక పటమును దీసి సరళకొసంగెను. వారిపటముల వారుచూచుకొనిరి. వెంటనే వారి వదనపద్మములు వికసించెను. వారిలో వారే నవ్వుకొనుచుండిరి. అవి యేపటములు? జయసేన, చంద్రివదన ఛాయాపటములు. మోహాను డదంతయుగమనించుచు నూరకుండెను. రామలాలు చిరునగవు మోమున మొలకలెత్త "మోహానా! ఇందు నీ యుద్దేశమేమి?" యని ప్రశ్నించెను.

మోహా—ఈ రెండు ఛాయాపటములు మీవేనా?

రామ—మావే.

మోహా—అమ్మయ్యా ! ఇప్పటికి సగముకష్టములు గట్టెక్కినవి.

అని మోహానుడు దీర్ఘనిట్టూర్పువుచ్చెను. పాఠక మహాశయా ! ఇక మనము సరళారామలాలులను, జయసేన

చంద్రవదన లని బిలుతము. మోహనుడు జయసేనునిగాంచి "జయసేనా! విక్రమసేనునకు కబురంపుదునా?" అనెను.

రామ — ఎందులకు ?

మోహ — ఎందులకేమిటి ?

మోహను డొక కాగితమును దీసికొని దానిపై విక్రమసేనుని పేర నొక యుత్తరమును వ్రాసెను. దాని నొక సేవకునిచేతికిచ్చి విక్రమసేనునకిచ్చి రమ్మనెను. సేవకుడు వెడలిపోయెను. మరికొంతసేపటి కాగహ్వారమున విక్రమసేన సువర్ణమాలలు ప్రవేశించిరి. వచ్చియు రాకమునుపే విక్రమసేనజయసేనులు కౌఁగిలించుకొనిరి. చంద్రవదన సువర్ణమాలలు గూడ నొండొరుల కౌఁగిలించుకొనిరి. తరువాత కొంతసేపు వారికి యిష్టాలాపములు జరిగెను. రాజు మోహనుని గాంచి, మోహనా! పూజ్యుడగు జయవర్మగారి గర్భమున నీవు పుట్టబట్టికదా! మమ్మొందర నొకచోట జేర్చితివి?" అనెను. మోహనుడు మోమున చిరునగవు మొలకలెత్త "రాజా! పరాత్పరుని దయారసామృతము మనపై వర్షించినది. మన మెంతయు ధన్యుల — మరచితి రాజా! రమాసుందరి మీ ప్రియపుత్రికయని మీకు దెలియజేయుచున్నాను" అనెను.

రాజొక్కమారుగా నాశ్చర్యచకితు డాయెను. అతని కండ్లనుండి యానందబాష్పములు ధరణిపై జల జల రాలుచుండెను. దృష్టులు మోహనునియందు లగ్నమాయెను.

ఆ చూడ్కులతో నాతడు మోహనుని చెంతకు వచ్చి యాతని రెండుకరంబుల బట్టుకొని—"మోహనా! నీమాట యథార్థమేనా?" అని యడిగెను. "ఇంకను సంశయమా? రమాసుందరి మీ ప్రథమపుత్రికయే" అని మోహనుడు జవాబొసంగెను. రాజు సంతోషజలధిని జలకమాడు చుండెను. అట్టితరి రమాసుందరే యాతని కన్నులయెదుట నుండి "నాయనా!" యని పిలచిన యాతని యానందమును వర్ణింప నేరికి తరమగును?

రాజు—సోదరా! జయసేనా? ఇక మీరు కోట యందే నివసింపవచ్చును. పయనముకండు. ఇప్పుడే పోవలయును.

జయ—అగ్రజా! అవశ్య మట్లే యొనర్చెద.

మో—అట్లయిన నాకును సమ్మతమే. మీరందరిప్పుడే పోవచ్చును. నే నిచ్చటనే యుండి, యీగృహము నందున్న పరికరములన్నియు పంపెదను.

విక్రమసేనుఁడు, జయసేనుడు, సువర్ణమాల, చంద్రవదన నలుగురును పల్లకీలయందు గూర్చుండి కోటలోనికి బోయిరి. మోహను డచ్చటనేయుండి, పరికరము లన్నియు పనివాఁడ్రిచే మూటలుకట్టించుచుండెను. అట్లు కొన్నిగంట్లు లాయెను.

ఆసమయమున "మోసము! మోసము!" అని యనుచు మాలతి మోహనునియొద్దకు వచ్చెను. మోహను డామె ముఖకమలమును బరికించెను. వికసించి యుండలేదు.

మోహ—మాలతీ! ఏమిమోసము?

మాల—ఇక నేమున్నది? హంతకులు రాజును బంధించి తీసికొని పోవుచున్నారు.

మోహ—వారు కాలినడకనే పోవుచుండిరా?

మాల—లేదు. కారుపై పోవుచున్నారు.

మోహ—అట్లయిన మనకిప్పుడు కర్తవ్యమేమి?

మాల—మనముకూడ వేరొక కారుపై వారిని వెంబడించుటయే ముఖ్యకర్తవ్యము. లేనియెడల ముప్పు వాటిల్లును.

మోహ—సరే! వారెటుబోయినదియు నీకు తెలియునా?

మాల—తెలియుటకేమి? తెలియును. రండు. త్వరితముగ రండు.

వారిద్దరు నొక మోటారునం దాసీనులయిరి. మాలతి కారునడుపుచుండెను. మోహనుడు కారునందు నిశ్శబ్దముగ గూరుచుండి యిటునటు చూచుచుండెను. అతనికి మనుష్యులు, ఇండ్లు, వృక్షములు, పరుగెత్తుచున్నట్లు గానుపించుచుండెను. ఆ చలనహేతుకశకటము శరవేగమున బోవుచుం

డెను. వారు పురముదాటి యరణ్యమార్గముబట్టిరి. మిట్టపల్లములనక యాకారు మిక్కిలి వడివడిగా బోవుచుండెను.

మోహ—మాలతీ! హంతకు లీదారినే పోయిరా?

మాల—ఈదారినే పోయిరి.

మరికొంతదూరమేగినతరువాత నాకా రాగిపోయెను. మాలతీ మోహనులు క్రిందకుదిగిరి. "హంతకు లెటువైపు బోయిరి?" అని మోహనుడు మాలతిని ప్రశ్నించెను. కాని మాలతి జవాబీయలేదు. ఏలకోకాని యామె తనయంబరము మోహనుడు చూచుచుండగనే విప్పివైచుకొనెను. మాలతికాదు—హంతకుడు.

మోహనుడు జడియలేదు. కాని యాశ్చర్యమునొందెను. వెంటనే యాతడు హంతకుని వక్షస్థలముపై బలమైన కరాఘాత మిచ్చి చటాలున కారుపై గూర్చుండెను. హంతకుడాదెబ్బతో "శంభోశంకర్" అని నేలంగూలిపోయెను. ఇంతలో పదిమంది దొంగ లకస్మాత్తుగా వచ్చి పోవుట కుపక్రమించుచున్న మోహనునిపై బడి బంధించిరి. పాపము మోహను డెంత యత్నించినదైనను వారిచేతులలో నుండి బయట పడజాలకుండెను. వారాతని గొంపోయి భూగృహమున బడవైచిరి.

ఆహా! మాయమాలతి యెంతపనిజేసినది.

పదునైదవ ప్రకరణము.

రమారమి రాత్రి రెండుగంటలైనది. జగమెల్ల గాఢాంధకారమయమై యుండెను. అంతయు నిశ్శబ్దము. కాని పక్షులొక్కొకమారు చటాలున లేచి కిలకిలారావములు చేయుచుండుటచే యానిశ్చలతకు భంగము వాటిల్లుచుండెను. ఆతమోమయంబున సుందరప్రాంతమందున్న భీకరారణ్యమధ్యంబున నొకయువతి. కాదు యున్మాదిని. నడచుచూ బోవుచుండెను. ఆమె తెల్లనివస్త్రము ధరించియుండెను తలకిరి యబోసియుండెను ఆకులు కదలి చప్పుడగునని కాబోలును ఆమె నెమ్మదిగా నడుగులిడుచు బోవుచుండెను.

ఆమె యెచ్చటికి బోవుచున్నదో కదా? అదిగో ఆ కనబడుచున్న పెద్ద పాషాణముదగ్గరకు బోవుచున్నది. దగ్గరకుబోయినది. ఆమె యా రాతిపై గూర్చుండలేదు. వింతగానున్నదే! ఆమె యారాతిచుట్టును తిరుగుచున్నది అట్లయిన యామె నిజముగా నున్మాదినియేనా? మొదటిప్రదక్షిణమైనది— రెండవ ప్రదక్షిణమైనది— మూడవప్రదక్షిణము పూర్తిగానైనది. అంతనామె యచ్చట నిలువబడి రాతివైపుకు చూచుచుండెను. ఆహా! ఆశ్చర్యము—ఇంద్రజాలము—కలియుగనటనావ్యతిరేకము—ఆ పాషాణము కదలుచున్నది. వెంటనే యామె చటాలునయెగిరి యా పాషాణముపై నాసీ

నూరాలన్యోను. అంత నా పాషాణము నెమ్మదిగా భూమిలోని కి దిగిపోవుచుండెను. దానితో పాటు యున్మాదినిగూడ లోనికి పోవుచుండెను. అట్లా పాషాణము చాలలోతువరకు బోయి యొక్క-చోటునం దాగిపోయెను. అది యొక యరణ్యప్రదేశ మువలె నుండెను. ఉన్మాదిని పాషాణముమీదినుండి క్రిందికి దిగి రాతిచుట్టును మరల మూడుప్రదక్షిణములు చేయ నది పైకిపోయెను.

అంతనామె పలుకెలంకుల గలయజూచెను. ఎవరును లేని కతంబున యామె తన్నెవరైన నానవాలుపట్టకుండు నట్లు మోమును మేలిముసుగుచే కప్పివైచుకొనెను. అంత నా యున్మాదిని మిక్కిలి త్వరితముగా చెట్లనందునుండి పోవు చుండెను. కొంతదూరము పోయినతరువాత నామెకు దారి కానుపించలేదు. చెట్లన్నియు దట్టముగ నలముకొనియుండెను. వెంటనే యామె మిక్కిలి తత్తరపాటుతో చెట్లపై జేయిపెట్టి వెదక నారంభించెను. భయముచే వెనుకకు చూచుచుండెను. దైవయోగమున యామె కొక యినుపగొలుసు చేతికి దొర కినది. దాని నామె పట్టి గట్టిగలాగెను. వెంటనే యామె నిలు చున్నపాటున భూమిలోనికి దిగిపోయెను. అది యొక సొరం గము దానియందంతకంటెను గాఢాంధకారముగ నుండెను. ఆమె నిర్భీతియై యాసొరంగముగుండా నడచిపోయెను. ఒక్క-చోట నాసొరంగముదారి యంతమాయెను. ఎదుట నొక

యినుపతలుపున్నది. తలుపు తెరచి యామె యచ్చటనున్న సోపానముల నధిరోహించి బయటకు వచ్చెను. మరల నాసొరంగపుదారి నెవరైన కనుగొనెదరని గాబోలు యామె యచ్చటనున్న దట్టమగునాకులుగల చెట్లకొమ్మలను దెచ్చి యాబిలోపరిభాగమును కప్పి మరుగుపరచెను. ఇటునటు జూచి యామె యొక యుద్యానవనమువైపునకు బరువెత్తుకొనిపోయెను. వనములో ప్రవేశించెను. తోడనే యామెకొక భీషణాకారుడు లోచనగోచరమాయెను. అతడు కూర్చొని కునికిపాట్లు పడుచుండెను. చేతరివాల్వరుగూడ నున్నది. అది గాంచుటతోడనే యా యున్మాదిని చటాలున నిలువబడిపోయెను. వానిమోము బాగుగా పరీక్షింప నారంభించెను. ఏలకోకాని యామె లోలోన నవ్వుకొనెను. భయరహితయై యామె యా భీషణాకారునిచెంతకు బోయెను. అంత నా యున్మాదిని వాని యజాగ్రత్తను దెలిసికొని చేనున్న రివాల్వరును నెమ్మదిగా సంగ్రహించి తన మొలయందు గుప్తపరచుకొనెను. తరువాత నామె యాతనివీపుపై తట్టుచు "భీమా!" యని పిలచెను. వెంటనే యాతడు త్రుళ్ళిపడి లేచి రివాల్వరును వెదకికొనుచు "అమ్మా! నీ వెవరవు?" అని ప్రశ్నించెను.

ఉన్మా—భీమా! నన్నే యెఱుఁగవా?

భీము—అమ్మా! ఎఱుఁగుదును! కాని, యింతరాత్రమున యబలవగు నీ విచ్చటికి రాగతం బేమి? అయినను నీ వెట్లు రాగలిగితివి?

ఉన్మా—అదంతయు నీ కెందులకు? హంతకులు మోహానుని పట్టి బంధించినసంగతి నీకు దెలిసినదా?

భీము—అమ్మా! నాకే తెలియకుండునా? మోహానుని వారెట్లు బంధించిరి?

ఉన్మా—మాయామాలతి విచిత్రపన్నాగమువలన.

భీము—తెలిసినది. కాని నారివాల్వరే దమ్మా? దానినెవరు దాచిరి?

ఉన్మా—నేనే దాచితిని.

ఆ యున్మాదిని ముందుతీసినరివాల్వరు నాతని చేతికిచ్చి "భీమా ఇప్పుడు మనకు కర్తవ్యమేమి?" అని యడిగెను.

భీము—రే పుదయముననే మోహానుని కాళికకు బలియొసంగుదురట. అప్పుడు మన మిద్దరమును బోయి, విగ్రహము వెనుక దాగియుండి మోహానుని బలియొసంగుసమయంబున హంతకులను మన రివాల్వరుచే చంపి, మోహానుని రక్షింతము.

ఉన్మా—సరే! నీ యూహ యుక్తియుక్తముగానే యున్నది. నీ విప్పుడుపోయి మోహానునికి ధైర్యము గరపి రమ్ము. నీవు వచ్చునంతవరకు నే నిచ్చటనే యుండును. త్వరగపొమ్ము.

ఆమె యచ్చటనే గూర్చుండెను. ఉన్మాదిని యాజ్ఞానువర్తులై భీముడు బంధితుడైయున్న మోహానుని చెంతకు బోయెను. అతడున్నగది కిటికీలుపు తెరచిచూచెను. పాపము! మోహానుడు వనరాజుపగిది గొలుసులచే బంధింపబడియుండెను. అత డాబంధనములనుండి విముక్తుడగుట కెన్నియోసారులు ప్రయత్నించి విఫలమనోరథుడాయెను. కిటికీ తలుపు దెరచుచప్పుడు వినబడుటచే నాతడు వెనుదిరిగి చూచెను, భీము డాతనికి ప్రత్యక్షమాయెను.

భీము—మోహానా! చింతదక్కి యుండుము, నీకేమియును భయములేదు. నీప్రాణములకు నా ప్రాణము లడ్డువైచెదను.

మోహా—తెల్లవారుజామున నే నన్ను కాళికకు బలియిత్తురట. అప్పటికి నీవు సంసిద్ధుడవై యుండుము.

భీము—మోహానా? నీవు నా కింతగా చెప్పవలయునా?

మోహా—సరే! ఇక నీవు పొమ్ము. ఎవరైనను జూచిన మోసము వచ్చును.

భీము డచ్చటనుండి వెడలిపోయెను. మోహాను డెప్పటియట్ల బంధితుడై పడియుండెను. ఇంతలో నా గదితలుపు గభాలున తెరువబడెను. వెంటనే మోహానున కొక దీర్ఘకాయుడు ప్రత్యక్షమాయెను. మోహాను డాతని బొమముడిపా

టుతో చూచి యూరకుండెను. ఆ దీర్ఘకాయుండెవఁడు? మన కపరిచితుఁడు—ప్రచ్ఛన్నవేషధారి— దొంగలనాయకుఁడు— ఘోరరాకాసి—శ్యామలరాక్ష.

శ్యామ—మోహనా! ఇప్పుడు నీస్థితి యెట్లున్నది?

మోహ—(సగర్వముగ) పరమానంద కరముగా నున్నది.

శ్యామ—పరమానందకరముగ నున్నదా? తెల్లవా రినపిదప కాళికాలమున నీ వేయానందముగా నుందువో?

మోహ—బ్రహ్మానందముగా నుండును.

శ్యామ—నీమాటలు వినిన నాకునవ్వువచ్చుచున్నది.

మోహ—ఆ నవ్వుపువ్వులుగా రాలునుసుమీ. తెలిసినదా?

శ్యామ—ఏమీ! నీ బింకపుమాటలు! ఇప్పుడు నీవు నాయధీనమందున్నావు. తలంచుకొనినచో, నేను నిన్నిప్పు డేమిటైన చేయగలను.

మోహ—అట్లయిన నీవు స్త్రీజాతికంటె నధమాధముడవు.

శ్యామ—ఓహో! ఇప్పుడు నీకు చావుతెలివి వచ్చిన ట్లున్నదే!

మోహ—నీకు వినాశకాల మాసన్నము కాబట్టియే విపరీతపుబుద్ధులు పుట్టుచున్నవి.

శ్యామ—ఇక నీతో ప్రసంగించు టనవసరము.

మోహ—ఓరీ! ప్రచ్ఛన్నవేషధారీ! బంధితుఁడనై యుంటిని. నిన్నింతసేపు నాతో సంభాషింప నవకాశము కలగనిద్దునా? ఒక్క ముష్టిఘాతముచే నీ శిరము విచ్ఛిన్నము చేయకపోదునా?

శ్యామ—నీడంబము లిక కట్టిపెట్టుము.

అని యాతఁడు బయటకుబోయి తలుపు బంధించెను. మోహనుడు యథావిధి శయ్యపై నిర్విచారముగా పండుకొనెను. శేషించినరాత్రి యాతనికి నిద్దురయే పట్టలేదు.

ప దు నా ర వ ప్ర క ర ణ ము.

—:o:—

ప్రభాతమాయెను. హంతకు లిప్పుడే మోహనుని కాళికాదేవికి బలియిచ్చెదరు. ఆ సమయమున ముగ్గురు హంతకులు మోహనుడున్న గదివైపునకు బోవుచుండిరి. వారిలో నొకని చేతియందు పళ్ళెరమున్నది. దానియందు పూజాద్రవ్యములును, మరియొక పూలదండగూడ నుండెను. తక్కిన యిరువురి చేతులయందు తళ తళమని మెఱయు కరవాలము లుండెను. వారు మోహనునిగది సమీపించి, తలుపు దెరచి లోనకుబోయిరి. మోహనుడు వారిని గాంచినతోడనే యాతని కదొకవిధమగు భీతి జనించెను. కోప మగ్గలమాయెను. ఒక్క యుదుటున లంఘించి, యాముగ్గురను గూడ హత

మూర్ఛనెంచెను. కాని యట్లుచేయుట కాతని కవకాశము లేకపోయెను. కాళ్ళు చేతులు గూడ బంధింపబడియుండెను. తన జేబునందున్న రివాల్వరును తీయుటకొరకెంతసేపో యత్నించెను. కాని సఫలీకృత మనోరథుడు కాజాలకపోయెను! కండ్లెత్తిజేసి వారివైపు చూచెను. వారేమాత్రమును జడిసినట్లు గానుపింపలేదు. మరల హుంకరింప మొదలిడెను.

మొద—రంగా! చూడ్రా! ఏలాగు హుంకరిస్తున్నాడో!

రంగ—హుంకరిస్తాడు, హుంకరిస్తాడు. అమ్మోరు గుడిలోని కెళితే మా బాగా హుంకరిస్తాడు.

రెండ—ఇంక పసుపురాయండ్రా! తరువాత మాట్లాడదాం.

వారు మోహనుని బంధములు విప్పి, యాతని యొడలంతయు పసుపురాసిరి. మెడలో పూలదండ వేసిరి ఇద్దరు వాని రెండు రెక్కలను బంధించి బయటకు తీసికొనివచ్చిరి. మోహను డేమియు మాటలాడలేదు భీముని ధైర్యోపదేశము లాతనివిచారమును బారదోలెను. వారు కాళికాలయమునకు నడక సాగించిరి. హంతకులు ముగ్గురు దారిలో నీ క్రిందివిధముగ సంభాషింప మొదలిడిరి.

మొద—రంగా! వీడేనా భాగ్యహములోపలకువచ్చి మనల నందరిని చావగొట్టినాడు?

రంగ—ఔను. వీడే.

రెండ—పదిమంది నొకేసారి యింటిలోపెట్టి బయట తలుపు బంధించాము. చూడ్రా మరి ? అం తాలోచ నుందీ !

మొద—ఈతిప్పలన్నీ వీడి కెందుకూ ?

రంగ—మనల్ని పట్టుకొని ఖైదులో పెడదామని—

మొద—అబ్బోరబ్బో ! ఖైదులో పెట్టడానికే ?

రెండ—మరి యింకేమనుకున్నావురా ?

మొద—వీడికొడుకు వీడా మనల్ని ఖైదులో పెట్టేపాటి మొనగాడు ! చిత్రంగా వున్నాదే ? చూస్తే కుర్రోడు. మనం దరిని యేలాగ పట్టుకుంటాడు ? చాలమందిమున్నాము ?

రం—ఉంటేమాత్రం వీడికి లెక్కా ?

మొద—ఆ! ఆలాగైతేమరి గబగబా నడండిరా. ఒక్కేటికే తలకాయ తరిగేద్దాం.

రెండ—మరి వెళ్ళుతున్నామా, లేదా?

మొద—అయితే యీాడిపే రేమిటిరా?

రం—మోహనరావు.

అంత వారు కాళికాలయమును సమీపించిరి. సంభాషణ చాలించిరి.

అదియొక పాడుదేవాలయము. కొన్నికొన్నికుడ్యములు విరిగి క్రిందపడియుండెను. అచ్చటచ్చట మరికొన్నిగోడలు కూలియుండెను. అట్లు విరిగినగోడలపై బ్రహ్మాదెముడు మొ

లచియుండెను. ఆలయముచుట్టును, పూలమొక్కలు చుట్టు కొనియుండెను. అవి యాదేవాలయమున కనేకవిధములగు వింతశోభ గలుగజేయుచుండెను. ఆలయము తలుపులు తెరచి యేయున్నవి. మోహనుడదంతయు వింతగా చూచుచుండెను. విస్మయమందుచుండెను. భీము డింకను రాలేదని చింతించు చుండెను.

వారందరు లోనికిబోయిరి. తోడనే వారికిభీతిగొలుపు భీకరాకారముతో కాళికావిగ్రహము ప్రత్యక్షమాయెను. మోహనునకు మరింతభయమధికమాయెను. "భీము డింకెప్పుడువచ్చి, నన్ను రక్షించునా"యని తనలోతా ననుకొనుచుండెను. హంతకులు ముగ్గురును మిక్కిలిసంతసముగా నుండిరి. వారుతెచ్చిన పూజాద్రవ్యమంతయు కాళియెదుటబెట్టి యొకరి తరువాతనొకరు దేవికి సాష్టాంగదండప్రణామము లాచరించి "అమ్మవారికి జై" "కాళికాదేవికి జై" యని కేకలు వేయసాగిరి.

మోహనునకేమియు దోచుటలేదు. అత డున్మాదుని వలె నిలువబడియుండెను. "ఆహా! నాయాశలన్నియు నిరాశలాయెను. నాకు ధైర్యోపదేశముజేసినభీముడు రాకుండగ నేమిచేయుచున్నాడోగదా! ఒక వేళ నాతడు గూడ పట్టుబడెనా? ఏమో! ఏమియు తెలియకున్నది. సరే! కానున్నది కాకమానదు. పిదప దైవకృపయెట్లున్నదో?" అని మోహ

నుడు తనలో తాను చింతించుకొనుచుండెను. హంతకులు మోహానునివైపుజూచి "ఏమయ్యో! అమ్మవారిని ప్రార్థించు కొని సిద్ధంగావుండు" అనిరి.

రం——నేను నరుకుతాను. కత్తి నాచేతి కియ్యండి.

మొద——నీ వెందుకూ ! నీ వూరుకో, మేము నరుకు తాము.

రం——మీకు చేతగాదురా. ఒక్కేటికే తలకాయ తెగాలి.

రెండ——మాకామాత్రము తెలుసును! నీవు చెప్ప నక్కర లేదు.

రం——అదికాదురా. ఆవేళ పెద్దగేటుదగ్గర వీడు నన్ను మెడలమీద గట్టిగా కొట్టేడురా. అదింకా బాధపెడుతూం దిరా. అందుచేత నాచేతికి కత్తియ్యండి, నాకసితీర నరుకు తాను.

మొద——వీడు కొట్టినదెబ్బ బాధపెడుతుంటే బాధ పడు. ఏడు. మాకేం.

రం——అరేయి! మీరు నాకు కత్తియ్యకపోతే నా దగ్గర రివాల్వరున్నాది. దానితో వీడిని "ఢాం" అనిపిస్తాను. మరి.

మొద——రంగా! నీవుకాని రివాల్వరుతో కొట్టావంటే శ్యామలరావుగారితో చెప్పి నీ తలకాయ తీయిస్తాం. తెలి సిందా ?

రం—(భయముతో) అరేయి! అంతకోప మెందుకు రా. అలాగన్నానుకాని, దీనితో పీడిని కొడుదుననే మీ యుద్దేశం. అయ్యగారితో చెప్పకండిరా.

రెండ—అలాగైతే, నీ రివాల్వరు పళ్ళెములో బెట్టి, పళ్ళెము పట్టుకొని అక్కడ నుంచో.

రంగడు తన రివాల్వరు పళ్ళెమం దుంచి, దానిని చేతితో పట్టుకొని, యర్చకునివలె నిలువబడియుండి చూచుచుండెను. మోహనుడు కాళికాదేవిని ప్రార్థించుటకై మోకాళ్ళపై కూర్చొని యంజలిపట్టెను. ఇరువురు హంతకులు మోహనుని యిరుప్రక్కల ఖడ్గహస్తులై యమకింకరులవలె నిలువంబడియుండిరి.

"ఓతల్లీ! మహంకాళీ! సాధుజనచింతామణీ! ఈ దీనునియందు నీకణుమాత్రమేని కనికరము లేదా? నాయందు కొంచెముకృపామతి నూహింపుము. జగజ్జననీ! నన్ను గాపాడుట కిదియే సమయము నీవుకాక దిక్కెవ్వరు? నీ శరణు దూరుచుంటిని. నీటముంచినను పాలముంచినను నీదే భారము. అమ్మా! ఇదిగో! నాకడసారిప్రార్థన. రక్షింపుము. రక్షింపుము" అని ప్రార్థించి మోహనుడు శిరము వంచెను.

రం—ఇంకా సూస్తారేమిరా? వెయ్యండి.

దురాత్ములిద్దరు కత్తులనెత్తిరి?

* * * * * *

మోహనుని శిర మెగిరిపోవును.

* * * * * *

ఆహా! కాళికాదేవి దయారసము!

ఇంతలో నకస్మాత్తుగా దిక్కులుపిక్కటిల్లునట్లు "ధాం" "ధాం"అని రెండుసారులు రివాల్వరు పేల్చినశబ్ద మాయెను. ఆదెబ్బలతో నిద్దరు హంతకులు భూశయ్యాగతులైరి. పాపము! మూడవవాడగు రంగనికి ప్రాణము లెగిరిపోయెను. అతడు చేతనున్న పల్లెము నట బారవైచి, ఆ యాలయము నుండి బయటకు లంఘించెను. అదేపరుగు—అదేలోకము. వెనుకకు చూచుటలేదు. ఇంతలో మోహనుడు చటాలున పల్లెమందున్న రివాల్వరు దీసికొని బయటకువచ్చి, భయము చే పరుగెత్తుచున్న రంగనికి గురిచూచి పేల్చెను. వెంటనే రంగడుకూడ భూదేవిని కౌగిలించుకొనెను. ఇంతలో భీము డు మోహనుని దుస్తులను బట్టుకొని మోహనునియొద్దకు వచ్చెను. ఆ తెచ్చిన దుస్తులను మోహనుడు ధరించెను.

మోహ—ప్రాణరక్షకా! భీమా! నీ ఋణం బీజన్మమునకు దీర్చుకొనగలనా?

భీము—మహాశయా! నీప్రాణరక్షణకై నే నేమియు పాటుపడలేదు. అదిగో! ఆతోటయందొక స్త్రీమూర్తి యున్నది. ఆమెయే నీ ప్రాణరక్షకురాలు.

మోహ—ఎవ్వరాస్త్రీమూర్తి?

భీమ—ఉన్మాదిని.

మోహ—(కంగారుతో) ఏదీ! ఆమె యెక్కడ? నన్ను తీసికొనిపొమ్ము?

వారిద్దరును గలసి యున్మాదినియొద్ద కేగిరి. వీరిద్దరను చూచి, కూర్చున్న యున్మాదిని లేచి నిలువబడెను.

మోహ—తల్లీ! నాప్రాణరక్షకురాలవు. నీ వెవ్వరవో యెఱుగవచ్చునా?

ఉన్మా—నన్ను "తల్లీ" యనిమాత్రము సంబోధింపకుము.

మోహ—(ఆశ్చర్యముతో) ఇదేమి! ఈయశ్లీలవాక్యములేమి?

ఉన్మా—ఇందశ్లీలవాక్యము లేమున్నవి?

మోహ—పోనీ! మీనామధేయమేమి?

ఉన్మా—నా నామధేయము మీ కవసరమా?

మోహ—అవసరము గనుకనే యడుగుచుంటిని.

ఉన్మా—నా నామధేయముతో మీ కేమిపని?

మోహ—విని సంతసించుటకు—

ఉన్మా—నా నామధేయము విని సంతసించుటకు బదులుగా నన్ను చేపట్టి సంతసింపరాదా?

మోహ—ముందు నామధేయమువమాత్రము తెలుపుము. తరువాత నీయభీష్టము తీర్చెదను. నీవు నాకెన్ని మోమారులు గూఢార్థమగు మాటలచే సహాయము చేసితివి.

ఉన్మా—నా యభీష్టము తీర్చెదనని చేతిలో చేయి వేయుము.

మోహను డామెచేతిలో చేయివైచెను. వెంటనే యాయున్మాదిని తన మోముపైనున్న మేలిముసుగును తీసివైచెను ఆ యున్మాదిని యెవ్వరు? మాలతి. మోహను డాశ్చర్యమునొందెను. అది కలయో కల్లయో గూడ తెలిసికొనజాలకుండెను. అప్పు డతని మానంద మింతింతయనివర్ణింప మాతరముగాదు మితిలేని సంతోషముతో నాతడామాలతి నొక్కమారుగా బిగియకౌఁగిలించుకొనెను. ఆమె చెక్కులు తనివిదీర ముద్దుగొనెను. ఆ యువతీయువకు లాకౌఁగిలిలో నెంతకాలముండిరో వారికే దెలియలేదు కొంతసేపటికి మోహనుడు కౌఁగిలివదలి యామెచేతిని గ్రహించెను.

మాల—ప్రాణేశ్వరా! మిమ్ముల భర్తగా బడయుటకు నా జనకుని మరణంబునకైనను యొప్పుకొంటిని.

మోహ—మాలతీ! నన్ను భర్తగా స్వీకరించుటకు నీ వింతశ్రమపడవలయునా? నేను నిన్ను ప్రేమించ లేదని తలంచితివా?

మాల—నిజముగ ప్రేమించితిరా?

మోహ—త్రికరణశుద్ధిగ—

మాల—అట్లయిన నే నెంతయు ధన్యురాలను.

భీము—మోహనా! ఇక మనము జాగుసేయరాదు. రయమున బయటకు బోవలయును. ఇప్పటికే చాల తడ వయ్యెను.

మోహ—భీమా! ఔను. బయటకు బోవలయును.

భీము—ఇంకను "ఔను" ఏమిటి? నడువుడు.

మోహ—దారెట్లు?

భీము—నాకును దెలియదు.

మాల—నాకు దెలియును. నావెంట రండు.

వారుముచ్వురును ముందు మాలతివచ్చిన రహస్య బిలముగుండా బయటకు బోయిరి.

పదునేడవ ప్రకరణము.

అప్పుడే భానుడు పశ్చిమాంబుధిని గ్రుంకుచుండెను. పూర్తిగా నిర్మగ్నమించెను. సాయంసమయము. అట్టితరుణమున మోహనరావు భగవంతునిపై భారముమోపి భూగృహములో చొరబడవలయునని యరణ్యములో ప్రవేశించెను. పాషాణ మెచ్చటనున్నదో యని వెదుక నారంభించెను. కొంతసేపటి కాపాషాణ మాతనికి గానుపించెను. వెంటనే యాత డారాతిచుట్టును ముమ్మారు తిరిగి తరువాత నది కదలుచున్నసమయమున దానిపైనెక్కి గూరుచుండెను. అతడా

పాషాణముతో భూమిలోనికి దిగిపోయెను. తరువాత నాతడు మరియొక రహస్యబిలముగుండా బోయి భూగృహము చేరుకొనెను. తన్నవరైన గుర్తింతురని నిలువెల్ల ముసుగు వైచుకొనెను. నెమ్మదిగా నతడు ముందునకు నడచుచుండ కొలది దూరములో నాతని కొక యుద్యానవనము గానుపించెను. అదియే ముందు మాలతికి గానుపించిన యుద్యానవనము.

అతడు త్వరితముగ నడచిపోయి యా యుద్యానవనము చేరుకొనెను. దానియం దెవ్వరును లేరు. ముందునకు రెండడుగులు వైచి చూచెను. అచ్చట నొక పాడుపడిన గృహ మాతనికి గానుపించెను. దాని ప్రక్కనే యొకనూయి గూడ నుండెను. ఇంటితలుపులు తెరచియే యున్నవి అందువలన నాతడు దానియం దెవ్వరైననుందురని తలంచి యా గృహమునొద్దకు నెమ్మదిగాబోయి గవాక్షముగుండా లోనికి తొంగిచూచెను. దానిలో యిరువురుపురుషులు గుసగుసలాడుకొనుచుండిరి. ఆమాటలు మోహనునకు వినంబడుటలేదు. తరువాత వారు సంభాషణ చాలించిరి. ఇద్దరియువకులలో నొకడు బయటకు వచ్చుచున్నాడని మోహనుడు పదధ్వనివలన తెలిసికొని యచ్చట నిశ్చలతకు భంగము గలుగనీయకుండ ప్రక్కనున్న పొదచాటున పొంచియుండెను.

ఆగృహమునం దొకయువకుడు బయటకువచ్చి నల్దిక్కుల పరికించుచుండెను. ఏమియు గానుపించలేదు. కాని కటికిచీకటిమాత్ర మాతని కండ్లయెదుట తాండవమాడుచుండెను. ఆయువకుడు మెట్లను దిగి నూతివైపునకు బోవుచుండెను. ఇదే సమయమున యెంచి మోహను డాతని వెంబడించెను ఏయుద్దేశముతో మోహను డాతని వెంబడించెనో తెలియదు. రమాసుందరివద్ద కాతనినిగూడ తీసికొనిపోవునా?

ఆయువకుడు బావిని సమీపించెను. బావిలోపలకు ఒకటకు సోపానములున్నవి. అత డాసోపానములమీదినుండి క్రిందికి దిగిపోవుచుండెను. మోహనరావుగూడ వానిననుసరించి మిక్కిలి జాగరూకతతో బోవుచుండెను! వారిద్దరును సమానవేగమున బోవుచుండిరి. వారిద్దరకును మధ్య దూరము ఇంచుమించుగా పదిమెట్లు. వారట్లు చాలదూరముపోయిరి. ఒక్కచోట మెట్లంతమయి యొకయినుపతలుపు గానుపించెను. యువకు డాతలుపు తెరచుకొని లోనికిబోయి మరల తలుపుబంధించెను. వెంటనే మోహనుడు తలుపు త్రోసి చూచెను గాని ప్రయత్నము ఫలింపలేదు. అతడేమియు నాలోచింపక తలుపుపై గట్టిగా గుద్దెను. వెంటనే తలుపుతెరువబడి మొదటియువకుడే యాతనికి గానుపించెను.

యువ—ఓయీ! నీపే రేమి? నీ వెవరవు?

మోహ—నే నపరాధపరిశోధకుడ నగు మోహన రావును.

మోహనుని నామమాత్రశ్రవణము లో యువకుని చెవిని సోకినంతనే యాతనికి నిలువున ప్రాణము లెగిరిపోయెను. గజగజ వణకసాగెను. మారుమాటాడకయే యాయువకుడు మోహనునిపై బడెను. మోహనుడు జడియక యాతనికంఠము పట్టుకొని మత్తుమందు వాసనచూపెను. అంతమాత్రముననే యూరకుండక తన జేబురుమాలుచే నాయువకుని చేతులు బంధించి గదిలోనికి దీసికొనిపోయి యచ్చట నొక సోఫా యుండ దానియం దాతనిని గభాలున పడవైచెను.

పడవైచినతోడనే మన నిరాకరుడు పలుచుకపాటున భూమిలోనికి దిగిపోయెను. అతడొక గదియందు పడెను. మోహను డాశ్చర్యచకితుడై "ఏమీ! నేనిచ్చటి కెట్లు వచ్చితిని? (ఆలోచించి) హాం తెలిసినది పడవైచినసోఫాయం దేదో చిత్రముండనోపు" అని భావించుకొని యాతడు నల్దిక్కుల పరికించెను. అంతయు నంధకారబంధురమై యుండెను. ఆతడు వెంటనే భయభ్రాంతుడాయెను. విద్యుద్దీపికను వెలిగించి చూచెను. నాలుగువైపులనుగూడ గోడలే. ద్వారములు లేవు. గవాక్షములు లేవు. మోహనుని హృదయవేగము వాయువేగమును నిర్గమించెను. ఎంత ప్రయత్నించి వెదకి చూచినను దారి కానుపించుటలేదు. చదువరా? మన మోహను

డింకెట్లు బయటపడును? ఇంకెట్లు రమాసుందరిని విడిపించును? భూగృహములో మరల రెండవసారి మోహానుడు బంధితుడయ్యెను.

అతడున్నగది నేలభాగమంతయు నయోమయమై యుండెను. దానియం దెట్టిధమైనవస్తువులును లేవనియే చెప్పవచ్చును. అతడు గోడకు జేరబడి నిలుచుండెను. "ఆహా! ఎంతమందమతిని! ఈకారాగారమును నాయంతట నేనే కోరి తెచ్చుకొంటినే! ఏదిదారి? ఏమియుగాన్పించకున్నదే! ఇప్పుడు కర్తవ్యమేమి? ఏమియు దోపకున్నది. నేనిట్లు బంధితుడనై యుండవలసినదేనా? అట్లయిన రమాసుందరి గతియేమి కావలయును? ఆమెను శ్యామలరావు బలవంతముగ పరిణయమాడును. ఏని యూరకుండగలనా?" యని వివిధగతుల చింతించి పిచ్చివానివలె నాగది యంతటను తిరుగులాడుచుండెను. చేతనున్న విద్యుద్దీపము వెలుగుచునే యున్నది.

ఇంతలో నాతని కాలికేదో గట్టిగ తగిలెను. అదియొక మేకు. మోహానుడు విస్మయచిత్తుడై యా మేకునందు తప్పక రహస్యముండితీరునని తలంచి దానిని కాలితో గట్టిగ త్రొక్కివైచెను మేకు లోపలకు బోయెను. విచిత్రముగా నాగది నేలభాగమంతయు క్రిందకి నెమ్మదిగా దిగిపోవుచుండెను. మోహానున కాశ్చర్యము మెండాయెను. మరికొంతసేపటికా నేలభాగము నాలుగినుపగొలుసు లాధారముగా క్రిందకు

దిగుచుండెను. నాలుగుగోడలును ఆచ్చటి కంతమాయెను. ఆటుల నది చాలభాగము క్రిందికిదిగి, యొక్కచోట సాగి పోయెను. అచ్చటనుండి భూమి యెంతలోతున నున్నదో యని విద్యుద్దీపకాంతిసహాయమున జూచెను. ఎంతయో లోతు లేదు. కాని యారడుగులుమాత్రమున్నది. ఆత డచ్చ టనుండి క్రిందికురికెను. మరలనాతడు పైకిచూడ నా నేలభాగ మంతయు పైకిబోవుచుండెను. మోహానున కిందంతయు మా యవలెనుండెను. హాంతకులను లోలోన మెచ్చుకొనుచుండెను. తా నున్నదే పాతాళగృహము. అత డచ్చటనే నిలువబడి యటునిటు పరికించెను. జనసంచార మేమియును లేదు.

అంతయు నిశ్శబ్దమయమై యుండెను. మోహాను డొక చేత రివాల్వరును, మరియొక చేత విద్యుద్దీపమును ధరించి యా పాతాళగృహమున నిర్భీతుడై పోవుచుండెను. కొలది దూరములో నాతని కొక సుందరమందిరము లోచనగోచర మాయెను. వెంటనే యాతడాచీకటిలో ఆ దీపకాంతిసహా యమున చక్కిలి వడిగా నచ్చటకు బోయెను. ఆ మందిరపు తలుపు లన్నియు మూయబడియుండెను. గవాక్షములు గూడ మూయబడియుండెను. మోహాను డిటునటు పరికించి నెమ్మ దిగా తలుపుత్రోసి చూచెను. తలుపు తెరువబడెను. ఆ గది యందు దీపములేదు. చీకటి చీకటి కటికచీకటి.

అతఁడు దీపమును వెలిగించి లోనకు తొంగిచూచెను. అది నిర్మానుష్యమై యుండెను. అదియొక శయ్యాగారము. దానిలో నొకపర్యంకము మిక్కిలి రామణీయకమై యొప్పారుచుండెను. మోహనుఁడాగదియందు ప్రవేశించి, యాశయ్యను జూచి మిగుల సంతసించి "దొంగలనాయకుఁడు విలాసపురుషుఁడే!" యని తలంచి యాతఁడాపర్యంకముపైన గూరుచుండెను. వెంటనే యాగదియందంతట నొక్కమారుగ ననేక విద్యుద్దీపములు వెలింగెను. పరశోధకుఁడు విస్మయమునొంది చటాలున శయ్యపైనుండి లేచిపోయెను. వెంటనే దీపములన్నియు నొక్కమారుగా నారిపోయెను.

మోహనుఁడు ప్రక్కనున్న గదితలుపు దెరచి లోనికి పోయిచూచెను. అచ్చటను గూడ నెవ్వరులేరు. అతఁడట్లే చాల ద్వారములు దెరచిపోయెను. అచ్చటనున్న మరియొక గదితలుపు దెరువబోవ నది యాతని కసాధ్యమాయెను. అంత నాతఁడు "అన్నితలుపులు తెరచియేయున్నవి. ఈ గది తలుపొక్కటియు మూయబడియుండుటకు కారణమేమి ?" అని యనుకొని యాగదిగవాక్షమునొద్దకు బోయి దానిని కూడ ద్రోసిచూచెను. దైవయోగమున నాకిటికి తలుపులు తెరచియే యుండెను. మోహనుఁడాగవాక్షముగుండా లోనికి తొంగిచూచెను. దానిలో నొకదీపము రక్తకాంతుల ప్రసరించుచుండెను. ఆ కాంతిలో నొక స్త్రీమూర్తి విచారచిత్తయై

శయ్యపై గూర్చుండి యేమియో కాకితముపై వ్రాయుచుండెను. ఆమెముఖపద్మము వికసించి యుండలేదు. ముకుళించి యుండెను. ఆ స్త్రీమూర్తి యెవ్వరు ?

మోహానునికి చూచుచుండగనే కండ్లశ్రుజలపూరితములాయెను చిత్తము వ్యాకులనమందెను. కంఠము రుద్ధమాయెను. ఆతడామెను పిలువప్రయత్నించెను. కాని యతనికంఠ మాతని స్వాధీనమందు లేదు. కొంతసేపటివరకట్లే యాతడు వెరగంది నిలువంబడిపోయెను. రెప్ప వాల్పకుండ నాతడామెవైపునకే చూచుచుండెను. మరల నాతడామెను పిలువప్రయత్నించెను. అతికష్టముతో నాతడామెను "రమా !" యని పిలచెను. ఆ కంఠస్వరము సన్నగిలియుండుటచే యామె కది వినంబడలేదు. ఆమె వ్రాతనామె చూచుకొనుచుండెను. మధ్య నామె వ్రాతమాని యేమియో యూహలో చిక్కుకొనుచుండెను. శిరముమాత్రము పైకెత్తలేదు. ఆమె యేమి వ్రాయుచున్నదియు మోహానునకు తెలియలేదు. ఉన్మాదునివలె నాతడాకిటికీయూచలను పట్టుకొని లాగుచుండెను. ఆ సమయమున నాతనికి మతి లేదనియే చెప్పవచ్చును.

---

*

పదునెనిమిదవ ప్రకరణము.

అంతలో పిడుగుపడినట్లు లేదో పెద్దచప్పుడయ్యెను. ఆ ధ్వనికి మోహనునిగుండె లదరిపోయెను. వెనుదిరిగి చూచెను. అచ్చటనున్న గోడ తనవైపునకు నెమ్మదిగా జరుగుచు వచ్చుచుండెను. ఎటువైపైనను పోవుదమనిన దారిలేదు, ఆహా! ఇక నేమున్నది? మన మోహనుడు మనకు దక్కునా? అతడా రెండుగోడలనడుమను బడి నల్లివలె నలిగిపోవలసినదే! అయ్యో ! ఎంతకష్టము !

ఎదుటగదియందున్న స్త్రీమూర్తి భయభ్రాంతయై యా దృశ్యమును గాంచుచుండెను. భయముగొలుపు చూపులతో నామె యాయువకుని జూచుచుండెను కాని యాయువకుడు మోహనరావనిమాత్రము గ్రహింపజాలకపోయెను. నివ్వెరపడి చూచుటయేగాని నోటమాటలేదు. చదువరా! మన రమాసుందరియే!

మోహనున కేమియుదోచుటలేదు. అతడు గభాలున గోడయొద్దకుబోయి దానిని ముందునకు రాకుండునట్లు త్రోయుచుండెను. అతడు తనయావచ్ఛక్తిని వినియోగించి యాగోడ నావలకు త్రోయప్రయత్నించెను. ఎంతప్రయత్నించినను యదాతని కసాధ్యమాయెను. ఆగోడ యట్లే యెదుటగోడ యొద్దకు నెమ్మదిగా జరుగుచు వచ్చుచుండెను.

ఇంక నేమున్నది? మోహనునకు బ్రతుకుతెరవు గానుపించుటలేదు. ఆ గోడకును యీ గోడకును గల మధ్య దూర మైదడుగులుమాత్ర ముండెను. ఆ యైదడుగులు పూర్తియైనచో మోహనుని పనియు పూర్తియగును. చేయునదిలేక మోహనుడు కిటకీయూచలను రెండుచేతులతో గట్టిగ పట్టుకొని వెనుకవచ్చుచున్నగోడను తన రెండుకాళ్ళచే గట్టిగా తన్ని పెట్టి దానిని ముందునకు రాకుండునట్లు ప్రయత్నించెను. కాని యీ గోడ తన పని మానకయే యెదుటి గోడయొద్దకు వచ్చుచుండెను. మోహనుడు నిరాశజెందెను.

ఇంతలో దైవకృపవలన తాను బట్టుకొనియున్న కిటికీయూచ లూడిపోయెను. వెంటనే మోహనుడు దబాలున రమాసుందరియున్న గదిలో పడిపోయెను. అట్లు పడినప్పుడాతనిశిరముపై బలముగ దెబ్బ తగిలి రుధిరము స్రవించుచుండెను. పాపమాతడు తెలివిదప్పి పడియుండెను.

రమాసుందరి యాతనిగాంచి "ఈమహాపురుషుడెవరైయుండును. హంతకుడు కాడుగదా? హంతకుడేయైనచో వీనికిట్టి స్థితి తటస్థింపదు. వారికీచిత్రములన్నియు తెలిసియే యుండును. ఈయువకుడు నూతనుడు. అందువలననే యీ పాతాళగృహచిత్రము లీతనికి దెలిసినవికావు. పాపమీతని కెట్టికష్టము సంభవించినది? ఇంతసాహసముతో యీపాతాళగృహమందు ప్రవేశించిన యీపురుషవ్యక్తి యెవ్వరై

యుండును. ఇంతసామర్థ్య మెవరికుండును? నాపరమేశ్వరుడు—నా మోహనమూర్తి యగు—మోహనరావునకే యుండును. (తత్తరముతో) అట్లయిన యీతడు మోహనుడా యేమి?" అని యామె యాతని దగ్గరకుబోయి మోమును పరికించెను. చూచుచుండగనే యామెముఖకమలము మార్పుకాజొచ్చెను. ఆమె సర్వాంగము కంపించిపోవుచుండెను. నయనములనుండి యశ్రుధారలు కురియుచుండెను. వెంటనే యామె "మోహనా! త్రిభువనమోహనా! నీకెంతకష్టము సంభవించె" నని పరవశయై మోహనునిపై బడి మూర్ఛిల్లెను.

కొంతవడికి మూర్ఛమునింగియున్న రమాసుందరి లేచి కూర్చొని మోహనునిమోము తిలకించెను. మోహనునితలకు పడినగాయమునుజూచి యామె మరింత భయవిహ్వలయాయెను. వెంటనే యామె జలముతో నాగాయమును శుభ్రపరచి తనపైటచెరగు చించి యాగాయమునకు కట్టు కట్టెను. ఆతనిశిరము తనతొడలపై నిడుకొని యాతని మోమునుజూచి దుఃఖించుచు పైటచెరంగుచే విసరుచుండెను.

ఇంతలో మోహనుడు మెల్లన కదలి కనులువిప్పి రమాసుందరిముఖమండలము తిలకించెను. ఆమె యాతనికి సపర్యచేయుచుండెనని తలంచెను.

మోహ—రమా! నే నిట్లుంటినేమి?

రమా—మహాశయా! మీరీమంద భాగ్యురాలి మూలముననే యిట్లుంటిరి. మీకష్టముల కన్నిటికిని యీ పాడు రమాసుందరియే కారకురాలు—మీశరీరమం దెట్లున్నది?

మోహ—బాగుగ నేయున్నది.

మోహనుడు గభాలున లేచి నిలువబడెను. రమాసుందరిగూడ లేచి నిలువబడెను. మోహనుడు రమాసుందరి రెండుచేతులను బట్టుకొని "రమా! జాగుచేయరాదు. బయటకు బోవలయును. కాని నాకు దారి తెలియదు" అనెను.

రమా—నాకు తెలియును. కాని యిప్పుడు మీరొకటిచేయవలయును. దొంగలనాయకుడు వచ్చుటకో బోయినాడు. కనుక మీరు దొంగలనాయకునిగా వేషము ధరించి యాకనబడుచున్న గృహమునొద్దకు బోయి యచ్చటనున్న "చక్రధర్" అనువానిని నడిగి తాళములను గొనిరండు. మిక్కిలి జాగరూకతవహించి యుండవలయునుసుమా!

మోహను డచ్చటనుండి వెడలిపోయెను. రమాసుందరి సంతోషచిత్తయై యా పర్యంకముపై గూర్చుండి యుండెను. ఏమేమో యాలోచించుకొనుచుండెను. కొంతసేపటికి మోహనరావాగదియందు ప్రవేశించి తాళముల నామెచేతియందిడెను. రమాసుందరి మోహనుని వెంటబెట్టుకొని బయటకువచ్చి యచ్చటనున్న యొక గదితలుపు తెరచి

లోనికిబోయెను. ఆతడుగూడ యామెననుసరించెను. ఆగది యందొక సోఫాయును గోడపై నొక విగ్రహమును యుండె ను. రమాసుందరి మోహాను నాసోఫాయందు గూర్చుండ నియమించి గోడపై నున్న విగ్రహముయొక్క నాసికను గట్టి గా పట్టిలాగి యామెకూడ సోఫాయందు మోహానుని ప్రక్కనే గూర్చుండెను.

సోఫా నెమ్మదిగ కదిలినది. మోహానుడు నివ్వెర పడెను. కదలిన సోఫా నెమ్మదిగ విమానమువలె పైకి లేచెను. మోహానున కదంతయు నయోమయముగా నుండెను. వారు రతీమన్మధులవలె యాసోఫాతో పైకి పోవుచుండిరి. మోహా నుడు రమాసుందరితో "రమా ! ఈ చిత్రవిచిత్రములన్నియు నీ కెట్లు తెలియును ?" అనెను.

రమా—మహాశయా ! అంతయు నింటివద్ద మీకె టింగించెదను లెండు.

వారట్లే చాలదూరము పైకిబోయిరి. ఆసోఫా యొక గదియం దాగిపోయెను. ఇరువురును క్రిందకుదిగిరి. ఆగదియం తయు విషవాయుసంకీర్ణమైయుండెను. వారితలలు తిరుగజొ చ్చెను. చేతులతో ముక్కులుమూసికొనుచుండిరి. పాప మా రమాసుందరి యావిషబాధను భరింపజాలక తెలివితప్పి నేల పై గూలిపోయెను. మోహానుడామెనెత్తి నందిటనుపట్టుకొని తలుపునొద్దకువచ్చెను. తలుపుబంధింపబడియుండెను. వెంటనే

యాతడాతలుపుపై బలముగ పదాఘాతముచేసెను. వెంటనే యాతలు పాతాపుతో తునాతునకలైపోయెను. మోహను డామెతో గబాలున బయటకులంఘించెను. ఇటునటుపరికింపగా నాతనికొకబావి కాన్పించెను. అదియే తాను మొదట భూగృహమున చూచినబావి. మోహనుడు భూగృహమున ప్రవేశించితినని తలంచి సంతసించెను.

ముందు తానువచ్చినరహస్యబిలముగుండా రమాసుందరి నెత్తుకొని బయటకు దీసికొనిపోయెను. ఆయువతీయువకు లిప్పటికి మృత్యుముఖమునుండి బయటపడిరి. అదియొకయరణ్యము. రమాసుందరికింకను తెలివిరాలేదు. ఇకనాలస్యము చేయగూడదనియెంచి యాతడామెనెత్తుకొని తనపర్ణకుటీరమునకు దీసికొనిపోయెను.

కొంతవడికి మోహనుడు చేసినయుపచారములవలన రమాసుందరి తెలివొందెను. అప్పటికి ఆమెసుందరవదనారవిందముపై చిరునగవు తాండవమాడెను. మోహనుడుగూడ యామెనుచూచుచు చిరునగవునవ్వుచుండెను ఇద్దరు నొకరి నొకరు చూచుకొనుచు నవ్వుకొనుచుండిరి. ఆనవ్వులలో నేమున్నదో యెవ్వడెఱుగును !

రమాసుందరి మోహనునిభుజములపై తనరెండుకరంబులవైచి మోమువద్దమోముజేర్చి "మోహనా ! నీదివ్యమం

గళవిగ్రహమును గాంచు భాగ్యము యీదీనురాలున కిన్నాళ్ళకు లభించెను. నాకంటె నికధన్యులెవరు?" అనెను. మోహనుడామె కేశములనిమురుచు "రమా! నీమూలమున యిద్దరిప్రాణములు పోయినవి" అనెను.

రమా—ఎవరెవరుచనిపోయిరి?

మోహ—పత్తేదారు రంగాచార్యుడుగారును, రాజకుమార్తెయగు మోహనాసియును.

రమా—అహా! ఎంతపని జరిగినది!

మో—రమా! ఇక నీరాత్రి కిచ్చటనేయుందము. తెల్లవారినపిదప పురమునకు బోవచ్చును.

రమా—సరే! మీయిష్టము.

పందొమ్మిదవ ప్రకరణము.

సుందరపురమునందు సుందరరమకును తెల్లవారెను. ప్రభాతవాతము పరమానందముకలిగించుచు వీచుటకు దొడంగెను. అప్పటిసమయమున పద్మకోమలాంగియగు రమయు మోహనుడు లోకశృంగార పల్లకీలయందు గూర్చుండి పరిజనసేవకులు కోటయొద్దకు వచ్చిరి. వారి కేదో కోలాహలము వినవచ్చెను. మోహనుడు పల్లకి నుండి క్రిందికి దిగి చూచెను. ఆశ్చర్యమొందెను. అదేమి?

రాజభటులయుల్లాసము మేరమీరుచుండెను. వారందరు జయజయధ్వనులు చేయుచుండిరి. ముందువకే వచ్చు

చుండిరి. వారిమధ్య నొకదంతావళము శృంగారముగా నలంకరింపబడెను. దానిపై నెవ్వరును గూరుచుండలేదు. అంతఃపురకాంతలయుల్లాసధ్వనులు నింగిముట్టుచుండెను. విక్రమసేనుడు వెనుకభాగమున నొక పల్లకియందు గూర్చుండెను. బోయీలు చేయుచున్నధ్వని యా జయజయధ్వనులతో కలసి మరింత హెచ్చుచేయుచుండెను. వా రందరకును ముందు మరియొక మోహానుడు. వాడు నిజమైన మోహానుడుకాడు. వాడే శ్యామలరావు—మాయదొంగ—ప్రచ్ఛన్నవేషధారి—రాక్షసుడు—పిశాచి—భూతము. ఘోరహంతకుడు. అతడు మోహానుని రూపుధరించి, రాజును మోసపుచ్చి యెచ్చటకో దీసికొనిపోవుచుండెను.

మోహానుడు వానిని చూచెను. కోప మగ్గలమాయెను. దంష్ట్రలు కటపట గొరికెను. కండ్లెఱ్ఱజేసెను. వనరాజుపగిది హుంకరించెను. వెంటనే యాతడు వచ్చుచున్నమాయామోహానునిపై లంఘించి, కంఠము పట్టుకొనెను. ఇద్దరును కలియబడిరి. ఒక్కమారుగా జయజయధ్వనులు చల్లారిపోయెను. వా రందరును భయభ్రాంతులైరి. పల్లకియందున్నరమాసుందరి క్రిందకు దిగి యిద్దరు మోహానరావులు యుద్ధముచేయుచుండుటచే భయవిహ్వాలయయ్యెను. వెంటనే యామె విక్రమసేనునియొద్దకు పరువెత్తిపోయెను.

మోహనరావు లిద్దరును మల్లయుద్ధమునకు మొదలిడిరి. ఆయుద్ధములో మాయామోహనునకు దెబ్బ లధికముగా తగుటచే నాతడు మోహనుని మెడలపై కరాఘాతముచేసి పారిపోవుచుండెను. అదే సమయమని యెంచి మోహనుడు రివాల్వరు వానికి గురిపెట్టి ప్రేల్చెను. వెంటనే యాతడు ధరణిపై బడిపోయెను. అందరు నాపడియున్న హంతకునియొద్దకేగిరి. అతడు నేలపైబడి గిలగిలమని కొట్టుకొనుచుండెను. మోహనుడు కొలదిగ జలమును దెప్పించి, యాహంతకునిమోమున చల్లెను.

అందరు నొక్కమారుగా నాశ్చర్యచకితులైరి. అది కలయో కల్లయో గూడ నెఱుంగజాలకుండిరి. వారందరు నెవ్వరిపేరు యూరు కలనైన దలంపరో యట్టివాడు హంతకుడని యిప్పుడు వారి కండ్లయెదుటనే నిరూపింపబడెను. అందరును విస్మయచిత్తులై చూచుచుండిరి.

మోహనున కడుగడుగునకును పిడుగులుపడునట్లు జేసిన—

ఆ మాయదొంగ యెవ్వరు?

సూర్యలాలు.

మోహనుడు సూర్యలాలును తిలకించి "సూర్యలాలూ?" అని పిలచెను.

సూర్య—నా పేరు సూర్యలాలుకాదు.

మోహ—ఓయీ ! చావనుంటివి. ఇంకను నసత్య మాడెద వేల ? నిజము చెప్పుము. నిజము చెప్పిన యెడల నీ పాపములన్నియు పటాపంచలై పోవును.

సూర్య—ఆమాత్రము నాకు తెలియును. అందువల ననే నిజము చెప్పుచుంటిని. వినుము. నా పేరు సూర్యలాలు కాదు. శ్యామలరావు !

మోహ—ఇక నీ స్వీయచరిత్రమును చెప్పుము ?

శ్యామ—మోహనా ! ఈ పాడునోటితో నేజేసిన భయంకరపాపకృత్యము లన్నియు జెప్పుమనియెదవా ?—మహాపాతకిని—పిశాచిని— రాక్షసుడను— నాకృత్యముల న్నియు రాక్షసకృత్యములే. కంచుకాగడబెట్టి వెదకిచూచి నను మంచికృత్య మొక్కటియు గూడ గాన్పింపదు. మరచి తిని. మోహనా ! నిన్ను భూగృహమున కాళికకు బలియి చ్చిరికదా ! మరల నెట్లుబ్రతికితివి ?

మోహ—చచ్చినవారు మరల బ్రతుకుట యెక్కడ నైనగలదా ? నన్ను కాళికకు బలీయలేదు. వారు నన్ను కాళికకు బలీయుసమయమున నా స్నేహితులచే రక్షింపబడి తిని. పాపము! నేను చచ్చితినని తలంచితివి కాబోలు !

శ్యామ—మోహనా ! నీ వెంతకైనదగుదువు. దే వాంతకుడవు. నాకంటె వేయిమడుంగు లధికుడవు. అందు

వలననే నన్ను జయింపగలిగితివి. నీవు నన్ను జయింపగలవని మొదటనే యనుకొంటిని. అటులనే జరిగినది.

మోహ—ఇక నీ స్వీయచరిత్రమును జెప్పుము.

శ్యామ—చెప్పకతప్పదా యేమి ?

మోహ—చచ్చినతరువాత యిక నిన్నెవ్వరు ప్రశ్నింతురు ?

శ్యామ—అట్లయిన సావధానముగ వినుము.

మోహ—ఎచ్చటనుదాచక నంతయు చెప్పవలయునుసుమా ?

శ్యామ—ఇక దాచిన లాభమేమి ?

మోహ—అట్లయిన చెప్పుము ?

అంతయు నిశ్శబ్దము. అచ్చటనున్న జనులందరును హంతకుడేమిచెప్పునో విన కుతూహలులై యుండిరి. విక్రమసేను డచ్చటనే యుండెను. జయసేనుడు రమాసుందరియు గూడ నచ్చటనే యుండిరి. వారు నిలువబడియుండలేదు. కుర్చీలపై గూర్చుండిరి. రమాసుందరి పెడమోము పెట్టుకొని యుండెను. ఇంతలో మోహనునితండ్రియగు జయవర్మగారచ్చటికి వచ్చి గూరుచుండెను. ఆయన తన కుమారునిధైర్యమునకు లోలోన మెచ్చుకొనుచుండెను.

పూర్వచరిత్ర—"మోహనా! చెప్పుచున్నాను. వినుము. నాపుట్టినస్థానము సురాటనగరము. నాతల్లిదండ్రులకు నేనొక్కడనే పుత్రుడను. నాతండ్రిపేరు ఆనందరావు. తల్లిపేరు కామాక్షి. మా కిలలేనిద్రవ్యముండెడిది. నా యా అవయేటనే నామాతాపితలు స్వర్గస్థులైరి. నాపినతండ్రియగు వినోదరావు నన్ను, నాధనమును మిగులజాగరూకతతో జూచుచుండెను కాని యాతనిమనస్సులోమాత్రము నన్నుజంపి, నాసర్వస్వమును హరింపదలచుకొనియుండుట నాప్రియమిత్రునివలన వింటిని. ఒకనాటి రేయి నాపినతండ్రి నాయింటియందు నిదురించుచుండగా, దయారహితుడనై వానినినరకితిని. దానిలో నామిత్రుడగు వసంతరావుగూడ పాల్గొనెను. వాడును నేనును కలసి నాయింటనున్నసొమ్మంతయు వ్యయముచేసితిమి. ఇక నెంతయోద్రవ్యము లేదు. ఐదువందలరూప్యములుమాత్రముండెను. వసంతునితో స్నేహముగానుండిన యావైదువందలుగూడ నాఖరగునని యెంచి వసంతునిగూడ యమసదనంబున కనిపితిని. ఇక నాయింటియందుండుట లాభము లేదని తలంచి యామిగిలినరూకలను పట్టుకొని యీసుందరపురము వచ్చి, చంద్రలాలుగారినాశ్రయించి, సూర్యలాలనుపేరున బరగుచుంటిని.

ఆదంపతులు నన్ను మిక్కిలిగారాబముతో తమస్వపుత్రునిగా జూచుకొనుచుండిరి. మోహనా! నాపదునారవ

యేట నేను సుదర్శనబలగములో చేరితిని. వారినాయకుని సంహరించి నేనే వారినాయకుడనైతిని. మరల యెప్పటియట్లు విక్రమసేనునియొద్ద పనిచేయుచుంటిని.

ఒకనాడు రామలాలు మాయింటికివచ్చి రమాసుందరిని నాకువివాహముచేయుటకు స్థిరపరచి వెడలిపోయెను. నేను రమాసుందరిని చూచునిమిత్తము ఆ సాయంత్రమే రామలాలుయింటికి వచ్చుచుంటిని. త్రోవలో నీవు నా కగపడితివి. అప్పుడు నీ వెచ్చటకుబోవుదువో యనుసంశయము మనమున నుద్భవింప నిన్ను వెంబడించితిని. నీవు నన్ను చూడలేదు నీవు యుద్యానవనములో ప్రవేశించి రమాసుందరితో రహస్యముగా సంభాషించుచుంటివి నే నదంతయు వింటిని, అప్పుడు నీవామెతో "నేను బ్రతికియున్నంతవరకును సూర్యలాలు నీనీడ నైనను ముట్టజాలడని దృఢముగా నమ్ము" మని దృఢప్రతిన పట్టితివి. అందువలన నాకు నీవంతటివాడవేయని భీతిజనించి నీవుప్రహరీని దాటుటతోడనే రమాసుందరిని దొంగిలించుకొనిపోయితిని. "మోహనా! ఈమాయానాటకమునకంతకును రమాసుందరే కథానాయకురాలు. ఇక నేనుజెప్పలేను. తక్కినదంతయు నీకువిశదమే కదా?" అని శ్యామలరావూరకుండెను.

మోహ—శ్యామలరావూ! శూరసింహుని హత్యనంగతి కొంచెము తెలుపుము?

శ్యామ—నాయనా! అదియా? నీమీఁదికోపముచే శూరసింహుని పలిస్తరుగు బాకుచే పొడిచి చంపితిని. ఆ చంపుసమయమున గోవిందలాలువచ్చి నాకు బుద్ధులుచెప్పి యాబాకును లాగికొని తనయింటబెట్టుకొనెను. మోహనా! ఆబాకునుచూచి గోవిందలాలే హంతకుడని యనుమానించితివా? గోవిందలాలు ధర్మమూర్తి. వట్టిఅమాయకుడు.

మోహ—ఆహా! గోవిందలా లెంతశాంతమనస్కుడు. తనయున్నమారటికొమరుని తనకన్నకుమారునికంటె నెక్కుడుగాజూచుచు నెట్టికష్టములకు నెనోర్చి గుట్టంతయు పెట్టినట్లుంచెను.

అంత శ్యామలరావు "మోహనా!—యింకనీవేమి—ప్రశ్నించినజవాబుచెప్పజాల—నానోరుతిరుగుట—లేదు—నాతలమంతయు గిరగిరతిరుగుచున్నది—అదిగో! నన్నెవ్వరో పిల్చుచున్నారు. నేను—ఘోరపాపిని—దుష్టుడను—రాక్షసుడను—నిజముగ రాక్షసుడనే—నాయనా! నన్ను—బాధింపకుడు—నేనేవచ్చుచున్నాను." అని యాతడు కనులుమూసెను. ఆకనులింక దెరువవు దీర్ఘనిద్ర.

మోహనుడు కొందర రాజభటులను బిలచి యాకళేబరమును దహనసంస్కారము చేయ నాజ్ఞనిచ్చెను. మోహనునియాజ్ఞానువర్తులై కొందరు రాజభటు లాకళేబరమును గొనిపోయిరి. మోహనుని ప్రయత్నములన్నియు ఫలించె

ను. ఇక నాతని కేమికావలయును ? రమాసుందరి దొరకెను. హంతకుడు మృతినొందెను. ఇక నాతడు గుండెలపై జేయి వైచుకొని హాయిగ నిద్రింపవచ్చును.

ఇరువదవ ప్రకరణము.

ఉపసంహారము.

సాయంసమయము. మోహనుడు కోటలో బహిర్మందిరమునందున్న సోఫాపై గూర్చుండి పత్రికను చదువుకొనుచుండెను. అతడు నిర్వ్యాపారుడైయుండెను. ఇంతలో రమాసుందరి యాగదియందు ప్రవేశించెను. ఇప్పుడామె క్షీణించియుండలేదు. అపస్మారతొలగి యున్నతులయందమును—దొడవుల చందమును— నడబెడంగును—నాసికసొగసును—మాటల తేటయు—పాటలబాగును—గనిన నెట్టివారికైనను కనువిందు వొనర్చుచుండును. ఆయువతియావనము పరిపూర్ణస్థితి నొందుచున్నది. ఆమెమనోహరసుందరాంగములపై లజ్జాలతలు ప్రాకుచుండెను. ఆలతలు నిదురగన్నేరులతలవలె ముట్టిన నిద్రించువానివలె గాన్పించుచుండెను. ఆరమాసుందరిమనోహరాంగములను చూచిన మోహనుడు మతిమాలినవాడై పోవును. ఉంగరములగు నెరిసీలంపురురులు—ముద్దులుమూటగట్టువదనము—కలువరేకులవంటికనులు—ఇవన్నియు మ

నోహరము లే. ఆమెధరించిన రంగు రంగులబట్టలనడుమ నామె వదనపద్మమును—కన్నులును— హస్తరాజీవమును— కొలనులో నీలంపునీరంబులనడుమ పత్రములనూటున పగము పగముగ గన్పట్టుచు ప్రకాశించు తామరపూలను కలువలను దలపించుచుండెను.

మోహను డామెనింకను చూడలేదు. రమాసుందరి మోమున చిరునగవు మొలకలెత్త మోహానుని వెనుకనుండి యే బోయి హా స్తములతో మోహానునికనులు మూసెను. ఆతనిచదు వాటంకమాయెను.

మోహా—సుందరీ! పేరు చెప్పకొంటిని ఇక నా కన్నుల వదలివేయుము.

రమాసుందరి కనులు మూయుటమాని నవ్వుచు నాతని ప్రక్కను గూరుచుండెను. "సుందరీ! ఏలవచ్చితివి?" అని యడిగెను.

రమా—నిన్ను తీసికొనిపోవలయునని—

మోహా—ఎచ్చటకు ?

రమా—ఉద్యానవనమునకు—

మోహా—అచ్చట నెవరుండిరి ?

రమా—నాసోదరి మాలతి—

మోహా—నే నిప్పుడు రాను.

రమా—ఎందువలన ?

మోహా—నేను చదువుకొనవలయును.

ను. ఇక నాతని కేమికావలయును ? రమాసుందరి దొరకెను. హంతకుడు మృతినొందెను. ఇక నాతడు గుండెలపై జేయి వైచుకొని హాయిగ నిదురింపవచ్చును.

ఇరువదవ ప్రకరణము.

ఉపసంహారము.

సాయంసమయము. మోహనుడు కోటలో బహిర్మందిరమునందున్న సోఫాపై గూర్చుండి పత్రికను చదువుకొనుచుండెను. అతడు నిర్విచారుడై యుండెను. ఇంతలో రమాసుందరి యాగదియందు ప్రవేశించెను. ఇప్పుడామె క్షీణించియుండలేదు. ఆసన్నతాంగి యంగుళులయందమును— దౌడవుల చందమును— నడబెడంగును—నాసికసొగసును—మాటల తేటయు—పాటలబాగును—గనిన నెట్టివారికైనను కనుపండువొనర్చుచుండును. ఆయువతియౌవనము పరిపూర్ణస్థితి నొందుచున్నది. ఆమెమనోహరసుందరాంగములపై లజ్జాలతలు ప్రాకుచుండెను. ఆలతలు నిదురగన్నెరులతలవలె ముట్టిన నిద్రించువానివలె గాన్పించుచుండెను. ఆరమాసుందరిమనోహరాంగములను చూచిన మోహనుడు మతిమాలినవాడై పోవును. ఉంగరములగు నెరినీలంపుకురులు—ముద్దులుమూటగట్టువదనము—కలువరేకులవంటికనులు—ఇవన్నియు మ

నోహరము లే. ఆమెధరించిన రంగు రంగులబట్టలనడుమ నామె వదనపద్మమును—కన్నులును— హస్తరాజీవమును— కొలనులో నీలంపునీరంబులనడుమ పత్రములమాటున సగము సగముగ గన్పట్టుచు ప్రకాశించు తామరపూలను కలువలను దలపించుచుండెను.

మోహను డామెనింకను చూడ లేదు. రమాసుందరి మోముస చిరునగవు మొలకలెత్త మోహనుని వెనుకనుండి యే బోయి హ స్తములతో మోహనునికనులు మూసెను. ఆతనిచదు వాటంకమాయెను.

మోహ—సుందరీ! పేరు చెప్పకొంటిని ఇక నా కన్నుల వదలి వేయుము.

రమాసుందరి కనులు మూయుటమాని నవ్వచు నాతని ప్రక్కను గూరుచుండెను. "సుందరీ! ఏలవచ్చితివి?" అని యడిగెను.

రమా—నిన్ను తీసికొనిపోవలయునని—

మోహ—ఎచ్చటకు ?

రమా—ఉద్యానవనమునకు—

మోహ—అచ్చట నెవరుండిరి ?

రమా—నాసోదరి మాలతి—

మోహ—నే నిప్పుడు రాను.

రమా—ఎందువలన ?

మోహ—నేను చదువుకొనవలయును.

రమా—సరే! మీరిచ్చట నేయుండుడు.

రమాసుందరి వెడలిపోయి మాలతినిగూడ తీసికొని వచ్చెను.

మాల—మోహనా! రావా?

మోహ—(నవ్వుచు) నేను రాను.

రమా—మోహనా! రావా?

మోహ—నేను రాను.

అని నవ్వుకొనుచు బలికెను. అంత వారిద్దరు యువతులును మోహనుని రెండుకరములను పట్టుకొని యాతనిని యుద్యానవనమునకు లాగికొనిపోయిరి. మోహనుడు చేయునదిలేక వారివెంటనే వెళ్ళిపోయెను.

పిల్లవాయువులు మెల్లన వీచుచుండెను. ఉద్యానవనములో తూగుటుయ్యెలలో మోహనుడు కూరుచుండి మిక్కిలి యుల్లాసముగ నూగుచుండెను. అతనికిరుప్రక్కలను రమామాలతులు కూర్చుచుండిరి. నిర్మలసరసీజలతరంగడోలికామాలికలపై నొయ్యారముగ నుయ్యెలలూగి వీచు సాయంసమీరము వారి మేనులదాకి మనోరంజకముగా తూగుటుయ్యెల లూగుచుండిరి.

అదియే వారికి దేవేంద్రభోగము—స్వర్గతుల్య పరమానందము—బ్రహ్మానందము.

ద్వితీయ ఖండము.

సంపూర్ణము.